www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

గురువారం
14-11-2024

సంపుటి : 01 | సంచిక : 192 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




# జీ-20 సదస్సుకు ప్రధాని మోదీ

**మూడు దేశాల పర్యటన షెడ్యూల్ ఖరారు**

**నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో పర్యటన**

**ఈనెల 16 నుంచి 21వరకు కొనసాగనున్న పర్యటన**

**పలువురు నేతలతో భేటీకానున్న మోదీ**



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ 3 దేశాల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. తొలుత ప్రధాని మోదీ నైజీరియాకు వెళ్లనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ నెల 16, 17వ తేదీల్లో అక్కడ పర్యటించనున్నారు. ఆ తరువాత జీ-20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ బ్రెజిల్‌కు పయనమవుతారు. ఈ నెల 18, 19వ తేదీల్లో బ్రెజిల్‌లో పర్యటించనున్నారు. "జీ-20 సదస్సు సందర్భంగా వివిధ ప్రపంచ అంశాలపై భారత్ వైఖరిని ప్రధాని మోదీ చాటిచెబుతారు. 'జీ-20 ఢిల్లీ డిక్లరేషన్',
మిగతా2లో...



# బయటపడ్డ కుట్ర కోణం

నవంబర్ 11న వికారాబాద్ జిల్లా లగచర్లలో జరిగిన దాడి ఘటన వెనుక కుట్రకోణం బయటపడింది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడి పథకం ప్రకారమే జరిగింది. ఇందుకు సంబంధించిన పలు విషయాలు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఈకేసులో సంబంధం ఉందనే ఆరోపణలతో పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం మహేంధర్ రెడ్డిని అరెస్టు చేశారు. ఆయనకు కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. కలెక్టర్‌పై దాడి ఘటనలో అరెస్టయిన వారిలో 19మందికి అసలు భూమే లేదని ఐజీ సత్యనారాయణ వెల్లడించారు.

**పథకం ప్రకారమే అధికారులపై దాడులు చేసి విధ్వంసం సృష్టించాలని కుట్ర**

- రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న పోలీసులు
- 16మంది అరెస్టు.. పరారీలో ఉన్న 30మంది
- హత్యాయత్నంతోపాటు 8సెక్షన్ల కింద కేసులు నమోదు
- కలెక్టర్‌పై దాడి చేసిన వారిలో 19 మందికి అసలు భూమే లేదు
- వెల్లడించిన ఐజీ సత్యనారాయణ
- లగచర్ల ఘటనలో ప్రమేయం ఉందనే పట్నం నరేందర్ రెడ్డిపై ఆరోపణలు
- అరెస్టు చేసిన పోలీసులు.. 14రోజులు రిమాండ్ విధించిన కోర్టు
- కిడ్నాపర్లలా వచ్చి తీసుకెళ్తే దాన్ని అరెస్టు అంటారా?: కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్**

వికారాబాద్ జిల్లా లగచర్లలో జరిగిన రిమాండ్ రిపోర్టులో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 11న వికారాబాద్ జిల్లాలో ప్రజాప్రతి సేకరణ కోసం కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు జిల్లా హెడ్ క్వార్ట ర్‌కు చేరుకున్నారు. అయితే ముందు రోజు రాత్రి అధికారులు అందరూ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వస్తు న్నారని తెలుసుకున్న పలువురు వ్యక్తులు అధికారులను మిగతా2లో...

**ఇళ్లు కూల్చేసే అధికారం**

# అధికారులకు లేదు

**ఒక వ్యక్తిని దోషి అని చెప్పలేరు**

**జడ్జిలా వ్యవహరించి ఇళ్లు కూల్చవేయడం తగదు**

**స్పష్టం చేసిన సుప్రీం కోర్టు**



2

**ఝార్ఖండ్‌లో ముగిసిన**

# తొలి విడత పోలింగ్!

**పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు ప్రశాంతం**

**ఓటేసిన ప్రముఖులు**



2

# శాసనసభ అనుమతి లేకుండా విద్యాశాఖలో రూ.249 కోట్లు ఖర్చు

**2023 ఏప్రిల్‌లో ఆర్‌బీఐ వద్ద రాష్ట్ర నిల్వ రూ.19కోట్లు లోటు**

**ఆర్థిక వ్యవహారాలపై కాగ్ నివేదిక**

**విశ్వంభర, అమరావతి:** 2023-24లో జరిగిన ఆర్థిక వ్యవహారాలను కాగ్ నివేదిక బయటపెట్టింది. 2023-24లో రూపాయిలో 52 పైసలు పన్ను వసూళ్ల ద్వారా వచ్చాయని పేర్కొంది. రూపాయిలో 30 పైసలు రుణాల ద్వారా తెచ్చారని కాగ్ వెల్లడించింది. స్థానిక సంస్థలకు రూపాయిలో 9 పైసలే మిగతా2లో...




# సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చిన 38 మంది అరెస్ట్

- నిందితుల నుంచి 53 సెల్‌ఫోన్లు, 4 ల్యాప్‌టాప్‌లు, 5 సీపీయూలు స్వాధీనం
- వీరంతా దేశవ్యాప్తంగా 2,194 కేసుల్లో, తెలంగాణలో 508 కేసుల్లో నిందితులుగా ఉన్నారు
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడి

2



# బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు

- చెరువు పునరుద్ధరణ పనులు చేపడతాం
- స్థానికుల అపోహ తొలగించేందుకే వచ్చాను
- ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

**విశ్వంభర, హైదరాబాద్:** అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు మిగతా2లో...

**రేవంత్ రెడ్డి పదవి**

# తుమ్మితే ఊడిపోయే ముక్కు

**దిల్లీ పెద్దలకు కోపం వస్తే ఉద్వాసనే**

**కొడంగల్‌లో 11 నెలలుగా అరాచక పాలన**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**పట్నం నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ**



**విశ్వంభర, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో గత 11 నెలలుగా అరాచక పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాటింది. దిల్లీ వాళ్లకు ఎప్పుడు కోపం వస్తే అప్పుడు ఆయన పదవి ఊడిపోతుందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను కేటీఆర్ కలిసి ధైర్యంగా ఉండాలని చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



**నేటి చికెన్ ధరలు**

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 90 | ₹ 112 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 162 | ₹ 185 |

# తప్పుడు ప్రకటనలు చేయొద్దు

- అనుమతి లేకుండా అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదు
- అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే సెంటర్లను ఏర్పాటు చేయాలి
- అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి
- కోచింగ్ సెంటర్లకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ



**ఢిల్లీ:** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదని కేంద్రం హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర మిగతా2లో...

# ప్రియుడి కిరాతకం

**జూలూరుపాడులో యువతి దారుణ హత్య**

- ప్రియురాలిని హతమార్చి.. పత్తి చేలో పడేసిన ప్రియుడు
- మూడురోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన ఘటన

**విశ్వంభర, జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండాలో దారుణం జరిగింది. స్వాతి అనే యువతి దారుణ హత్యకు గురైంది. ఆమె ప్రియుడు వీరభద్రం.. మిగతా2లో...



# పరిశ్రమలు రావాలంటే భూ సేకరణ జరగాల్సిందే

- భూమి కోల్పోతున్న రైతులకు మెరుగైన ప్యాకేజీ, పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తాం
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదా?
- కలెక్టర్‌పై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా?:డిప్యూటీ సీఎం భట్టి

**విశ్వంభర, హైదరాబాద్:** వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక అభివద్ధి సాధిస్తే మిగతా2లో...



విశ్వంభర V3 NEWS

## జీ-20 సదస్సుకు ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)
వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ల ఫలితాలను కూడా విశ్లేషించనున్నారు" అని విదేశాంగశాఖ తెలిపింది. సదస్సు సందర్భంగా పలువురు నేతలతోనూ మోదీ భేటీ కానున్నట్లు సమాచారం. బ్రెజిల్ సందర్శన ముగించుకుని 19వ తేదీన ప్రధాని గయానాకు వెళ్లనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు 21వ తేదీ వరకు అధికారిక పర్యటన కొనసాగనుంది. 17 ఏళ్లలో నైజీరియాలో, 1968 తర్వాత గయానాలో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోదీనే కావడం విశేషం.

## బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు

(మొదటి పేజీ తరువాయి)
కుచించుకుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ''బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయి''అని రంగనాథ్ తెలిపారు.

## ఇళ్లు కూల్చేసే అధికారం అధికారులకు లేదు

**ఢిల్లీ:** కార్యనిర్వహక అధికారి జడ్జి కాలేరని, ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించి, వాళ్ల ఇళ్లను కూల్చివేయాలని నిర్ణయించే అధికారం కూడా వారికి లేరని సుప్రీం కోర్టు పేర్కొంది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల ఇళ్లను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని జస్టిస్ బీఆర్ గవాయ్, కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. 'కేవలం నిందితులు లేదా దోషులుగా ఉన్నందున ప్రజల ఇళ్లను కూల్చివేస్తే అది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. మహిళలు, పిల్లలను రాత్రిపూట వీధుల్లో చూడడం సంతోషకరమైన దృశ్యం కాదు. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోగా కూల్చివేతలు చేపట్టరాదు. అంతేకాకుండా కూల్చివేత ప్రక్రియను వీడియో తీయాలి. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం కూల్చివేతకు ఆదేశించినా తమ ఆదేశాలు వర్తించవు. రాజ్యాంగం, క్రిమినల్ చట్టం ప్రకారం నిందితులు, దోషులకు కొన్ని హక్కులు రక్షణలు ఉన్నాయి' అని ధర్మాసనం తెలిపింది. 2019లో రోడ్డు విస్తరణలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఎలాంటి నోటీసులను ఇవ్వకుండా కూల్చడం వల్ల తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఈనెల 6న తీర్పు ఇవ్వగా, రెండు రోజుల తర్వాత అందుకు సంబంధించిన పూర్తిస్థాయి కాపీని అధికారులు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపునిచ్చింది.

## పరిశ్రమలు రావాలంటే భూ సేకరణ జరగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)
తప్ప ప్రపంచంతో పోటీ పడలేమన్నారు. పరిశ్రమలు రావాలంటే భూ సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ''భూమి కోల్పోతున్న రైతుల బాధ మాకు తెలుసు. రైతుల బాధను ఇందిరమ్మ ప్రభుత్వం అర్థం చేసుకుంది. భూమి కోల్పోతున్న వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తాం. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇస్తున్నాం. కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై భారాస శ్రేణులు దాడి చేశాయి. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడికి ఉసిగొల్పారు. కలెక్టర్, అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి సమస్యకు పరిష్కారం కాదు.. కలెక్టర్‌తో చర్చించి పరిష్కరించుకోవాలి.ఇందిరమ్మ రాజ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంది. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదా? ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదు. ప్రాజెక్టుల కోసం మీరు చాలా భూసేకరణ చేశారు.. ఏనాడూ మేం కాదనలేదు. కలెక్టర్‌పై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా? అభివృద్ధే మా లక్ష్యం. అధికారులపై దాడి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి. మీ కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? ఉద్యమ సమయంలో కూడా ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా చేశారు'' అని భట్టి విక్రమార్క విమర్శించారు.

## సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చిన 38 మంది అరెస్ట్

**విశ్వంభర, హైదరాబాద్:** సైబర్ నేరాల్లో కీలక నిందితులకు బ్యాంకు ఖాతాలు సమకూరుస్తున్న 38 మంది ఖాతాదారులు, 10 మంది ఏజెంట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 53 సెల్‌ఫోన్లు, 4 ల్యాప్‌టాప్‌లు, 5 సీపీయూలు, రెండు మానిటర్లు, 18 పాస్‌బుక్‌లు, 16 చెక్ బుక్‌లు, 10 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.మూడు కమిషనరేట్ల పోలీసులతో పాటు జిల్లాల పోలీసులతో కలిసి నిందితులను అరెస్ట్ చేసినట్ల సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. నిందితులు.. ఖాతాలను, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేరాల్లో కీలక నిందితులకు అందిస్తున్నారని తెలిపారు. ఖాతాలు సమకూర్చిన వారంతా దేశవ్యాప్తంగా 2,194 కేసుల్లో, తెలంగాణలో 508 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు.

## శాసనసభ అనుమతి లేకుండా విద్యాశాఖలో రూ.249 కోట్లు ఖర్చు

(మొదటి పేజీ తరువాయి)
చెల్లించారని తెలిపింది. మూలధన వ్యయంగా 9 పైసలే ఖర్చు చేశారని నివేదికలో పేర్కొంది. ''చెల్లించిన అప్పు రూపాయిలో 7 పైసలే ఉంది. 2023-24లో రాష్ట్ర సొంతపన్ను ఆదాయం రూ.922 కోట్లు. శాసనసభ అనుమతి లేకుండా విద్యాశాఖలో రూ.249 కోట్లు ఖర్చు చేశారు. 2023 ఏప్రిల్‌లో ఆర్‌బీఐ వద్ద రాష్ట్ర నిల్వ రూ.19కోట్లు లోటు ఉంది'' అని కాగ్ నివేదికలో వెల్లడించింది.

# బయటపడ్డ కుట్ర కోణం..

(మొదటి పేజీ తరువాయి)
చంపేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఇదే విషయాన్ని పోలీసులు రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారు.ఈ దాడిలో మొత్తం 46 మంది పాల్గొన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వీరిలో 16 మందిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేయగా మిగతా 30 మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిలో ప్రధాన నిందితుడిగా పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు సురేష్ ఉన్నాడు.. అయితే ప్రస్తుతం సురేష్ తో పాటు మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు దాడికి పాల్పడ్డ వ్యక్తులను పోలీసులు గుర్తించారు. వీరిపై హత్యాయత్నంతో పాటు మొత్తం ఎనిమిది సెక్షన్ల కింద కేసులలో నమోదు చేశారు. పక్క ప్లాన్ ప్రకారమే ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చే అధికారులపై దాడులు చేసే విధ్వంసం సృష్టించాలని కుట్రపన్నారు. ఇందులో భాగంగానే వికారాబాద్‌లో కాకుండా లగచర్లకి వచ్చి రైతులతో మాట్లాడాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగానే లగచర్ల నుండి సురేష్‌ను వికారాబాద్‌కు పంపించారు. వికారాబాద్‌లో ఉన్న కలెక్టర్ తోపాటు మిగతా అధికారులను లగచర్ల వచ్చేలాగా సురేష్ ప్రేరేపించాడు. లగచర్ల చేరుకోగానే కలెక్టర్ తోపాటు మిగతా అధికారులపై ఒక్కసారిగా మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అధికారులపై దాడితోపాటు అధికారులు ప్రయాణిస్తున్న వాహనాలను రాళ్లతో ద్వంసం చేశారు.

ఈ మొత్తం ఘటనపై వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మరాజుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో సురేష్ ను ఏ 1 గా పోలీసులు చేర్చారు. మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నారు. మొత్తం 30 మంది అసలు నిందితులు ఇంకా పరారీలో ఉన్నట్లు రిమాండ్ రిపోర్ట్ లో పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ కొనసాగుతోంది.

**పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు, 14 రోజుల రిమాండ్..**

బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

**కలెక్టర్‌పై దాడి చేసిన వారిలో 19 మందికి అసలు భూమే లేదు..**

లగచర్ల ఘటనలో ఏ1గా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఉన్నారని వికారాబాద్ జిల్లా మల్టీ జోన్ ఐజీ సత్యనారాయణ తెలిపారు. లగచర్ల ఘటనలో మొదట 47 మందిని అదుపులోకి తీసుకున్నామని, వారిలో 16 మందిని రిమాండ్‌కు తరలించామన్నారు. బుధవారం మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు చెప్పారు. మిగతా వారి కోసం నాలుగు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.''అధికారులను తప్పుదోవ పట్టించిన సురేశ్‌పై గతంలో కేసులున్నాయి. ఉన్నతాధికారులపై దాడి చేసిన వారిలో 19 మందికి అసలు భూమే లేదు. కొందరికి భూమి ఉన్నా.. భూసేకరణ పరిధిలోకి రాదు. ఈ కేసుకు సంబంధించి మరికొందరిని అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. నిందితులు హైదరాబాద్ పరిసరాల్లో ఉన్నట్టు గుర్తించాం. చాలామంది రైతులను విచారించి వదిలిపెట్టాం'' అని ఐజీ సత్యనారాయణ తెలిపారు.

**కిడ్నాపర్లలా వచ్చి తీసుకెళ్తే దాన్ని అరెస్టు అంటారా?: కేటీఆర్**

వికారాబాద్ దాడి ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు మఫ్టీలో వచ్చి తీసుకెళ్లారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కిడ్నాపర్లలా వచ్చి తీసుకెళ్తే దాన్ని అరెస్టు అంటారా..? అని ప్రశ్నించారు. నోటీసులు, కుటుంబానికి సమాచారం ఇవ్వకుండా తీసుకెళ్లారని విమర్శించారు.

''నరేందర్‌రెడ్డికి ప్రైవేటు సిబ్బందితో వైద్య పరీక్షలు చేయించాలి. ప్రభుత్వ వైద్యులు, ప్రభుత్వ వ్యవస్థపై మాకు నమ్మకం లేదు. అరెస్టు చేసిన వారిని చిత్రహింసలు పెట్టారని సమాచారం. కలెక్టర్ దాడి జరగలేదన్నారు.. దాడి జరిగిందని ఐజీ చెబుతున్నారు. వికారాబాద్ లగచర్ల ఘటన నిఘా వ్యవస్థ వైఫల్యమే. ఉద్దేశపూర్వకంగా



అశాంతి రగిల్చి భూములు లాక్కునే యత్నమిది'' అని కేటీఆర్ ఆరోపించారు.

**కలెక్టర్‌పై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా?: డిప్యూటీ సీఎం భట్టి**

కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయి. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడికి ఉసిగొల్పారు. కలెక్టర్, అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి సమస్యకు పరిష్కారం కాదు.. కలెక్టర్‌తో చర్చించి పరిష్కరించుకోవాలి. కలెక్టర్‌పై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా? అభివృద్ధి మా లక్ష్యం. అధికారులపై దాడి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి. మీ కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? ఉద్యమ సమయంలో కూడా ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా చేశారు'' అని భట్టి విక్రమార్క విమర్శించారు.

**లగచర్ల ఘటన.. నిందితులు ఎంత పెద్దవారైనా వదిలిపెట్టం: మంత్రి కోమటిరెడ్డి**

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో నిందితులు ఎంత పెద్దవారైనా అరెస్టు చేయక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ''లగచర్ల ఘటనలో ప్రణాళిక ప్రకారమే కలెక్టర్‌పై దాడి చేశారు. కేటీఆర్‌తో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడినట్టు రికార్డులు ఉన్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోంది. నిందితులను వదిలిపెట్టం. కేసులు చుట్టుముడుతున్న వేళ.. ప్రజల దృష్టి మరల్చేందుకే బీఆర్ఎస్ నాయకులు ఈ ఉదంతానికి ఒడిగట్టారు.

**లగచర్ల పర్యటనకు ఎంపీ డీకే అరుణ.. అడ్డగించిన పోలీసులు..**

బీజేపీ ఎంపీ డీకే అరుణ లగచర్ల పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. లగచర్ల వెళ్తుండగా పూడూరు మండలం మన్నెగూడ వద్ద పోలీసులు డీకే అరుణను అడ్డుకున్నారు. ఆమె కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్తుంటే అడ్డుకోవడమేంటని పోలీసులపై మండిపడ్డారు. దీంతో అక్కడి నుంచే వికారాబాద్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతో డీకే అరుణ ముందుకు వెళ్లేందుకు అనుమతించారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని లగచర్లలో అధికారులపై దాడి ఘటన గురించి కలెక్టర్‌తో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రియుడి కిరాతకం

(మొదటి పేజీ తరువాయి)
యువతిని అతి కిరాతకంగా చంపి ముక్కలుముక్కలుగా చేసి గ్రామ సమీపంలోని పత్తి పొలంలో పడేశాడు. మూడు రోజుల తర్వాత హత్య ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

**అడ్డుతొలగించుకోవాలనే హత్య...**

మణుగూరు మండలం తోగ్గుడేనికి చెందిన స్వాతి(32) కొన్నేళ్లుగా వీరభద్రంతో సహజీవనం చేస్తుంది. వీరు మాచినేనిపేట తండాలో నివాసం ఉంటున్నారు. వీరభద్రం తన భార్య, ప్రియురాలు స్వాతితో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. స్వాతికి, వీరభద్రం మధ్య కుటుంబ తగాదాలు, ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవలు తలెత్తాయి. అలాగే వీరభద్రం పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కొంతకాలంగా భద్రం, స్వాతిల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో ప్రియురాలు స్వాతిని అడ్డు తొలగించుకోవాలని వీరభద్రం నిర్ణయించుకున్నాడు. ఈనెల 9న తన ఇంట్లోనే స్వాతిని అతికిరాతంగా హత్య చేశాడు. అనంతరం స్వాతి మృతదేహాన్ని ముక్కలుగా చేసి సమీపంలోని తన పత్తి పొలంలో పాతిపెట్టాడు.

**రూ.16 లక్షల వ్యవహారం..**

జూలూరుపాడు మండలానికి చెందిన పార్వతి, రత్న కుమార్ అనే దంపతులకు సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తామని వీరభద్రం, స్వాతి రూ.16 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగం రాకపోవడంతో వడ్డీ భారం భరించలేక రత్నకుమార్, పార్వతి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న స్వాతి, మృతి చెందిన రత్నకుమార్ కుటుంబానికి డబ్బులు తిరిగి ఇస్తానని హామీ ఇచ్చింది. డబ్బులు విషయంలో స్వాతి, ఆమె ప్రియుడు వీరభద్రం మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ రూ. 16 లక్షలు వ్యవహారం స్వాతి ఎక్కడ బయటపెట్టి తనను పోలీసులకు పట్టిస్తుందోనని వీరభద్రం భయపడ్డాడు. స్వాతిని తన ఇంట్లోనే హతమార్చాడు. ఆమెను ఎవరూ గుర్తుపట్టలేనంతగా 20 ముక్కలు చేశాడు వీరభద్రం. స్వామి మృతదేహాన్ని సమీపంలోని పత్తిపొలంలో పడేశాడు.

**ఓ రైతు నుంచి ఫోన్ తో ఘటన వెలుగులోకి..**

స్వాతి ఆచూకీ తెలియకపోవడంతో ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వామి మిస్సింగ్ కేసు నమోదు చేసిన భద్రాది పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఓ రైతు నుంచి పోలీసులకు ఫోన్ వచ్చింది. పంట పొలంలో అనుమానాస్పదంగా ఓ మూట ఉందని తెలిపాడు. కొత్తగూడెం డీఎస్పీ, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని వెలికి తీశారు. ఆ మూటలో ముక్కలుగా ఉన్న మహిళ మృతదేహాన్ని చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆ మూటను ఆసుపత్రికి తరలించి పరిశీలించగా స్వాతి మృతదేహంగా తెలిసింది. ఈ కేసును విచారణలో వీరభద్రం గురించి తెలిసి తమ స్టైల్ లో విచారించారు. విచారణలో స్వాతిని హత్య చేసినట్లు వీరభద్రం ఒప్పుకున్నాడు.



# తప్పుడు ప్రకటనలు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)
వినియోగదారుల భద్రత సంస్థ కు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ''తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం మేము గమనించాము. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించాము'' అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొన్నారు.

- కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు.
- అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదు.
- కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి.
- చాలా మంది యూపీఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్ చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియజేయాలి.
- ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజేయాలి.
- చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. -అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి.

## ఝార్ఖండ్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్!

**రాంచీ/ వయనాడ్:** ఝార్ఖండ్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఝార్ఖండ్‌లో మొత్తం 81 స్థానాలకు గాను 43 అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం హేమంత్ సోరెన్ తన సతీమణి కల్పనతో కలిసి రాంచీలో ఓటు వేయగా.. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాంచీలో పోలింగ్ బూత్‌కు తన సతీమణి సాక్షితో కలిసి వెళ్లిన ధోనీ ఓటు వేశారు. ధోనీ రాకతో పోలింగ్ కేంద్రం వద్ద సందడి నెలకొంది. అలాగే, కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానంతో పాటు దేశంలోని 10 రాష్ట్రాల్లో 31 అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్ టర్నవుట్ యాప్ ప్రకారం.. ఈ సాయంత్రం 5గంటల వరకు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో 64.86శాతం పోలింగ్ నమోదు కాగా.. వయనాడ్‌లో 60.79శాతం పోలింగ్ నమోదైంది. క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లకు పోలింగ్ సమయం ముగిసినా ఓటు వేసేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఉప ఎన్నికలు జరుగుతున్న అసెంబ్లీ స్థానాలను పరిశీలిస్తే.. రాజస్థాన్‌లో ఏడు సీట్లు కాగా.. పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బిహార్‌లో నాలుగు, కేరళలో మూడు, మధ్యప్రదేశ్‌లో రెండు, మేఘాలయ, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకల్లో ఒక్కో సీటుకు చొప్పున బుధవారం ఉప ఎన్నిక నిర్వహించారు. మరోవైపు, ఝార్ఖండ్‌లో తొలి విడత ఎన్నికల్లో జేఎంఎం నుంచి 23మంది పోటీ చేయగా.. మిత్రపక్షాలైన కాంగ్రెస్ నుంచి 17మంది, ఆర్జేడీ నుంచి ఐదుగురు బరిలో ఉన్నారు. ఇకపోతే, బీజేపీ నుంచి 36మంది అభ్యర్థులు బరిలో దిగగా.. జేడీయూ నుంచి ఇద్దరు పోటీ చేశారు. బీఎస్పీ నుంచి ఏడుగురు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.

**బరిలో ఉన్న కీలక నేతలు వీరే..**

కేరళలోని వయనాడ్ లోక్‌సభ సీటు నుంచి కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా బరిలో నిలిచిన విషయం తెలిసిందే. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ సీఎం చంపాయి సోరెన్, ఆయన తనయుడు బాబూలాల్ సోరెన్, మాజీ సీఎం అర్జున్ ముండా సతీమణి మీరా ముండా, మధు కోడా సతీమణి గీతా కోడా, రఘుబర్ దాస్ కోడలు పూర్ణిమ సాహు వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. ఝార్ఖండ్‌లో రెండో విడత ఎన్నికల పోలింగ్ నవంబర్ 20న జరగనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు

(మొదటి పేజీ తరువాయి)
మీడియాతో మాట్లాడుతూ.. " ఈ కాంగ్రెస్ వాళ్ల బెదిరింపులకు భయపడాల్సి అవసరం లేదు. కొడంగల్‌కు సెక్యూరిటీ లేకుండా వస్తే ప్రజలు తంతారని సీఎంకు భయం పట్టుకుంది. సొంత నియోజకవర్గంలో కూడా తిరగలేని పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి మనం భయపడాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలే ప్రజలకి భయపడాలే. ఈ కష్టాలు, ఇబ్బందులు కొన్ని రోజులు మాత్రమే. పదవి శాశ్వతం అనుకోని రేవంత్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలకు మనమే అడ్డుకట్ట వేయాలి " అని కేటీఆర్ అన్నారు. "పోలీసులు అరెస్ట్ చేసిన రైతులకు అండగా ఉంటాం. వారి తరపున న్యాయ పోరాటం చేస్తాం. వారికి భరోసాగా ఉంటాం. డీజీపీ, పోలీసులు, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు ప్రభుత్వం చెప్పినట్లు ఇష్టానుసారంగా వ్యవహరించొద్దు. చట్ట ప్రకారం రూల్స్‌కు అనుగుణంగా పనిచేయండి. కలెక్టరేమో దాడి జరగలేదంటారు. పోలీసులు, ప్రభుత్వం మాత్రం దాడి జరిగిందంటారు. ఈ ప్రభుత్వానికే స్పష్టత లేదు. డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ కూడా అయిన కలెక్టర్ మాట్లాడిన దానికి భిన్నంగా కాంగ్రెస్ నాయకులు, పోలీసులు మాట్లాడుతున్నారు. మీడియా కూడా పీడితుల బాధలను చూపించాలి. పీడితుల వైపు ఉండాల "ని కేటీఆర్ కోరారు.

### ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న

# సమస్యలను తక్షణమే పరిష్క రించాలి

**బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్**



**విశ్వంభర, నాగర్ కర్నూల్ :** బుధవారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో తెల్కపల్లి మండలంలోని కార్వంగా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పై కప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్నా.. ఇప్పటికీ జిల్లా విద్య అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు అంతా పేద, మధ్యతరగతి, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు అయినందుకే ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా విద్యార్థులకు వర్షం పడితేఎప్పుడు కూలి పోతుందని విద్యార్థులు పాఠశాలకు సరిగా రావడంలేదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో చేతులు దులిపి వేసుకుందని, నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం అయినా పేద , మధ్యతరగతి విద్యార్థుల పట్ల ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. లేని యెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు సాయిబాబు, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు

- యాక్టివ్‌గా 119 మంది టెర్రరిస్టులు
- రిక్రూట్‌మెంట్ పద్ధతుల్లో మార్పులు



**శ్రీనగర్:** జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నాయి.

సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందారు. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.



వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రికల స్టేట్ బ్యూరో విలేకరి సురేష్ దండు మామ కొల్లూరి బలరాం గౌడ్ దశదిన కర్మకు ఆ సంస్థల ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ బుధవారం హాజరయ్యారు. గౌడ్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాచం సాయి, సీనియర్ కరస్పాండెంట్లు దుమ్మాజీ నవీన్, ఏలే మహేష్ లు, మేడికొండ పరమేష్, కాకర్ల సుధాకర్ పాల్గొన్నారు.

- విశ్వంభర, మల్లాపూర్

## ఎల్‌ఓసీ అందజేత



**విశ్వంభర, ఊరుకొండ :** ఊరుకొండ మండలం జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన జంగమ్మ రామచంద్రయ్య మెదడు సంబంధించిన వ్యాధితో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో 2,50,000/ఎల్‌ఓసీని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు.

### హైదరాబాద్ ఐమాక్స్ వద్ద

# న్యాయవాదిపై దాడి

**ఇద్దరు మైనర్ల అరెస్టు**

**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలోని ఐమాక్స్ వద్ద మంగళవారం న్యాయవాది కల్యాణ్‌పై దాడి చేసి మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లిన కేసును సెంట్రల్ జోన్ పోలీసులు ఛేదించారు. నిందితులిద్దరూ మైనర్లని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కేసు వివరాలు వెల్లడించారు.

"మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధి గన్‌ఫౌండ్రిలోని ప్రసాద్ అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మెన్‌ను కత్తితో బెదిరించి ఇద్దరు మైనర్లు మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. అక్కడి నుంచి ఐమాక్స్ వద్దకు వెళ్లారు. 5 గంటల సమయంలో అక్కడ వాకింగ్ చేస్తున్న న్యాయవాది కల్యాణ్ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్‌ను ఎత్తుకెళ్లేందుకు యత్నించారు. కల్యాణ్ ప్రతిఘటించడంతో కత్తితో బెదిరించారు. ఈ క్రమంలో కల్యాణ్ గాయపడ్డారు. సెంట్రల్ జోన్ పరిధిలో రెండు ఇదే తరహా కేసులు నమోదు కావడంతో డీసీపీ యాదవ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు.

సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా రాంనగర్ ఫిష్ మార్కెట్ వద్ద ఓ మైనర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న వాచ్‌మెన్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇచ్చిన వివరాల ఆధారంగా చాంద్రాయణ గుట్ట బండ్లగూడ వద్ద మరో మైనర్‌ను అదుపులోకి తీసుకున్నాం. అతని వద్ద న్యాయవాది కల్యాణ్ స్మార్ట్ ఫోన్, దాడికి ఉపయోగించిన కత్తి, వారు వినియోగించిన హోండా యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం. వారి ఆధార్ కార్డుల ప్రకారం మైనర్లుగా తేలిందని.. అయితే, వారి వయసును నిర్ధరించేందుకు ఉస్మానియా ఆస్పత్రిలో టెస్టుల కోసం పంపించాం. గతంలో వారిపై ఇదే తరహాలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ స్నాచింగ్ కేసు నమోదు అయింది'' అని పోలీసులు తెలిపారు.



పాత కందిలో టీ రమాదేవి దశదిన కర్మలో వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ పాల్గొని నివాళులర్పించారు. వారితో పాటు సీనియర్ కరెస్పాండంట్ దుమ్మాజి నవీన్, లోకేష్ పాల్గొన్నారు.


- విశ్వంభర,సంగారెడ్డి

### ఫోన్ ట్యాపింగ్ కేసులో

### భుజంగరావు మధ్యంతర బెయిల్

# పిటిషన్ కొట్టివేత

**విశ్వంభర, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు భుజంగరావు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఇటీవల ఆయన పిటిషన్ వేశారు. ఈ క్రమంలో పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం.. గురువారం సాయంత్రం 4 గంటల లోపు కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. గతంలో అనారోగ్య కారణాలతో భుజంగరావు మధ్యంతర బెయిల్ పొందారు. గురువారం దీని గడువు ముగియనుంది.



ప్రమీద కన్వెన్షన్ లో డబ్బీకార్ మధుసూదన్ , సంతోషి దంపతుల కుమార్తె సంజన - పవన్ కల్యాన్ వివాహ మహోత్సవంలో వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ డా . కాచం సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

- విశ్వంభర, ఇబ్రహీంపట్నం









## సర్వే నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులను

# మినహాయించాలి

### బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు నియమించబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వే విధులనుండి మినహాయించాలని , విద్యాహక్కు చట్టం ప్రకారం నిర్ణీత పనిదినాలు, బోధనా గంటలు (టీచింగ్ హావర్స్) విద్యాభ్యాసం పొందే పిల్లల హక్కును కాపాడాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన “సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే” కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను తీసుకోవడానికి విద్యాశాఖప్రధాన కార్యదర్శి 1.11.2024 నాడు మెమో నెంబర్ 1112 ద్వారా 36,559 SGT ఉపాధ్యాయులను, 3414 ప్రధానోపాధ్యాయులను ఎన్యుమారెటర్లుగా , సూపర్ వైజర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా పాఠశాలలను ఉదయం 9 గంటల నుండి మ. 1 గంటల వరకే (ఒంటి పుటనే) నిర్వహించాలని ఈ ఉత్తర్వుల లో పేర్కొన్నారు. ఐతే ప్రభుత్వ పాఠశాలపై దిగజారుతున్న విశ్వాసానికి ఈ ఆదేశాలు తల్లిదండ్రులలో మరింత ఆందోళన, ఆవేదనకు గురి చేస్తున్నవి. విద్యా హక్కు చట్ట ప్రకారం సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలు 200 పనిదినాలు మరియు 800 బోధనా గంటలుగా(టీచింగ్ హావర్స్) గా నిర్ణయించడం జరిగింది. అంతే కాకుండా ఉపాధ్యాయులకు జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరిత్యాలలో సహాయ విధులు మరియు పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులను మినహాయించి ఏ ఇతర విద్యేతర పనులకు పంపకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుటకు జారీచేసిన పై ఉత్తర్వులు విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి రావడమే కాకుండా బాలల విద్యా హక్కును నిరోధించినట్లుగా, ఉల్లంఘించినట్లుగా కూడా అర్థం అవుతుంది.

ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలి నాలి చేసుకునే దళిత బహుజనులే! వాళ్ళు ఉదయం వ్యవసాయ పనులకు, కూలీ పనులకు వెళ్లి సాయంత్రం కానీ ఇళ్ళకు తిరిగి రారు. సగం పూటే బడులు నడపడం(ఒంటి గంట వరకే బడులు నడపడం) వలన పిల్లలు ఇంటికి వస్తే ఇంటివద్ద ఎవరూ ఉండరు. మధ్యాహ్నం పూట పిల్లలు గాలికి తిరుగుతారు. ఆడపిల్లలు ఒంటరిగా ఉండడం వలన అనేక అనర్థాలు సమస్యలు ఎదురౌతాయి . ఈ పరిస్థితుల్లో ఆ సగం పూట కూడా పనికి వెళ్లే తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట తీసుకుపోతారు. దీనితో పిల్లలు పాఠశాలకు రాకుండా తల్లిదండ్రులతో పాటు వెళ్లడం వల్ల అది క్రమంగా డ్రాప్ ఔట్ కు దారితీసే ప్రమాదం ఉంది. మళ్లీ బడులకు రావడం అలవాటుకు సమయం పడుతుంది. ఈ సర్వే పనుల వలన ఉదయం పూట మాత్రమే బడులు నడుపడం మధ్యాహ్నం సెలవు ఇచ్చి ఉపాధ్యాయులు గ్రామంలో సర్వేకు పోవడం వల్ల ఒక్కపూటలో అంతంత మాత్రం చదువుల వల్ల పిల్లల సామర్థ్యాలపై చాలా ప్రభావం చూపుతుంది. అసలే నాణ్యమైన విద్య అందించడంలో మన తెలంగాణ రాష్ట్రం చాలా వెనుకబడి ఉందనేది దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ అచీవ్ మెంట్ సర్వే(న్యాస్) నివేదిక ద్వారా తెలియ వచ్చింది. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సి, ఎస్టీ, బి సి తదితర సామజిక వర్గాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఇంకా ఎక్కువ ఆందోళనకరంగా ఉన్నాయి. మొత్తంగా మన రాష్ట్రం బాలలు అన్ని రాష్ట్రాలలో కంటే తక్కువ అభ్యసన సామర్థ్యాలు కలిగి ఉన్నారనేది అనేక సర్వేల ద్వారా అవగతమౌతుంది.


ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించడానికి వేలాదిగా ఖాళీగా ఉన్న పోస్టులలో ఉపాధ్యాయులను నియమించి నందుకు సమాజం హర్షించింది. కాని ఈ సంతోషం ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను బోదనేతర పనులకు వినియోగించడం వలన విద్యార్థుల బోధన కుంటుపడడమే కాకుండా విద్యార్థులు బడిమానేసే ప్రమాదం పొంచి ఉంది సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు నియమించబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు. సర్వే చేయడానికి ప్రత్యామ్నాయంగా ఇతర సిబ్బందిని నియమించుకోవాలని ఉపాధ్యాయులను ఈ బాధ్యతల నుండి తప్పించాలని వారు కోరారు.

-ఇంజమూరి రఘునందన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
బాలల హక్కుల సంక్షేమ సంఘం
(బిహెచ్ఎస్ఎస్)
సెల్: 9866102962.

# విలక్షణ అధికారి.. జీవీ శ్యాంప్రసాద్ లాల్

### ఆయన విశిష్టతలతో ప్రత్యేక పుస్తకం రూపొందించిన మిత్రులు
### నేడు జన్మదినం సందర్భంగా ఆవిష్కరణ

అధికారులు చాలా మంది ఉంటారు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉండే వారూ ఎంతోమంది ఉంటారు. ప్రజల కోసం అహర్నిశలు కష్టపడే వారూ తక్కువేమీ కాదు. వీటన్నింటితోపాటు ఉన్నత సంస్కారం, ఉత్తమ అభిరుచులు, సేవాభావం, స్నేహతత్వం కలగలిసిన విలక్షణ అధికారి జి.వి.శ్యాంప్రసాద్ లాల్. ఇటీవలి వరకు పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన జి.వి.శ్యాంప్రసాద్ లాల్ తాజాగా తెలంగాణ బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులు, సాహితీ మిత్రులు, కళాకారులు ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించారంటే ఎంతగా అభిమానం సంపాదించుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎస్పీ ఫ్రెండ్స్, బడిసోపతులు, డిగ్రీ ఫ్రెండ్స్ అంతా కలిసి 'స్నేహితుడు'.(నిరంతర స్నేహ వసంతం -శ్యామ్) పేరుతో ఒక సంకలనాన్ని వెలువరిస్తున్నారు. బడిసోపతులు చిన్ననాటి సంగతులు గుర్తుచేస్తే...కాలేజీ మిత్రులు ఆనాటి మధుర స్మృతులు పంచుకున్నారు. సాహితీ, సాంస్కృతిక రంగాలలో శ్యామ్ చేస్తున్న కృషిని ఎంతో మంది ప్రశంసించారు. తమ అనుభూతులను, అనుభవాలను అక్షరీకరించారు. ఉద్యోగ మిత్రులు, వివిధ సందర్భాలలో శ్యామ్‌కు సన్నిహితులైన వివిధ రంగాల మిత్రులతో మొత్తం 76 మంది కవితలు, వ్యాసాలు, లేఖల రూపంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. నంది శ్రీనివాస్ సంపాదకత్వంలో రూపొందిన ఈ పుస్తకాన్ని నవంబరు 14న ఉదయం కరీంనగర్‌లో ఆవిష్కరించనున్నారు. గతంలో కూడా సాహితీ మిత్రులు భోజరాయలు పేరిట కొంతమంది మిత్రులు ఒక పుస్తకాన్ని వెలువరించారు.







**స్నేహశీలి**

స్నేహానికి ప్రాణమిచ్చే గొప్ప మనసు ఆయనది. చిన్నప్పుడు చదువుకున్న స్నేహితులతో బడిసోపతులు అనే ఒక గ్రూప్ ఉంది. ఉస్మానియా పీజీ మిత్రుల వాట్సప్ సమూహం ఉంది. అలాగే ఉద్యోగ బాధ్యతల్లో పనిచేసిన ప్రతిచోట ఇప్పటికీ వాట్సాప్ సమూహాలు ఏర్పరచుకొని వారితో నిరంతరం టచ్ లో ఉంటారు. అలాగే ఆయా సమూహాలలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉత్సాహాన్ని నింపుతారు. స్నేహితులందరితో కలిసి ఏర్పాటైన ఎస్పీ ఫ్రెండ్స్ గ్రూపు ట్రస్టుగా మారి ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందుకు ఆయనే ప్రేరణగా నిలుస్తారు శ్యామ్ చదువుకున్న హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 320 మంది విద్యార్థులకు టీషర్టులను గురువారం అందించనున్నారు. . ప్రతి సంవత్సరం శ్యామ్ వాళ్ల నాన్న రజనీ శ్రీ పేరిట రెండు పురస్కారాలను అందజేస్తారు. ప్రతి సంవత్సరం సమైక్య సాహితీ పక్షాన రజనీ శ్రీ నృత్య పురస్కారం పేరుతో ఒక ప్రముఖ నృత్య కళాకారునికి పురస్కారం అందజేస్తున్నారు. అలాగే సాహిత్యంలో రజనీశ్రీ సాహిత్య పురస్కారం పేరిట జాతీయ సాహిత్య పరిషత్ నుంచి అందజేస్తున్నారు.

**ఉత్తమ అధికారి..**

తను పని చేస్తున్న రెవెన్యూ శాఖలో వృత్తిపరమైన ఒత్తిళ్లు సహజంగా ఉంటాయి. కానీ శ్యాంప్రసాద్‌ను చూస్తే చెరగని చిరునవ్వుతో ఒత్తిడి ఉన్నట్టుగా కనిపించదు. అది ఆయనకున్న గొప్ప లక్షణం. అందుకే కింది ఉద్యోగులు అమితమైన ప్రేమాభిమానాలు చూపిస్తారు. ఆయన కింద పనిచేసే డ్రైవర్లు, అటెండర్ లాంటి వారికి ప్రతి సంవత్సరం పండగల సందర్భాలలో బట్టలు బహుకరించడం ఆయన మంచి హృదయానికి మచ్చుతునక. బాధ్యతల రీత్యా ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి బదిలీ పైన వెళ్లినప్పటికీ ఆయన కింద పనిచేసిన ఉద్యోగులు అభిమానిస్తూనే ఉంటారు. సేవా కార్యక్రమాలు మనిషికి గొప్ప తృప్తిని కలిగిస్తాయని శ్యాంప్రసాద్‌లాల్ అభిప్రాయం. బుధవారం కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమంలో వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ విషయం చెప్పారు. ఈ సందర్భంగా ముందస్తుగా ఆయన జన్మదిన వేడుకలను క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### 11 పుస్తకాల కృతి స్వీకర్త

శ్యాంప్రసాద్‌లాల్ ప్రతిరోజు ఉదయం లేవగానే సామాజిక మాధ్యమంలో ఆరోజు ప్రాముఖ్యతను తెలియజేస్తూ పోస్టుతో పాటు శ్యామ్ తో శుభోదయం పేరిట ప్రతిరోజు ఒక మినీ కవిత లాంటి మంచి వాక్యాలు పోస్ట్ చేస్తాడు. అవన్నీ సాహిత్య విలువలు గలవే. అలాగే వందలాది సాహిత్య కార్యక్రమాలకు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలకు, కవి సమ్మేళనాలకు ముఖ్యఅతిథిగా హాజరై అందరికీ చేరువయ్యారు. సాధారణంగా అధికారులు పని ఒత్తిడితో ఇలాంటి కార్యక్రమాలకు సమయం ఇవ్వడం చాలా అరుదు. కానీ సాహిత్యం, కళల పట్ల అభిమానంతో సమయం ఇచ్చి హాజరవడం విశేషం. ఎంతోమంది ప్రేమతో గౌరవంతో ఆయనకు పుస్తకాలు అంకితం ఇవ్వడం విశేషం. 2020 నుండి ఇప్పటి వరకు నాలుగు సంవత్సరాల్లో శ్యామ్ ప్రసాద్ లాల్ కు 11 పుస్తకాలు అంకితం ఇవ్వడం ఆయన పట్ల సాహితీవేత్తలకు గల అభిమానానికి, గౌరవానికి నిదర్శనం. తాజాగా స్నేహితుడు పుస్తకాన్ని కూడా ఆయనకే అంకితం ఇవ్వనున్నారు. శశి కిరణ్ మయి శశి కిరణాలు. కల్వకుంట రామకృష్ణ కరోన నా, పత్తిపాక మోహన్ జీవన నానీలు, అడవాల సుజాత వ్యాస సంకలనం, డాక్టర్ మచ్చ హరిదాసు అష్టాదశ, పెద్దింటి అశోక్ కుమార్ గుండెల్లో వాన కథలు, కూరెళ్ల పద్మాచారి నా చార్ ధామ్ యాత్ర, డాక్టర్ వద్దేపల్లి కృష్ణ బాలరసాలం, అన్నవరం దేవేందర్ ఆంగ్ల అనువాదం గ్రైన్ చైన్స్, అవుసుల భాను ప్రకాష్ ట్రెండింగ్ పద్యాలు అలాగే ఇటీవల మాడిశెట్టి గోపాల్ కె.ఎస్, అనంతాచార్యులు కలిసి వెలువరించిన మేము కవితా సంకలనాన్ని ఆయనకు అంకితం ఇచ్చారు. అలాగే ఆయన ఉద్యోగ నిర్వహణలో ఉన్న ప్రతి చోట ప్రభుత్వపరంగా ఏవైనా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నప్పుడు తన భుజాలపై వేసుకొని వాటిని దిగ్విజయంగా నిర్వహించడం విశేషం. కరీంనగర్లో అడిషనల్ కలెక్టర్ గా పని చేసినప్పుడు స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల ప్రత్యేక సంచిక వెలువరించారు.



-మాడిశెట్టి గోపాల్,
కరీంనగర్
9440238852

# ప్రయోగాత్మక కథలు

తెలుగు సాహిత్యంలో బాల సాహిత్యం ఒక విశిష్టమైన శాఖ. కథ, గేయం, నవల, పద్యం ఇత్యాది ప్రక్రియలతో బాల సాహిత్యం దినదిన ప్రవర్ధమానమవుతున్నది. బాల సాహిత్యంలో స్థూలంగా చూసినప్పుడు రెండు విభాగాలు కనిపిస్తాయి. పిల్లల కోసం పెద్దలు రాసిన సాహిత్యం. పిల్లల కోసం పిల్లలే రాసిన సాహిత్యం. ఈ దశాబ్ద కాలంలో పిల్లల కోసం పిల్లలే రాసిన సాహిత్యం విరివిగా వస్తున్నది. అందులో ప్రధానంగా కథ, గేయం, అక్కడక్కడ పద్యాలు కనిపిస్తున్నాయి. మరికొన్నిచోట్ల పిల్లల చేత ప్రయోగాత్మకమైన రచనలు కూడా వస్తున్నాయి. ఈ కోవలో గతంలో వట్టిమర్తి నుంచి పిల్లలు యాత్ర రచన చేశారు. తాము టూర్ వెళ్లి వచ్చిన విశేషాలతో 'రెక్క విప్పిన బాల్యం' అనే ట్రావెలాగ్ వెలువరించారు. తెలుగు సాహిత్య చరిత్రలో బాలలు యాత్రా రచన చేయడం బహుశా రెక్క విప్పిన బాల్యంతో మొదలై ఉండవచ్చు. ఇది ప్రయోగాత్మకం. ఈ ప్రయోగ శీలత ఇంతటితో ఆగలేదు. మరుసటి సంవత్సరం విహారయాత్రకు వెళ్లినపుడు ఆ అనుభవాలతో పిల్లలు ఏకంగా కథలే రాశారు. అదే నేడు ఆవిష్కరించుకుంటున్న 'జర్నీ'. యాత్ర అనుభవాలను పిల్లలు కథలుగా మలచడం ఇప్పటివరకు తెలుగు సాహిత్యంలో నాకు తెలిసినంతవరకు ఇదే తొలి పుస్తకం. ఈ కథ సంకలనానికి జర్నీ అనే పేరు నిర్ణయించడం కూడా అత్యంత సముచితంగా తోచుచున్నది. కథా రచయితలుగా బాలల ప్రయాణం ఈ సంపుటి తోటే ప్రారంభం అవుతున్నది కదా! కథల జర్నీ ప్రారంభమవుతుంది అనే సంకేత సూచకంగా ఈ పుస్తకానికి జర్నీ అనే టైటిల్ సంపాదకులు నిర్ణయించి ఉంటారు. ఈ సంకలనం సంపాదకులు పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తిని రామకృష్ణ అభినందనీయులు.

ఇందులోని కథలు కూడా దేనికవి ప్రత్యేకమైనవే. కేవలం యాత్రలో తాను చూసిన ప్రదేశాల గురించి మాత్రమే కాక యాత్ర సన్నాహకం నుంచి వెళ్లి వచ్చిన తరువాత వాళ్ల అనుభూతులు అనుభవాలు చక్కగా అక్షరీకరించారు. నేను కథ రాయలేదు అంటూనే చక్కని కథను రాసింది జాల నందిని. చిన్నప్పుడు పాఠశాలలో కథను రాయకపోవడం వల్ల 60 సంవత్సరాల తరువాత తాను మిస్ అయ్యానని బాధపడే తాతయ్య కథ ఇది. నిజమే ఈనాడు రాసిన పిల్లలు కథలను మరో 60 సంవత్సరాల తర్వాత చదువుకున్నప్పుడు వాళ్లు అనుభవాలు అచ్చం నందిని చెప్పినట్లే ఉంటాయి.

పాఠశాలలో టూర్ తీసుకపోతామని ఉపాధ్యాయులు చూచాయగా అంటున్నప్పుడే పిల్లల మనసు ఆనందంతో పరవశించిపోతుంది. అట్లా పరవశించిపోయిన మహేష్ రాత్రి కలలో టూర్ వెళ్తున్నట్టు కలగనడం ఇతివృతంగా బొబ్బలి జ్యోతి రాసిన కథ 'మహేష్ లేరా!' పిల్లల మనస్తత్వానికి ప్రతీకగా నిలిచింది.

ఈ కథల్లో యాత్రను నేపథ్యంగా తీసుకుని అనుబంధాలను కూడా పిల్లలు చిత్రించారు. టూర్ వెళ్లిన అబ్బాయి తన తమ్ముడికి బొమ్మ కొనడానికి డబ్బులు లేక, బొమ్మ తీసుకురావాలన్న తమ్ముడి కోరికను తీర్చాలన్న తపనతో బొమ్మను దొంగిలించడం, పట్టు పడడం, చివరికి తప్పు తెలుసుకోవడం దారా శివ రేణుక రాసిన తమ్ముడి కోసం కథలో కనిపిస్తుంది.

ఇట్లాగే తమ్మునిపై ప్రేమను చూపిన మరో కథ 'హలో అమ్మా'. అమ్మపై కోపంతో ఇంటి నుంచి పారిపోయిన తమ్ముడు విహారయాత్రకు వెళ్లిన అక్కకు యాదృచ్ఛికంగా భద్రాచలంలో కనిపిస్తాడు. తప్పిపోయిన తమ్ముడి జాడ దొరికినందుకు ఆ కుటుంబం ఎంతగానో సంతోషించినట్లుగా సుఖాంతంగా కథను ముగించింది పల్లపు రిషిత. ఇదే తరహాలో యాత్రలో భాగంగా సమ్మక్క సారక్క గద్దెల వద్దకు పోయినప్పుడు చిన్నప్పుడు తప్పిపోయిన అన్న దొరికాడని కొమ్రరాజు ప్రఖ్యాత్ ముదుపులు కథ రాశాడు.

వృద్ధుల పట్ల సముచిత వైఖరులను పెంపొందింప చేసే కథలు కూడా ఇందులో చోటు చేసుకున్నాయి అనాధరణకు గురై తన తాత కొమురవెల్లిలో బిచ్చమెత్తుకుంటూ కనిపించినప్పుడు తల్లడిల్లిపోయిన ఆ పసి ప్రాణం తాతయ్యను ఇంటికి తీసుకు రావడం తన తల్లిదండ్రుల్లో కూడా మార్పును తీసుకురావడం కొత్త వెలుగులు కథలో కనిపిస్తుంది. వెన్నపూసల భవ్య అత్యంత నైపుణ్యంతో ఈ కథ రాసినట్లు కథను చదివితే అవగతం అవుతుంది. కథలో భాగంగా ధూళికట్ట చారిత్రక విశేషాలు కూడా పాఠకులకు చెప్పింది.

యాత్ర నేపథ్యంలో కథలు రాయించాలనే సంకల్పంతో ఈ సంకలనం సంపాదకులు కథాకార్యశాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యాన్ని కూడా పిల్లలు కథలుగా మలిచారు. నూనె నందిని రాసిన త్యాగమయి కథ, బొబ్బలి దీక్షిత రాసిన బహుమతి గెలిచిన కథ, నర్రా మణిధర్ రెడ్డి రాసిన అయ్యో.. సిరి, ఈ కోవలోనివే. మణిధర్ రెడ్డి రాసిన కథలో సిరి కాలుకు గుచ్చుకున్న ముల్లును తన్మయి పంటితో తీయడం వంటి సంఘటనలు పిల్లల మధ్య ఉండాల్సిన అనుబంధాన్ని గుర్తుచేస్తాయి.

పిల్లలు విహారయాత్రలో కేవలం ఆనందాన్ని మాత్రమే వెతుక్కుంటారు అనుకోవడం అబద్ధం. తమ కళ్ళ ఎదుట ఉన్న వాస్తవాలను సామాజిక దృక్కోణంతో కూడా చూస్తారు. 14 సంవత్సరాల బాలిక పాఠశాలకు వెళ్లకుండా గుడి ముందు కొబ్బరికాయలు ఎందుకు అమ్ముకుంటుంది అని బాతుక చందన ఆలోచించగలిగింది. తల్లి మరణించడంతో తండ్రి తాగుబోతుగా మారడంతో కుటుంబ భారాన్ని మోస్తున్న బాలిక పట్ల సానుభూతిని ప్రదర్శించింది. అదే 'పట్టుదల' కథగా రూపందాల్చింది.

జీవ కారుణ్య స్పృహను తట్టి లేపిన కథ కుట్టి. గాయపడ్డ కోతి పిల్లలు చూసి జాలిపడి దానికి చికిత్స చేయించి కోతుల గుంపులో వదిలిపెట్టడం ఈ కథలో ఇతివృత్తం. దేశ గాని మహేశ్వరి ఉత్తమ పురుష కథనంలో ఈ కథను చక్కగా మలిచింది. నిజాయితీ మానవత్వానికి ప్రతీకగా నిలిచిన కథ బెల్లపు ప్రవల్లిక రాసిన 'మూగ పిల్లవాడు '.

పిల్లలు టూర్ అనగానే డబ్బులు సంపాదించడం కోసం నానా తంటాలు పడుతుంటారు. అవసరమైతే సెలవు రోజుల్లో కూలి పనులు చేయడానికి కూడా వెనుకాడరు. అట్లా డబ్బులు సంపాదించిన అల్లరి పిల్లవాళ్ళు తమ అల్లరి కారణంగా ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియజేసే కథ దేశగాని రాకేష్ రాసిన క్షమించండి సార్.రామప్ప చెరువును చూడడానికి వెళ్ళినప్పుడు కాలుజారి చెరువులో పడిన మిత్రుడిని రక్షించే కథ ఉప్పునూతల రిషి రాసిన 'చేసిన మేలు'. ఇలాంటిదే మరో కథ ఆపద. కొమరవెల్లి సమీపంలో మల్లన్న వాగులో కొట్టుకుపోతున్న విద్యార్థులను జాలర్లు రక్షించే ఉదంతాన్ని వెంగళదాసు సాత్విక చక్కని కథగా రాసింది.

మన స్నేహితులతో యాత్రకు వెళ్ళడానికి కుదరకపోయినా అదే సమయంలో తన తల్లిదండ్రులతో చేసిన జర్నీ గురించి ముకుందా పరమేశ్వరి జర్నీ కథ రాసింది. అస్తమానం సెల్ ఫోన్ కు బానిస అయిన పిల్లవాడు విహారయాత్ర తరువాత మారిపోవడం ఇతివృత్తంతో సాధం సాయికుమార్ రాకేష్ వాళ్ళ నాన్న అనే కథ రాశాడు. ఇవన్నీ పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ రాసిన కథలే. ఇందులో జంట కథా రచయిత్రులు కూడా ఉన్నారు. సిరిపంగి జ్ఞానేశ్వరి మేడి రిష్మిత సంయుక్తంగా రాసిన కథ ఇద్దరు స్నేహితులు. టూర్ కు వెళ్లిన పిల్లలకు 6200 దొరికితే వాటిని అనాధాశ్రమానికి విరాళంగా ఇవ్వడం వెన్నపూసల హర్షిత కథలో కనిపిస్తోంది. ఇది పిల్లల్లో రావలసిన గుణాత్మకమైన విలువలకు సూచిక.

జనం తమ బాధలు తీరాలని దేవుడికి మొక్కులు చెల్లించడానికి గుడుల ముందు బారు కట్టడాన్ని పరిశీలించిన కుంచపు కావ్య నిజంగానే దేవుడు వీళ్ళ బాధలన్నీ తీరుస్తాడా అని ఆలోచించడం పిల్లల్లో కలిగే తార్కిక ఆలోచనను ప్రతిఫలిస్తుంది. టూర్ కు వెళ్లడానికి డబ్బులు లేక బాధపడుతున్న అమ్మాయికి మేనత్త ఇచ్చే ఓదార్పును చక్కని కథగా తీర్చిదిద్దింది జాల నవ్యశ్రీ.

ఈ బాల కథకులకుమంచి భవిష్యత్తు ఉందనే భరోసా కలుగుతున్నది. వట్టిమర్తి పిల్లలు పెరుమాళ్ళ ఆనంద్ సారథ్యంలో మరెన్నో ప్రయోగాత్మకమైన పుస్తకాలు వివరిస్తారని ఆశిద్దాం.

( నేడు బాలల దినోత్సవం పురస్కరించుకొని వట్టిమర్తి విద్యార్థుల యాత్ర నేపథ్య కథలు ' జర్నీ'ఆవిష్కరణ సందర్భంగా...)




- సాగర్ల సత్తయ్య
7989117415

# ఆంబోతుల కుమ్ములాటలో కాళ్లు విరుగుతున్న లేగదూడలు

### పరిహాసమైపోయిన ఫార్మా బాధితుల పరిస్థితి

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో సోమవారం కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడి రాష్ట్రమంతా చర్చనీయాంశంగా మారింది. ఇది రైతుకు, అన్నం మెతుకు మధ్య జరుగుతున్న పెనుగులాట. పాలకులు దీన్ని పరిహాసంగా మార్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ చెలగాటంగా మార్చారు. ఫార్మా కంపెనీలను స్వాగతించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు. కేవలం రాజకీయ ప్రయోజనాల కొరకు, సమస్య పరిష్కారం కాకూడదు - ప్రజల దృష్టి మరల్చాలి అనే కోణం నుండే ఇవాళ వ్యవహారమంతా నడుపుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండుకు రెండు ఆంబోతులే. అవి కుమ్ములాడుతాయి. విషాదమేమంటే ప్రజలనే లేగ దూడల కాళ్ళు ఇరుగుతాయి. ఆంబోతులకు వస్తే ప్రజల సానుభూతి వస్తుంది. పోయేదేమీ లేదు.

ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని సేకరిస్తున్నది . వ్యవసాయ భూమి ఇప్పటికే అత్యధిక భాగము వ్యవసాయంతో సంబంధం లేని కంపెనీ యజమానుల వద్దనూ, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్దను బీళ్లుగా మారి ఉంది. కొద్దిపాటి రైతుల చేతిలో ఉన్న భూమిని గతంలో. బీ ఆర్ ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ రెండు పార్టీల పాలకులు ఏదో రూపంలో తీసుకోవడానికి ప్రయత్నం చేశాయి. చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీ గాని తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఏ పరిశ్రమలు స్థాపించాలి. ఏ పరిశ్రమలను వ్యతిరేకించాలి అనే అంశము స్పష్టపరచలేదు. విచ్చలవిడిగా భూముల్ని లాగేసుకోవడం తర్వాత వాటిని అధిక రేట్లకు అమ్ముకునే ఏర్పాటు చేసుకోవడం అనేక సంవత్సరాలుగా ప్రజలు గమనిస్తున్నారు. పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పే మాటలన్నీ వట్టి కల్లబొల్లి కబుర్లని అనేక అనుభవాలతో ప్రజలు గమనించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల లో స్పెషల్ ఎకానమికల్ జోన్ (సెజ్) ఏర్పాటుకు వందల ఎకరాల భూమిని ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. ప్రజలు తమ భూములు ఇవ్వమని అనేక పోరాటాలు చేశారు. నయాన,భయాన ప్రజల చేతిలోని భూమిని లాక్కున్నది నాటి ప్రభుత్వం. భూములు ఇచ్చిన వాళ్లేవరికి ఆ పరిశ్రమల్లో ఉపాధి లేదు. అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అనేకులు హత్యలకు గురయ్యారు. పరిహారం విషయానికొస్తే శ్రీశైలం నిర్వాసితులు ఇప్పటికీ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు పోరాటం చేస్తూనే ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణమైతున్న అన్ని ప్రాజెక్టులలో ప్రభావిత గ్రామాల ప్రజలు తమకు న్యాయం జరగ లేదని వివిధ రూపాలలో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తమకు న్యాయం జరుగుతుందనే ఆశ ప్రజలకు లేకుండా పోయింది. ఇదంతా గతంలో అధికారంలో ఉన్న పార్టీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ సమాన బాధ్యత వహించాల్సి ఉంటుంది. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో భాగమైన నారాయణపేట జిల్లాలో చిత్తనూరు ఇథనాల్ పరిశ్రమ కాలుష్య బాధిత గ్రామాల ప్రజలు శాంతియుతంగా దీర్ఘకాలం పోరాటం చేశారు. గాంధేయ మార్గంలో వారు చేసిన పోరాటాలను, విన్నపాలను అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు పెడచెవిన పెట్టారు. ఏక పక్షంగా కంపెనీ వైపే నిలిచారు. ప్రజలు ఓపిక నశించే విధంగా కాలయాపన చేశారు.అనేక చర్మ వ్యాధులు, అనారోగ్య సమస్యలు, దుర్వాసనను భరిస్తూనే ప్రజలు కంపెనీ వద్దని పోరాటాలు చేసారు . వన్య మృగాలు,నెమళ్లు వందల సంఖ్యలో చనిపోయిన దృశ్యాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ప్రభుత్వం స్పందించలేదు. అంతిమంగా పరిశ్రమ వద్దని శాంతియుతంగా చేస్తున్న ఆందోళనను లాఠీచార్జి తో, అరెస్టులతో, అక్రమ కేసులతో అణిచివేసే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పట్లో మద్దతు తెలిపారు. వారిప్పుడు ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేలుగా మారారు. అధికారంలో వచ్చాక వీరి పాలనలో రైతులను రౌడీషీటర్లుగా పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు. ఒక్క చిత్తనూరు ఇథనాల్ పరిశ్రమను చూస్తే కాంగ్రెస్ , బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు ముగ్గురు భాగస్వాములుగా ఉన్నారు. రాజకీయ నాయకులు ఒకరి నొకరు దూషించుకోవడం తప్పించి ఇప్పటిదాకా ఇథనాల్ సమస్యకు పరిష్కారం చూపలేదు. ఇటువంటి అనేక అనుభవాలతో ప్రజలు అప్రమత్తమయ్యారు ఆందోళన చెందారు. తమ భూముల్ని అప్పజెప్పితే తమ పరిస్థితి కూడా అదే విధంగా మారుతుందని రైతులు సందేహించడంలో న్యాయం ఉంది. చిత్తనూరు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నప్పుడు కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు "స్థానిక ప్రజలకు ఉపాధి దొరుకుతుందనే" వాదించారు. స్థానికులకు ఎవరికి ఉపాధి దొరకలేదనేది ప్రజల అనుభవం తెలుపుతుంది . భూముల ధరలు పెరుగుతాయన్నారు. కంపెనీ నిర్మాణమయ్యాక భూముల ధరలు మరింత తగ్గాయి. ఒక్కసారి భూమిని కోల్పోతే తమ జీవితాలు ప్రశ్నార్థకమవుతాయని రైతులు భయపడ్డారు. జిల్లా వ్యాప్తంగా భూములు కోల్పోయిన రైతుల అనుభవం ద్వారా వారు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రభుత్వ అధికారులపై దాడి జరిగి మొత్తం సమస్యనే తప్పుదోవ పట్టించడంలో పాలక పార్టీలు సఫలమయ్యాయి. రెచ్చగొడితే ప్రజలు రెచ్చిపోయారనేది పాక్షిక సత్యం మాత్రమే. సహజంగానే ప్రజలు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చి ఉన్నారు. తమ భూముల్ని నయాన,భయాన బలవంతంగా ప్రభుత్వం లాక్కుంటుందనే భయంలో ఉన్నారు. ప్రజల ఈ సున్నితమైన పరిస్థితిని రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు ఉపయోగించుకున్నాయి. అధికారులపై దాడి ఏమాత్రం హర్షించదగింది కాదు. అదే సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా తాము సామాన్య ప్రజల్లో భాగంగా స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజల్ని నేరస్తులుగా నిలబెట్టే ప్రయత్నం ఉద్యోగ వర్గాలకు ఉపయోగపడదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కార్యకర్తల్లాగా ఉన్నత స్థాయి అధికారులు వ్యవహరించడం చూస్తున్న ప్రజలు అధికారులపై నమ్మకం కోల్పోవడం సహజం. అడ్మినిస్ట్రేషన్ లో ఉన్న అధికారులు, పోలీస్ యంత్రాంగంలోని అధికారులు అధికారంలో ఉన్న పార్టీ అనుకూలురుగా కాకుండా రాజ్యాంగ బద్దంగా , చట్టబద్ధంగా వ్యవహరిస్తే చాలా సమస్యలు సులువుగా పరిష్కారమవుతాయి. ఇప్పటికైనా అధికారులు, ఉద్యోగ వర్గాలు తమకూ - విశాలమైన ప్రజానీకానికి మధ్య వైరుధ్యంగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది ఆంబోతుల ఆట విడుపు కుమ్ములాట. నలిగిపోయేది శ్రామిక రైతాంగ పేదలే.



- మహమ్మద్ ఖలీల్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య TFTU
సెల్: 99129 15982

## వేదహిత ఫౌండేషన్ కు రూ. 10,116 విరాళం



విశ్వంభర, ఎల్బీనగర్: వికారాబాద్ జిల్లా మొమిన్ పేట్ మండలం కేసారం గ్రామానికి చెందిన వేదహిత ఫౌండేషన్ కు విరాళంగా రూ. 10,116 లను ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ రామచంద్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదహిత ఫౌండేషన్ ఛైర్మన్ మన్యం ద్ర శర్మ, వెంకటేశ్వరరావు, మధుసూదన్ రావు, భరత్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ఆసుపత్రి సూపరింటెండెంటుగా డాక్టర్ ఈశ్వర్



విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటుగా డాక్టర్ టి. ఈశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.వీరన్న ఆరోగ్య కారణాల రీత్యా తమ బాధ్యతలను ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## ఏఐసీసీ వార్‌రూం కో ఆర్డినేటర్‌గా టి.నిరంజన్ యాదవ్





విశ్వంభర, హైదారాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టి. నిరంజన్ యాదవ్ ఝార్ఖండ్ లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఝార్ఖండ్ ఎన్నికలలో చేస్తున్న ప్రచార కార్యక్రమాలు, సేవలను గుర్తించి ఏఐసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్ గా నియమించారు . ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు , కాంగ్రెస్ పార్టీ పలు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు

## ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ప్రజా ప్రతినిధులు



విశ్వంభర, పోచారం: మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీలో 8, 10వ వార్డ్ లలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదు. ఇష్టానుసారంగా డ్రైనేజ్, కరెంట్ కేబుల్ మరమ్మత్తులు కొరకు గుంతలు తీసి, గాలికి వదిలేసి వారం రోజులైనా, ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్న ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎన్నిసార్లు వేడుకున్న కనికరం లేకుండా పోయింది. ప్రజలు గెలిపించిన పాపానికి ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరగడం బాధాకరం. ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్తే మున్సిపల్ అధికారులకు తెలియజేయండి అని తప్పించుకొని తిరుగుతున్నారు. మున్సిపల్ అధికారులకు ప్రజలు విన్నవించుకున్న, స్థానిక కౌన్సిలర్లకు తెలియజేయండి అంటూ అధికారులు చెబుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై పై అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకొని, సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



విశ్వంభర, కడ్తాల్: పల్లెటూరు నుంచి పట్టణాల్లో వ్యాపారం చేసే స్థాయికి ఎదిగిన అనుమస్పల్లి గ్రామానికి చెందిన గిరిని కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. సాయి కృష్ణా నగర్ కాలనీ, సరూర్ నగర్ లో శ్రీ ద్వారకా కిచెన్ పేరుతో ఏర్పాటుచేసిన రెస్టారెంట్ ని స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయం కృషితో తమ కాళ్ళపై నిలబడి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. స్వయం కృషితో సాయి కృష్ణ నగర్ సరూర్ నగర్ లో వ్యాపారం మొదలుపెట్టి యువత ఎవరికోసం ఎదురు చూడకుండా తమకు తోచిన వ్యాపారాన్ని ప్రారంభించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి, శంకర్, జగన్ గౌడ్, రామకృష్ణ, శ్రీను, దేవుల మురళి,వెంకటేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ వేదికపై గీతం ఖ్యాతి

### - నేపాల్ ను సందర్శించిన గీతం విద్యార్థి మహిత



విశ్వంభర, సంగారెడ్డి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శిఖలో మరో కలికితురాయి చేరింది. గీతం విద్యార్థిని మహితా కొండూరు మన దేశం తరపున సాంస్కృతిక రాయబారిగా నేపాల్ లో పర్యటించి, అక్కడి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ విషయాన్ని గీతం ఎన్.సీ.సీ. కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.నేపాల్ లో అక్టోబర్ 21 నుంచి 29 వరకు నిర్వహించిన ఎన్.సీ.సీ. యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ (వైఈపీ)లో సీనియర్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరి విజయవంతంగా పాల్గొన్నారని, మన దేశం నుంచి మొత్తం 16 మందిని క్యాడెట్ లను ఎంపిక చేయగా, అందులో మన తెలుగు రాష్ట్రాల నుంచి మహిత ఒక్కరే ప్రాతినిధ్యం వహించినట్టు ఆయన వివరించారు.మహిత నేపాల్ లో ఉన్న సమయంలో అనేక కార్యకలాపాలలో పాల్గొనడమే గాక, సాహసోపేతమైన 'జంగిల్ సఫారీ'లో కూడా పాల్గొన్నట్టు తెలిపారు. ఆమె అంకితభావం, శ్రేష్టమైన ప్రదర్శనలను గుర్తించిన నేపాల్ లోని ఎన్.సీ.సీ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ సురేశ్ కుమార్ కర్కి ఆమె విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని స్వయంగా అందజేశారన్నారు.భారతదేశ సాంస్కృతిక రాయబారిగా మహిత సాధించిన విజయాలు, ఆమె నిర్వహించిన పాత్రను గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడలు-ఎన్.సీ.సీ. డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ తదితరులు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.నేపాల్ లో మహిత అనుభవం ఆమె వ్యక్తిగత అభివృద్ధిని మెరుగుపరచడమే కాకుండా, విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన క్యాడెట్ ల మధ్య గొప్ప స్నేహాన్ని, ఆలోచనల మార్పిడిని కూడా ప్రోత్సహించినట్టు తెలిపారు.

# పోరాటాల ద్వారానే దళిత సమస్యల పరిష్కారం




విశ్వంభర, మహేశ్వరం: దళిత హక్కుల పోరాట సమితి బాలాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో రామస్వామి అధ్యక్షతన ఇంద్రానగర్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని చెప్పి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు దాటినా నేటికీ దళితులు అభివృద్ధికీ నోచుకోలేదని లనిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, అంటరానితనం, కుల వివక్ష సమాజంలో నేటికీ కొనసాగుతున్నాయని, అన్ని రకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రభుత్వ పథకాలు కూడా అందని ద్రాక్షలాగే మిగిలాయని, సమస్యలపై ఏకమవడం ద్వారానే మన హక్కులు కాపాడబడతాయని, హక్కుల కోసం ఉద్యమించాలని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో దళితులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, భూమిలేని దళితులకు భూమి ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి దళిత కుటుంబానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ లో జరగబోయే దళిత హక్కుల పోరాట సమితి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలాపూర్ మండల నూతన కౌన్సిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ బాలాపూర్ మండల అధ్యక్షులుగా జయరాజ్ , ప్రధాన కార్యదర్శిగా కుమార్ ,గౌరవ అధ్యక్షులుగా సాయిలు,ఉపాధ్యక్షులుగా మొగులయ్య, నాగేష్ , సహాయ కార్యదర్శులుగా బాలయ్య, కుర్మయ్య కోశాధికారిగా కురుమూర్తి కార్యవర్గ సభ్యులుగా నారాయణ, సాయిలు, శ్రీదేవి కౌన్సిల్ సభ్యులుగా మైసయ్య ,కృష్ణ, మహేందర్ .నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దాసరి మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి, జర్పుల శివనాయక్, బండ యాదమ్మ యాదవ్, వీరస్వామి, రామస్వామి, రవి, చిట్టి, మహేష్, సనా తదితరులు పాల్గొన్నారు.

# ద్వంద్వనీతితో అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దు

### - కప్పాటి పాండురంగా రెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: ద్వందనీతితో స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించ వద్దు అని మహేశ్వరం నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రిక ప్రకటనలో కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలకోసం బీఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధికి ఆటంకం కలిగించి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చూస్తున్నారని వారి ఆటలు ఇక కొనసాగవని పాండురంగా రెడ్డి అన్నారు. సబితా ఇంద్రారెడ్డి తను మంత్రిగా కొనసాగిన సమయంలో వేలాది ఎకరాల రైతుల ప్రభుత్వ భూములను రైతుల ప్రజల,అభీష్టానికి వ్యతిరేకంగా సేకరించి నేడు సంపిన వారే సంతాప సభ పెట్టినట్లుగా సబితా ఇంద్రారెడ్డి సభలు పెట్టి రైతుల మెదల్లో విషాన్ని నింపడం ఎంతవరకు సమంజసమో గ్రహించాలని పాండురంగా రెడ్డి హితవు పలికారు. నేడు ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా ఫ్యూచర్ ఫోర్త్ సిటీ ని నిర్మించాలని తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి పూనుకుంటే కుటిల బుద్ధితో నేడు అడ్డుకోవడానికి సబితా ఇంద్రారెడ్డి రైతులను రెచ్చ గొట్టడం ఎంతవరకు సమంజసమో రైతులు గ్రహించాలని పాండురంగా రెడ్డి కోరారు. ఒక నాడు మెడమీద తల వున్నోడు ఎవరైనా ఇక్కడ ముచ్చెర్ల పార్మసిటీ నిర్మిస్తారా అని నాడు పార్మసిటీ లోని రైతులను రెచ్చగొట్టి అధికార పార్టీలో మంత్రి పదివి రావడం తోనే అదే రైతుల భూములని బలవంతగా సేకరించి అతి తక్కువ నష్ట పరిహారాన్ని ఇచ్చింది మీరు కాదా, సెజ్ ల పేరుతో వేలాది ఎకరాలు ప్రైవేటు సంస్థలకు దార దత్తం చేసింది మీరుకార, మాస్టర్ ప్లాన్ లో భాగంగా కొంగర నుండి రోడ్డు నిర్మాణం చేయలన్నది నిజం కాదా, సంవత్సరాలుగా నష్ట పరిహారం ఇవ్వకుండా అధికారం లో కొనసాగింది మీరు కారా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం దోపిడీ చేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ద్వారా అభివృద్ధి చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి అభివృద్ధి నిర్మాణాలు చేస్తే,ఆ అభివృద్ధి సంక్షేమాలు మరిచిన బీఆర్ఎస్ అరాచకాలు చేస్తుంటే ముమ్మందు ప్రజల్లో బీఆర్ఎస్ పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ప్రజలను ప్రభుత్వం పై అపోహలను పెంచి రెచ్చగొట్టడం సమాజానికి మంచిది కాదని తెలిపారు.

# దామరవంచ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### నిర్వహించిన శ్రీసత్య లయన్స్ ఛారిటబుల్ కంటి హాస్పిటల్



విశ్వంభర, మహబూబాబాద్: మానుకోట జిల్లా గూడూరు మండలం దమరావంచ గ్రామపంచాయతీలో భూక్యా పద్మ, ధర్మారెడ్డి, గడీల రమేష్, నునావత్ రవి, కొమ్మలు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ ఛైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా పద్మ మాట్లాడుతూ శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్ ఏజెన్సీ ప్రాంతమైన దమరావంచ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పేదలు కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షల నిమిత్తం చూపించుకోవాలన్నారు. ఏజెన్సీలో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీ సత్యనారాయణ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దామరవంచ ప్రాథమిక పాఠశాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిర కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలునాయక్, దామరవంచ గ్రామ పెద్దలు ధర్మారెడ్డి, గడిల రమేష్, భూక్య పద్మ భద్రు నాయక్, నునవత్ రవి, కొమ్మాలు, సన్నుపా సుదర్శన్, ఏఎన్ఎం సరిత, రమాదేవి, ఆశ కొట్టెం స్వరూప, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పీ ఆర్ ఓ మోహన్ నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, సూపర్వైజర్ వాంకుడు రమేష్ పవర్, దామరవంచ గ్రామ ఆశ భద్రమ్మ, పూణెం లక్ష్మీనారాయణ, గడిల్ల మహిపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దు

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



విశ్వంభర, పటాన్‌చేరు: జీహెచ్ఎంసీ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం పటాన్ చేరు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రతి కాలనీలో నిరంతరం చెత్త సేకరణ చేయాలని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో చెత్త సేకరణకు వినియోగిస్తున్న వాహనాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. కాలనీలో, రహదారులలో సేకరించిన చెత్తను తక్షణమే సంబంధిత వాహనాలలో తరలించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల నుండి పారిశుధ్య కార్మికుల విధులు ప్రారంభం కావాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో సైతం చెత్త సేకరణ చేపట్టాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ ఉన్నత అధికారులతో పాటు పారిశుద్ధ్య విభాగం అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీలలో విధిగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బల్దియ డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏ ఎమ్ హెచ్ విజయ్ కుమార్, రాంకీ సంస్థ జోనల్ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జెట్ట రవీందర్ కు డాక్టరేట్



విశ్వంభర, ఆత్మకూరు(ఎం): "ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ ది కబడ్డీ అండ్ ఖో ఖో బాయ్స్ బిట్వీన్ ది ఏజ్ గ్రూప్ 14-16 ఇయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అను అంశంపై ఆత్మకూరు(ఎం) కు చెందిన జెట్ట రవీందర్ కు డాక్టరేట్ వరించింది. గ్రామీణ పేద కుటుంబంలో పుట్టి విద్యా,వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి కడప జిల్లా ప్రొద్దుటూరు రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో రెండవ ర్యాంకు సాధించి, ఉస్మానియా వేదికగా మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి, ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పిహెచ్డీ అడ్మిషన్ పొంది, సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్ కుమార్ పర్యవేక్షణలో "ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ ది కబడ్డీ అండ్ ఖో ఖో బాయ్స్ బిట్వీన్ ది ఏజ్ గ్రూప్ 14-16 ఇయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అను అంశంను ఎంచుకొని, అధ్యయన పత్రాలు సమర్పించడం జరిగింది.దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యలో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్డీ)ని ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల గ్రామంలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్ )గా పనిచేస్తున్నారు.ఈ పరిశోధన పూర్తి చేయడం లో సహకరించిన ప్రొఫెసర్ ఎల్బీ లక్ష్మీ కాంత్ రాథోడ్ మాజీ వీసీ పాలమూరు యూనివర్సిటీ , ప్రొఫెసర్ రాజేష్ కుమార్ డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ దీప్లా ఐయుటి సెక్రెటరీ,ఎండీ ఇమ్రాన్ గవర్నమెంట్ లెక్చరర్ జీసీపీఈ కుటుంబ సభ్యులు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని కాల్వపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ కార్యకర్త పల్సం సత్తయ్య భార్య పల్సం రాములమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ ఛైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు గౌడ్ , రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లాల బుచ్చిరెడ్డి, నాయకులు సప్పిడి మధుసుధన్ రెడ్డి , పల్సం లక్ష్మయ్య , భీమగాని రాములు, భీమగాని అయిలయ్య, పంజాల బాలరాజు, పల్సం శంకరయ్య, పల్సం కిష్టయ్య, పల్సం సుదర్శన్, పల్సం పురుషోత్తమ్, పల్సం సంజీవ, పల్సం లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడిలో బీ ఆర్ ఎస్ హస్తం

- అధికారాన్ని కోల్పోయినా ఇంకా సిగ్గు రాలేదు.
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే
- మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: వికారాబాద్ కలెక్టర్ సహా ఇతర అధికారులపై దాడిలో బీఆర్ఎస్ నేతల హస్తం ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయమన్న భ్రమలో మతిభ్రమించి అధికారులు, కాంగ్రెస్ నాయకులపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్, బీజేపీ అరాచాకలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కే సీ ఆర్ రాజరిక పాలన, దొరల గడీల పాలనను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బద్దలు కొట్టామన్నారు లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు కే ఎల్ ఆర్. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి నిందితుడు 42 సార్లు ఫోన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. కాల్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేస్తున్నట్లు కే ఎల్ ఆర్ తెలిపారు. సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ రేస్ స్కామ్ నుంచి తప్పించుకునేందుకే మాజీమంత్రి కేటీఆర్ ఢిల్లీలో తిరుగుతున్నారని బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలు ఇప్పుడు వెలుగు చూస్తున్నాయని కేఎల్ఆర్ విమర్శించారు.

## విద్యార్థులను చితకబాదిన ప్రైవేటు స్కూల్ యజమాన్యం



విశ్వంభర, త్రిపురారం: నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలోని ఆల్ఫా స్కూల్ లో హోంవర్క్ చేయలేదని, షూ వేస్కోని రాలేదని, డిసిప్లే న్ గా లేరని ఏడుగురు యూకేజీ విద్యార్థులను తీవ్రంగా చితకబాది బింగిలు తీయించడంతో నడవలేకుండా ఉన్న సంఘటన చోటు చేసుకుంది. ఇట్టి సంఘటనపై విద్యాశాఖ అధికారి రవికుమార్ స్పందిస్తూ ఇట్టి చర్యలకు పాల్పడిన టీచర్లు బాల్తి శశికళ, అవడోజు రమణ , స్కూల్ యజమాన్యంపై జిల్లా విద్యా శాఖ అధికారులకు లేఖ రాస్తామని తెలియజేశారు.

## కొర్రతండాలో కిరాణషాపు దగ్ధం



విశ్వంభర, మాడుగుల: మాడుగుల మండలంలోని కొర్రతండాలో ఓ కిరాణషాపు షార్ట్సర్క్యూట్ తో దగ్ధమైంది. మంగళవారం ఉదయం కొర్ర సేవ్యా తన షాపులో వస్తువులను విక్రయించి మధ్యాహ్నం వ్యవసాయ పొలానికి వెళ్లాడు. సాయంత్రం షాపులో షార్ట్సర్క్యూట్ కారణంగా ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఫర్నిచర్, ఫ్రిడ్జ్, ఇతర సామగ్రి కాలి బూడి దైనట్లు బాధితుడు తెలిపాడు. దాదాపు రూ.లక్షా 50వేల నష్టం వాటిల్లినట్లు సేవ్యా తెలిపాడు. కాగా ప్రభుత్వం బాధితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన నిరు పేద కుటుంబంలో నుండి వచ్చాడని అలాంటి వారిని గుర్తించి సాయం అందించాలని మండల బీఆర్ఎస్ నాయకుడు కొర్ర బాలు నాయక్ కోరారు.

## కోమ్వివా ఏడబ్ల్యూఎస్ కలిసి ఎస్ఏఏఎస్ ఉత్పత్తులు

విశ్వంభర, బషీర్ బాగ్: ఏడబ్ల్యూఎస్ కోమ్వివా ని క్లౌడ్ మొదట అనే ఏ ఐ డ్రైవింగ్ వ్యాపార ఆలోచన ని మార్కెట్ లో తొందరగా ఆచారిస్తున్నాయి.అవి నాన్ లీనియర్ ఆర్థిక పురోగతిని సాధించడానికి సహాయపడుతున్నాయి. కోమ్వివా అనేది వినియోగదారులకు మంచి అనుభవాలను అందించడానికి సమాచారాన్ని డబ్బులుగా మార్చే పరిష్కారాలకు ఒక అగ్ర నాయకుడని పేర్కొంది.నేడు యమజాన వెబ్ సర్వీసెస్( ఏడబ్ల్యూఎస్) అనే ఒక యమజాన్ డాట్ కాం సంస్థ తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఏడబ్ల్యూఎస్ కామ్వివా ని మొదట క్లౌడ్ ఫర్స్ట్, ఏ ఐ నడిపించే వాటి ద్వారా నిర్మించాలి అనుకుంటుందని తెలిపింది. అవి మార్కెట్ లో వేగవంతంగా సమయానికి అనుకూలంగా నడుస్తాయని, ఎలాంటి ఇబ్బంది లేని ఆర్థిక ఎదుగుదల ని అందిస్తాయని ప్రకటించింది.ఏడబ్ల్యూఎస్ మీద నిర్మించిన కోమ్వివా కమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్స్ (సీ ఎస్ పీ) కి సాఫ్ట్వేర్ ఉత్పత్తులను, ప్లాట్ఫామ్ లను తరువాత తరం వారికి సాఫ్ట్వేర్- యాజ్- ఏ-సర్వీస్(ఎస్ ఏ ఏ ఎస్ ) మోడల్ ద్వారా అందిస్తుంది. ఏడబ్ల్యూఎస్ కోమ్వివా కలిసి ఉత్పతిని ఆదునీకరించడం జరిగిందని పేర్కొంది.

## విధులకు హాజరుకాని సచివాలయ సిబ్బంది



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీ సచివాలయము పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులు అన్నారు. గత రెండు మూడు రోజులు నుండి, సచివాలయము సిబ్బంది విదులకు హాజరు కావడంలేదని, వారు సచివాలయం విధులకు రాకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దూరపు ప్రాంతాల నుండి వచ్చే వారు కూడా గంటల తరబడి కూర్చొని, తిరిగి వెళ్లిపోతున్నారని అన్నారు. ఈ సమస్యను పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు,పరవాడ మండల అధికారులకు, పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య దంపతులకు, ఎంపీటీసీ సభ్యులు అక్కయ్యమ్మ శ్రీరామ్ మూర్తి కి, పంచాయతీ కూటమి ప్రభుత్వ ఇంచార్జ్ మధు కి, ప్రతిపక్ష పార్టీనాయకులకు, పంచాయతీ వార్డు నెంబర్స్ కి, అందరికీ, గ్రామ ప్రజల తరఫున తెలియపరుస్తున్నామని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ పరిపాలన అధికారులు,చర్యలు తీసుకోవాలని, ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులుగా విజ్ఞప్తి చేశారు.

## 4 గంటలు రెస్క్యూ చేసి లారీ డ్రైవర్లను కాపాడిన ఎస్.ఐ



విశ్వంభర, మహబూబాబాద్: రాత్రి 10 గంటల సమయం లో మహబూబాబాద్ నుండి బయ్యారం రోడ్ లో ఎదురేదురుగా రెండు లారీలు డికొన్నాయి. తీవ్ర గాయలతో రెండు లారీలలో ఇద్దరు డ్రైవర్లు ఇరుక్కున్నారు. క్రేన్స్, జేసీబీ లు, గ్యాస్ కటర్స్ సహాయం తో రెండు లారీ డ్రైవర్ల ను కురవి పోలీసు లు కాపాడారు.గ్యాస్ కటర్స్ వాడాలి కాబట్టి, డీజిల్ ట్యాంక్ పగిలి ఉండి ఫైర్ కాకుండ ఉండేందుకు పోలీసులు ఫైర్ ఇంజిన్ రప్పించారు. 4 గంటల రెస్క్యూ ఆపరేషన్ అనంతరం ఇరు లారీ డ్రైవర్లను కాపాడి హాస్పిటల్ కి తరలించి కురవి ఎస్ఐ ట్రాఫిక్ క్లియర్ చేశారు. గంద్రాతి సతీష్, సిబ్బంది హెచ్ సి శ్రీనివాస్, పిసి హరిబాబు , పిసి రమేష్ లు పోలీస్ సిబ్బంది స్పందించిన తీరుకు తోటి డ్రైవర్స్, ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు



విశ్వంభర, మలక్ పేట్: సగౌరా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో జీ హెచ్ ఎస్ మలక్ పేట పాఠశాల ఆవరణలో చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ సత్యనారాయణ , రిటైర్డ్ ఐఎఎస్ జి.పి రావు సైదాబాద్ మండలం, చుట్టుపక్కల మండలాల్లోని 16 పాఠశాలలలో 10వ తరగతి చదివే 760 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష ఫీజును రూ. 90,000 చెల్లించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డిప్యూటీ ఈ ఓ శ్రీ టి.రాధాకృష్ణ, డాక్టర్ ప్రకాష్, పీఆర్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, సైదాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజనేశ్వర్ , కె వెంకటరెడ్డి జీహెచ్ఎస్ మలక్పేట ఇన్చార్జ్ హెచ్ఎం నిర్మల లు పాల్గొన్నారు.

### ప్రతీ ఇంటిని సందర్శిస్తూ

# పక్కాగా సమగ్ర సర్వే నిర్వహించాలి

**- కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**విశ్వంభర, మహబూబాబాద్:** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎమ్మార్వోలతో సంబంధిత సిబ్బందితో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని అన్నారు. సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాలు సేకరించాలని, ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు సగటున కనీసం 15 ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లకు ఆదేశించారు. ప్రతీ ఎన్యుమరేటరు సమయానికి నిర్దేశించిన ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను చేపట్టాలన్నారు. సర్వే నిర్వహించే కుటుంబాల సభ్యులు ఎవరైనా అందుబాటులో లేనట్లయితే వారి గుర్తింపు పత్రాల ఆధారంగా వారి వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,జెడ్పి సీఈవో పురుషోత్తం, సీపీఓ సుబ్బారావు,డీపీఓ హరిప్రసాద్, జెడ్పి డిప్యూటీ సీ ఓ నర్మదా, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పాదయాత్ర చేశా

**- ఎమ్మెల్యే డా. సంజయ్**



విశ్వంభర, మెట్పల్లి: నిన్నటి పాదయాత్ర నేను అనుకున్న దానికన్నా ఎక్కువ గా సక్సెస్ అయ్యిందని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలిపారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి సహకరించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నేను ఊహించినదానికంటే రైతుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిసిందన్నారు. 4.5 లక్షలు మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని. సన్న వడ్లకు 500 బోనస్ ఊసే లేదని, రైతు బంధు రాలేదని, రుణ మాఫీ కాలేదని, చాలా మంది 2 లక్షలకు పైగా ఉన్న డబ్బులు అప్పు చేసి కట్టిన ఇంకా రుణ మాఫీ కాలేదని అన్నారు. మొన్న ఒక మిత్రుడు తిన్నది అరగక పాదయాత్ర చేస్తుండు అన్నాడు, రైతులకు తిండి లేకపోతే మనకు తిండి ఎలా అరగుతుంది అని కౌంటర్ ఇచ్చారు ఎమ్మెల్యే కల్వకుంట్ల. మత్స్యకారులకు చేపల పంపిణీ లేట్ అయ్యిందని, గొర్రెల పంపిణీ లేదని, గ్రామాల్లో నిధులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే నిన్న మాపై వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి నేను ఓట్ల కోసము పదవుల కోసము పాదయాత్ర చేయడం లేదు రైతన్నలకు భరోసా కల్పించడానికి చేస్తున్నాని అన్నారు. పాదయాత్రను చూసి ఓర్వలేక నిన్న నేను కోరుట్ల, మెట్టుపల్లి ఊర్లు దాటగానే మా ఫ్లెక్సీలను తీయించారు పేర్కొన్నారు. ఇలాంటి చిల్లర పనులు చేయొద్దని, హుందాగా రాజకీయం చేయాలిని హితవు పలికారు. శాంతిగా మీ పని మీరు చేసుకోండి, మేము ప్రతిపక్షంలో ఉన్నాం మా పని మేం చేస్తున్నాం హుందా రాజకీయానికి సహకరించండి కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పాదయాత్ర చెయ్యాలంటే ఎలక్షన్ల ముందే చెయ్యాలనే రాజకీయం నాకు తెలియదు. ప్రజల కష్టాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పాదయాత్ర చేశాను.
మాపై ఎన్ని కేసులు పెట్టినా ప్రభుత్వం చేసే తప్పుల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయి రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



విశ్వంభర, మహబూబాబాద్: కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని,నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సన్న రకాలు, దొడ్డు రకాలకు వేరువేరు కేంద్రాలను ప్రభుత్వ సూచనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ధాన్యాన్ని మ్యాచ్యూర్, వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా వారికి సూచించాలని, అనంతరం టోకెన్స్ ఇవ్వాలని తెలిపారు. కేంద్రాలలో సరిపడా గన్ని సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, సంబంధిత ఎలక్ట్రానిక్ అన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, నేరుగా రైతు నే కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆన్లైన్ విధానం ద్వారా రైతు యొక్క వివరాలు నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని షెడ్యూల్ ప్రకారం వెంట వెంటనే తరలించాలని, రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేసాము వాటి యొక్క వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ పౌరసరఫరాల శాఖ, డీఆర్డీఓ, ఐకేపీ, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్, విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డీ ఆర్ డీ ఓ మధుసూదన్ రాజు, డీ సీ ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ అధికారి, హార్టికల్చర్ ఏడి మరియాన్న, తొర్రూరు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, మండలాల నుండి తాసిల్దార్లు ఏఈవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నన్ను ఆపే మగాడు ఇంకా పుట్టలేదు

**- మహిళ అఘోరి సంచలన వ్యాఖ్యలు**



విశ్వంభర, రంగారెడ్డి: తెలంగాణకు అఘోరీ తిరిగి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీకి చేరుకుంది. ఇటీవల ధ్వంసమైన నవగ్రహ విగ్రహాలను సందర్శించింది. అఘోరీని చూడడానికి జనాలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జనాలను కంట్రోల్ చేసేందుకు భారీ బందోబస్తు ఏర్పాట్లు పోలీసులు చేశారు. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని అఘోరీ మండిపడ్డారు. హిందూ దేవాలయాలు, ఆడపిల్లలపై అఘాయిత్యా లకు నిరసనగా తాను ఆత్మాహుతి చేసుకుంటా అని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం జోలికి వస్తే తాను సహించను అని తెలిపింది. ఎక్కడ ఆడపిల్ల కి అన్యాయం జరిగితే అక్కడ తానుంటా అని పేర్కొంది. అంతేకాకుండా తెలంగాణలో తనను అపే మగాడు ఇంకా పుట్టలేదని సంచలన వ్యాఖ్యలు చేసింది.తెలంగాణలో శివ తాండవం జరగబోతుందని ఆడపిల్ల మీద చేయి వేసినవాడి మర్మాంగాలు కోసేస్తా అని అఘోరీ చెప్పుకొచ్చింది. తెలంగాణలో ఆలయాలు ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది అని మండిపడింది. మరోవైపు పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని అయితే ఆయన నుంచి తనకు ఎటువంటి సందేశం ఇంకా అందలేదని అఘోరీ చెప్పుకొచ్చింది. బెల్లంపల్లిలో నిర్వహించే లక్ష దీపాల మహోత్సవానికి తరలి రండి అని చెప్పింది. సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది. స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చిం ది. గోహత్యలను నివారిం చేందుకు పోరాడుదాం అని చెప్పుకొచ్చింది.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



విశ్వంభర, త్రిపురారం: నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. వడ్లలో తేమ శాతం ను ఐకేపీ సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే 17% శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టి ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం ద్వారా మద్దతు ధరతో పాటు గా క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ పొందవచ్చని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘ సభ్యులు తమ పెండింగ్ వేతనాలు చెలించే విదంగా చర్యలు తీసుకోవాలని సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో రైతులు , ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, నాయకులు, ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

## 300 మంది పాదయాత్ర



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: ఎలూరు జిల్లా బుట్టాయి గూడెం మండలం కంద్రిక గూడెం గ్రామం పరిసర గ్రామాల నుండి రామాంజనేయులు గురు స్వామి ఆధ్వర్యంలో 300 మంది భక్తులు పాదయాత్రతో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చారు. భక్తులందరకి భద్రాచల హరిహర క్షేత్రం(అయ్యప్ప స్వామి వారి ఆలయం) లో అల్పాహారం ఏర్పాటు చేశారు. గత ఏడు సంవత్సరల నుండి కంద్రిక గూడెం నుండి పాదయాత్రతో భద్రాచలం వస్తున్న భక్తులందరికి పరిమి శ్రీనివాస రావు అల్పాహారం ఏర్పాటు చేయటం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు బుద్ధా నర్సింహా రావు స్వామి, సాయిబాబా మాలధారణ భక్తులు రామ్మోహన్, చెన్నం కొండా బాబా, అజయ్ బాబా వెంకట్ కుమార్, వెల్లంకి రవి స్వామి, శీలం రామ్మోహన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



విశ్వంభర, మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ జిల్లాలోని చిన్న చింతకుంట మండలం అమ్మపురం గ్రామంలోని కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ఆదాయం 25 లక్షల 54 వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో మహేశ్వర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు ఏ భారతి, వెల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బి శేఖర్, కే భాస్కర్ చారి, పి నాగరాజు, వి రాఘవేంద్ర, వీ కమలాకర్, జి రాము, వి గోపాల్, ఏ చక్రవర్తిన్ రెడ్డి, బాదం వెంకటేశ్వర్లు, ఎం రాములు, పూజారి వెంకటయ్య, కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు సత్యనారాయణ, అనంత విజయ్, సిబ్బంది, భక్తులు, సేవా సమితి భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ త్రివేణికి డాక్టరేట్



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం లో నివసిస్తున్న శ్రీరాం దత్తాత్రేయ ధనలక్ష్మి చిన్న కుమార్తె శ్రీరామ్ త్రివేణి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. ఈమె ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షహరాన్ పూర్ లో ఉన్న గ్లోకల్ విశ్వవిద్యాలయంలో గైడ్ ప్రొఫెసర్ క్రిషన్ పాల్ ఆధ్వర్యంలో "ఎంపిక చేసిన పప్పు ధాన్యాల పంటలలో వేరుముడి నిమటోడ్ ల ముట్టడిపై వాయు కాలుష్య కారకాల ప్రభావం పైన అధ్యయనం" అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ వరించింది. త్రివేణి డాక్టరేట్ సాధించడం అనేది ఆమె నాన్న యొక్క కోరిక అని ప్రస్తుతం ఆయన దివంగతులవడం వలన, ఈ ఆనంద సందర్భాన్ని ఆమె నాన్నతో పంచుకోలేకపోవడం చాలా బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచల మండల కేంద్రానికి చెందిన ధనలక్ష్మి ,దత్తాత్రేయ దంపతులకు నలుగురు పిల్లలు. వారిలో ఇంటికి చిన్నమ్మాయి త్రివేణి. నాన్న దత్తాత్రేయ పోలీసు ఉద్యోగం చేస్తూ, నలుగురు పిల్లల్ని ఉన్నత స్థాయి చదువులని చదివించారు. ఇప్పుడు ఫ్యామిలీలో అంతా ఖాకి యూనిఫాంలో ఉన్నవారే అధికం. భద్రాచలంలో వీరిని పోలీస్ కుటుంబం అని పిలిచేవారు. త్రివేణి కూడా పోలీసు ఉద్యోగాన్ని కోరుకున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వలన పోలీస్ కాలేకపోయారు. దీంతో నాన్న దత్తాత్రేయ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని కష్టాలను, కన్నీళ్లను అధిగమిస్తూ త్రివేణి ను పీజీ వరకు చదివించారు. ఈమెకి 2011వ సంవత్సరంలో పవన్ నారాయణతో వివాహమయింది. వీరికి ఇద్దరు పిల్లలు శ్రీవత్స, వృక్ష ఉన్నారు.2018 నుంచి ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మహబూబ్నగర్ లో అధ్యాపకులుగా విధులు కొనసాగిస్తున్న ఈమె 2009 నుండి 2018 వరకు పాల్వంచ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేశారు.ఈమె భర్త పవన్ నారాయణ ప్రోత్సాహంతో వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే డాక్టరేట్ సాధించి అందరి అభినందనలు అందుకుంటున్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ



విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట, టీ రేపాక గ్రామాల్లో బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీఓ రాములు నాయక్, ఇంచార్జ్ ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

- కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**విశ్వంభర, మహబూబాబాద్:** ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డీ ఆర్ డీ ఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజీ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, చిత్రపటాలకు పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను జిల్లా ఎస్పీ, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు ంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డీఆర్డీఓ మధుసుదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు, డీహెచ్ఓ మరియన్న, సీపీఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డీపీఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం

- సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్







విశ్వంభర, లోకేశ్వరం : కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి తీరని అన్యాయం చేస్తుందని, ఇలాంటి చర్యలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్ హెచ్చరించారు. బుధవారం లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్, ధర్మోర గ్రామాలను సందర్శించి రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని నెలలు గడుస్తున్న కళ్లాల్లో నుండి ధాన్యం కదలడం లేదన్నారు. రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సర్కారు చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం అన్నింట్లో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాయకులు రావుల పోశెట్టి, ఎర్రం మహేష్, ఈర్ల గణేష్,దాసరి ప్రవీణ్, తోట వినీత్, రైతులు తదితరులు ఉన్నారు.

## మాడుగుల రోడ్డులో చురుగ్గా రోడ్డు విస్తరణ పనులు



విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మండల కేంద్రంలోని మాడుగుల రోడ్డు వెడల్పు పనులు చురుగ్గా సాగుతున్నాయి. మంగళవారం రాత్రి మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ లతో కలిసి మాజీ బీసీ కమిషన్ చైర్మన్ తల్లోజు ఆచారి పనులను పరిశీలించారు. పురపాల సంఘం తీర్మానం ప్రకారం రోడ్డుకు ఇరువైపులా అటు 33 ఇటు 33 అడుగులు ఉన్న నిర్మాణాలను ప్రజలు తొలగించుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య తెలిపారు. కాంట్రాక్టర్కు పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కౌన్సిలర్ గోరెటి నరసింహ, బైకని శ్రీశైలం, విక్రం రెడ్డి, గాజుల మల్లయ్య మంచన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న డీసీసీబీ ప్రజా ప్రతినిధులు



విశ్వంభర, ఆమనగల్లు: మహబూబ్నగర్ డీసీసీబీ సేవలకు గుర్తింపుగా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, డైరెక్టర్లు భూపాల్ రావు, రంగారెడ్డి లకు తమిళనాడులోని మధురైలో అవార్డులు అందజేశారు. నాబార్డ్ వారి ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం మధురై నగరంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన డీసీసీబీ చైర్మన్లు, డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణలో భాగంగా బుధవారం శిక్షణను పూర్తి చేసుకున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు గంప వెంకటేష్ గుప్తా, భూపాల్ రావు, రంగారెడ్డి లకు జాతీయ నాబార్డు అభివృద్ధి అధికారులు భూపేందర్ సింగ్, ఉడిత్ అగర్వాల్ చేతుల మీదుగా అవార్డులు, శిక్షణకు సంబంధించిన పత్రాలను అందజేసినట్లు చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త తెలిపారు. శిక్షణకు సంబంధించిన అభిప్రాయాలను గత మూడు రోజులుగా నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించగా తమిళనాడు రాష్ట్రంలోని పుండీ, మధురై జిల్లాలకు సంబంధించి ప్రాథమిక సహకార సంఘాలు, డీసీసీబీ బ్యాంకులు ఏ విధంగా లాభాల్లో నడుస్తున్నాయి. దీనికి తీసుకోవాల్సిన ప్రణాళికలు తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా వలసల జిల్లా అయిన పాలమూరు జిల్లాలో డీసీసీబి బ్యాంకులను ఎలా లాభాల బాటలో నడిపించే విధంగా కృషి చేస్తే బాగుంటుందనే విషయాలపై జాతీయ నాబార్డు అధికారులతో చర్చించినట్లు చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మూడో రోజు శిక్షణలో భాగంగా సైబర్ క్రైమ్ ల నివారణ కోసం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలపై ఆర్బీఐ నియమ నిబంధనల ప్రకారం నెట్ బ్యాంకింగ్ సేవలు యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే లాంటి సేవలను డీసీసీబీ బ్యాంకులో అందుబాటులోకి తేవడంపై ఫీడ్ బ్యాంకింగ్ సేవలకు గుర్తింపుగా జాతీయ నాబార్డ్ అధికారులు అవార్డులు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు



విశ్వంభర, నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కమని జయప్రకాష్ పేదలకు సరఫరా చేయు పీడీఎఫ్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని నిల్వ చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం రాగా నర్సంపేట ఎస్సై రవికుమార్ బుధవారం తన సిబ్బందితో వెళ్లి తనికి చేశారు. జయప్రకాష్ ఇంట్లో నాలుగు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎస్ఐ కనుగొన్నారు. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి, అట్టి బియ్యమును స్వాధీనపరచుకొని జయప్రకాష్ పై కేసు నమోదు చేశామని తెలిపారు.నర్సంపేట పట్టణంలో ఎవరైనా పేకాట ,గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమ రవాణ వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు.

## బి.టీ.రోడ్డు పనులకు శంకుస్థాపన



విశ్వంభర, ఎల్బీనగర్: నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ జంక్షన్ నుంచి బండ్లగూడ తాజా టిఫిన్స్ వరకు నూతనంగా నిర్మించే బి.టీ.రోడ్డు పనుల శంకుస్థాపన కు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, రంగేశ్వరి,సతీశ్ యాదవ్, శిల్ప,ఆజాద్, రంజిత్, శ్రీధర్, అధికారులు డి.ఈ.కనకయ్య,ఏ.ఈ.దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ

### చేపట్టిన స్టేట్ క్లినికల్ టాస్క్ ఫోర్స్ కమిటీ



విశ్వంభర, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా స్టేట్ క్లినికల్ ఎస్టాబేస్మెంట్ యాక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ డాక్టర్ పుష్పవాణి అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని శ్రీ ధరణి హాస్పిటల్, స్టార్ హాస్పిటల్స్, కీర్తి హాస్పిటల్ లను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ రికార్డులను తనిఖీ చేశారు. దానికి సంబంధించిన జిరాక్స్ కాపీలను వాటిని పరిశీలించి నివేదికను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కి సమర్పించిన తర్వాత ఏవైనా లోపాలు ఉన్నట్లయితే దానిపై తగు చర్యలకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తామని తెలియజేశారు. ఇట్టి హాస్పిటల్ లో వివిధ శాఖల అనుమతి పత్రాలను పరిశీలించారు. వారు అందిస్తున్న చికిత్స సేవలను వారు వసూలు చేస్తున్న ఫీజులను వాటికి సంబంధించిన బిల్స్, కే సీట్లను పరిశీలించి వారు హాస్పటల్లో ప్రదర్శించిన ధరల పట్టికలతో పోల్చి చూశారు. ఆ హాస్పిటల్లో ఫైర్ సేఫ్టీ విధానాల్ని బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్, హాస్పిటల్లో పనిచేయుచున్న సిబ్బంది వివరములు వారి యొక్క సర్టిఫికెట్లు పరిశీలించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ జి గాయత్రీ దేవి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శ్రీ ప్రసాద్, మాస్ మీడియా ఆఫీసర్ వి రవి, సీనియర్ అసిస్టెంట్, స్టేట్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ టాస్క్ ఫోర్ కమిటీ మెంబర్స్ సునీల్ రాజ్ సిహెచ్ఓ, రమా దేవి డిఎస్ఓ ,అనిల్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీతో మర్యాద పూర్వక భేటీ



విశ్వంభర, ఎల్బీనగర్: హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన బుద్ధ సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు లు బుదవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నియామకానికి సహకరించినందుకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ గౌడ్, రమేష్ నాయక్, గాడిపర్తి నరసయ్య, ఉప్పలపాటి బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు



విశ్వంభర, తంగలపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లి మండలం నేరెళ్ళ గ్రామానికి చెందిన తాడ్ర శ్రీనివాస రావు తోటలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో సాగు లో మెలుకువలు, సస్యరక్షణ చర్యలు, నీటి యాజమాన్యం , 2022-23 సంవత్సరంలో వేసిన రైతులకు 2025 నాటికి దిగుబడి వస్తుందని ఈ తోట సాగు చేస్తున్న నాటి నుండి 30వ నెల వరకు పూత తొలగించాలని తెలిపారు. రైతులందరూ సమయానికి ఎరువులు వాడాలని, తోటలను కలుపు లేకుండా ఆరోగ్యంగా కాపాడుకోవాలని, ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర 19,144 రూపాయలు ఉందని, ఆయిల్ పామ్ టెక్నికల్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కేఆర్ లత,హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్, అగ్రికల్చర్ ఆఫీసర్ సంజీవ్, ఏఈఓ మౌనిక,జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయిరెడ్డి, ఆఫీసర్ హరీష్, రైతులు పాల్గొన్నారు. కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేయాలనుకుంటున్న రైతులు ఈ క్రింది నంబర్స్ ప్రేమ్ సాయి రెడ్డి - 9154864927 హరీష్ - 7396667181 నీ సంప్రదించాలని తెలిపారు.

## ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్

- పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్‌నెస్ చాలా కీలకం
- జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న హోమ్ గార్డ్ కు వీక్లీ పెరేడ్
- హోమ్ గార్డ్ సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్.పి రూపేష్



విశ్వంభర, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న హోమ్ గార్డ్స్ కు దర్బార్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్ పి రూపేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమ్ గార్డ్స్ కు పరేడ్ నిర్వహించి, డ్రిల్ చెక్ చేసి రోజు వ్యాయామం ఆరోగ్యానికి శ్రేయస్కరమని, సిబ్బంది, అధికారులు ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. శారీరకంగా శక్తి సామర్థ్యాలతో ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా ధైర్యంగా నిర్వహించగలమని, ప్రతి రోజు వ్యాయామం చేస్తూ శారీరకంగా ఫిట్ గా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ వ్యక్తిగత లేదా డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా జిల్లా పోలీసుశాఖ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అర్హతలున్న సిబ్బంది ముందుకు రావాలని, వారి అర్హత, ప్రతిభ ఆధారంగా డ్యూటీలను వినిపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పీ ఎ.సంజీవ రావ్, ఆర్మ్డ్ రిజర్వ్ డి.యస్.పి నరేందర్, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, ఆర్.ఎస్ఐ లు ఉన్నారు.

## మహాత్మా గాంధీ లా కాలేజ్ చైర్మన్ జన్మదిన వేడుకలు



విశ్వంభర, ఎల్బీనగర్: మహాత్మా గాంధీ లా కాలేజ్ చైర్మన్ గంగుల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,పున్న గణేష్ నేత, సామిడి గోపాల్ రెడ్డి,కాకి ఈశ్వర్ ముదిరాజ్ గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఖిల్ల మైసమ్మ ఆలయ చైర్మన్ సురేష్ కుమార్,తలటి రమేష్ నేత,రాజు నాయక్ ,లింగస్వామి గౌడ్,భూపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,సైదులు, కళ్యాణ్ యాదవ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్న ఇంటర్ విద్యార్థులు



విశ్వంభర, మాడుగుల: మాడుగుల మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన గడుసు సాయిబాబు పెళ్లి వేడుకల్లో ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ 2007-09 సంవత్సరానికి చెందిన విద్యా అభ్యసించిన ఇంటర్ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు అప్సర్, యాదగిరి, శ్రీశైలం, శ్రీకాంత్, తిరుపతయ్య గౌడ్, జైపాల్ నాయక్, కొండల్ యాదవ్, దేవేందర్, కృష్ణయ్య, శ్రీశైలం, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర V3 NEWS

## అంధుల అనాథాశ్రమానికి వివేకానంద హైస్కూల్ విద్యార్థుల విరాళం



విశ్వంభర, రామన్నపేట: ఐ.టి.ఆర్.ఆర్.ఓ.డి.డి సంస్థ హైదరాబాద్ వారు సోచ్ ఫౌండేషన్ ద్వారా అంధుల అనాధలకు వివిధ వృత్తి విద్యా కోర్సులు అందిస్తూ, ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారు నిర్మించే అంధుల అనాధ ఆశ్రమానికి విరాళంగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు 1,08,671 రూపాయలు సంస్థకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ తిరుగుడు మల్లికార్జున్ ను సంస్థ సభ్యులు అభినందించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థులు తమ సేవాభావాన్ని చాటినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18న శివ మారుతి గీతా మందిరం రాజగోపుర నిర్మాణ పూజా కార్యక్రమం



విశ్వంభర, షాద్ నగర్: షాద్ నగర్ పట్టణంలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన శివ మారుతి గీతా అయ్యప్ప మందిరం రాజగోపుర నిర్మాణానికి ఈ నెల 18 సోమవారం పూజా కార్యక్రమాలు జరగను న్నాయి. రాజ గోపుర నిర్మాణ పూజా కార్యక్రమం సందర్భాన్ని పురస్కరించుకుని దేవాలయ కమిటీ షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పూజా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, దేవాలయ అర్చకులు రవి శర్మ ఉన్నారు. నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, శాసనసభ్యులు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నందుకు దేవాలయ కమిటీని అభినందించారు.

## ఎండు గంజాయి పట్టివేత.. నలుగురి అరెస్ట్



విశ్వంభర, పటాన్ చేరు: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు పట్టణ పరిధి లో ఎక్సైజ్ సంగారెడ్డి సూపరిన్‌డెంట్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు గంజాయి విక్రయిస్తున్నరనే సమాచారంతో ఘనపూర్, పటాన్ చేరులలో గల వాల్యూ జోన్ ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నలుగురు వ్యక్తుల నుండి 6 కేజీల ఎండు గంజాయి, ఒక బైకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని విక్రయిస్తున్న నలుగురు నిందితులలో ముగ్గురు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారు లచ్చ (27), సునం(33) పూనమ్(33) బీహార్ కు చెందిన హబీబ్ (28) గా గుర్తించారు. పటాన్ చేరు ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చారి, నాగేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



విశ్వంభర, మేడిపల్లి: పీడీఎస్ రైస్ ను అక్రమంగా సార ఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులైన ధీరావత్ శీను, బానోత్ మంజుల, లౌద్య బాలమ్మలు స్థానికంగా ఉండే పిజ్జాది గూడా నుండి రెండు మోటార్ సైకిల్ మీద 4 1/2 క్వింటాల్ రేషన్ బియ్యాన్ని బుధవారం తరలిస్తుండగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీసులు పట్టుకొని రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి వారిపై బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు బుక్ చేసి రిమాండ్ కు తరలించారు.

## ఎంట్రీ ఫీజు వసూలుకు బహిరంగ వేలం

విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం గ్రామ పంచాయితి నందు పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానమాచరించి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలలో భాగంగా ఈ ప్రాంతానికి విచ్చేయు వాహనములకు ఎంట్రి/ పార్కింగ్ ఫీజు వసూలు చేయుటకు తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018, సెక్షన్ 107, 108 ల క్రింద జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము గ్రామ పంచాయితికి ఎంట్రి/ పార్కింగ్ ఫీజు వసూలు చేయు అధికారం కల్పించబడినది అని గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు నిమిత్తము బహిరంగ వేలం పాట తేది 14 నవంబర్ 2024 గురువారం రోజున ఉదయం 11-30 గంటలకు గ్రామ పంచాయితి కార్యాలయం కాళేశ్వరము నందు బహిరంగ వేలము నిర్వహించబడును అని ఆయన తెలిపారు. కావున ఆసక్తి గల వారు నియమ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా సూచించారు.

# ఐఎన్టీయూసీ నూతన గ్రామ శాఖ ఎన్నిక



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం లో ఐఎన్టీయూసీ నూతన గ్రామా శాఖ అధ్యక్షుడి గా ఈదులకంటి జంగయ్య నీ నియమిస్తూ ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యాక్షులు కారంటోతు ప్రజ్ఞా నాయక్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు డౌల గణేష్ లు నియమకపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఐఎన్టీయూసీ గ్రామ కమిటీలు వేసి కార్మిక వర్గాలకు ఎల్లవేళలా అండగ వుంటామని, దేశం లోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగిన యూనియన్ ఐఎన్టీయూసీ ఒక్కటేనని. ప్రస్తుతము రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది కాబట్టీ కార్మికులకు కర్షకులకు ఇంకా వారికి ఉపయోగకరంగా కార్మికులకు న్యాయం చేయవచ్చని వారు అన్నారు. మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో మండలం లో ఐఎన్టీయూసీ నీ ఇంకా ముందుకు తీసుకొని పోతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ కురిమిద్ద గోపాల్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు డౌల గణేష్, రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పులమోని శంకర్,ఉపాధ్యాక్షులు సుక్క శ్రీను,నారాయణపురం ఐఎన్టీయూసీ గ్రామశాఖ అధ్యక్షులు దుర్గం గాలయ్య, పుట్టపాక ఐఎన్టీయూసీ గ్రామశాఖ అధ్యక్షులు నడికుడి లింగయ్య, గుడిమల్కాపూర్ ఐఎన్టీయూసీ అధ్యాక్షులు ఎస్కే పాషా, కోతులాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పొట్ట వెంకటేష్, కూరిమిద్ద సుదాకర్,డౌల ఎల్లయ్య తధితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక తరహాలో హైదరాబాద్‌లో ఫిష్ స్టాల్స్

- చైర్మన్ మెట్టు సాయి కుమార్



విశ్వంభర, హైదరాబాద్: కర్ణాటక ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల నారాయణ రావునను బెంగళూరు లో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయినా ఫిష్ స్టాల్స్ ఆయనతో కలిసి పరిశీలించారు. ఫిష్ స్టాల్స్ నిర్మాణం కోసం మత్స్య శాఖ ఇచ్చే రాయితిల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు . అలాగే మత్స్యకారులకు లబ్ది చేకూర్చే ప్రతి విధానాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు సాయి మాట్లాడుతూ మత్స్య కారులకు లబ్ది చేకూర్చే ప్రతి విధానాన్ని రాష్ట్రము లో అమలు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ లోను నూతన ఫిష్ స్టాల్స్ కోసం ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# కొడుకు ఉద్యోగం.. తల్లి విధులు

- మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్‌గా మహిళ విధులు
- విద్యుత్ శాఖ లో మరో ఉపాధి



విశ్వంభర, నాగారం: నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ వ్యవహార శైలి అంతా నా ఇష్టం అన్నట్టుగా సాగుతుంది. కాంట్రాక్టు పద్ధతిలో నైట్ వాచ్మెన్ ఉద్యోగం పొందిన అతను ఉద్యోగానికి తనకు బదులుగా తన తల్లిని విధుల్లోకి పంపిస్తున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై స్థానికులు ఆరా తీయగా అతడు తుంగతుర్తి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్ కింద హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిసినట్టుగా మండల ప్రజలు వాపోతున్నారు. అయినప్పటికీ ఆదర్శ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగానికి నియామకమైన వ్యక్తి మాత్రమే విధులు నిర్వహించాలని ఇట్టి నిబంధనలను తుంగలో తొక్కి ఆదర్శ పాఠశాల నైట్ వాచ్ మెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తన తల్లిని విధుల్లోకి పంపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొన్ని నెలల పాటు నైట్ వాచ్ మెన్ విధులకు రాకపోవడంతో పాఠశాలలో కంప్యూటర్ల చోరీ జరిగిందని తెలిపారు. కంప్యూటర్ల చోరీ జరిగిన నాటినుండి పలువురు స్థానికులు పాఠశాల యాజమాన్యం ను నిలదియగా వారి వత్తిడి తో తన తల్లిని రాత్రి సమయంలో విధులకు పంపుతున్నారని చెప్పుకుంటున్నారు. ఆదర్శ పాఠశాలకు మహిళ నైట్ వాచ్ మెన్ గా విధులు నిర్వహించడం ఏమిటని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే దానికి నైతిక బాధ్యత ఎవరు వహించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తనకు అర్హత లేకున్నా ఆధార్ కార్డు లో పుట్టిన తేదీ మార్పు చేసి ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వం నుండి జీతం పొందుతున్న నైట్ వాచ్ మెన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీని ద్వారా మండలంలో ఒక నిరుద్యోగి కి ఉపాధి లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విధులకు హాజరు కాకుండా వేతనాలు పొందుతున్నప్పటికీ ఉన్నత అధికారులు గుర్తించకపోవడం అధికార యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించకపోతే ఆదర్శ పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తామని మండల ప్రజలు హెచ్చరించారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- ఫోర్త్ సిటీ భూ బాధితులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలి
- అందెల శ్రీరాములు



విశ్వంభర, మహేశ్వరం: కందుకూరు మండలం ఫోర్త్ సిటీ ఏర్పాటలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. అలాగే అగర్మియ గూడ, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర నుండి ఫోర్త్ సిటీ వరకు 300 ఫీట్ల రోడ్డు కోసం వారి భూములను ప్రభుత్వం తీసుకుంటుందని దాని విలువ ఎకరాకు 5 నుండి 6 కోట్ల వరకు పలుకుతుందని కానీ ప్రభుత్వం మాత్రం 19 లక్షలు చెల్లిస్తామని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వారు అడిగిన విధంగా పరిహారం చెల్లించాకే తదుపరి పనులు చేపట్టాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ భూ బాధితులకు ఎందుకు అండగా నిలపడలేదని, ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసం మొసలి కన్నీరు కారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ పేరుతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి సేకరించినటువంటి 15 వేల ఎకరాలలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందని రైతులకు, నియోజకవర్గ ప్రజలకు స్పష్టం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

## సరస్వతి అమ్మవారికి మకర తోరణం

విశ్వంభర, షాద్ నగర్: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందాల ద్వారా సేకరించిన మొత్తంలో ఖర్చులు పోను మిగిలిన రూపాయలతో సరస్వతి అమ్మవారికి వెండి మకర తోరణం చేయాలని నిర్ణయించి మూడున్నర కిలోల వెండిని శిల్పి శివాచారికి ఇవ్వడం జరిగిందని షాద్ నగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం కమిటీ తెలిపింది.



## సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



విశ్వంభర, డిండి: డిండి మండల పరిధిలోని సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్ తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను రిజర్వాయర్ కు సంబంధించిన పనుల వివరాలు ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ విమర్శించారు. కనీసం ప్రాజెక్టుకు నీటివాటా సాధించలేకపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ దేవేందర్ రావు,ముఖ్య నాయకులు యాదగిరి రావు,గోవర్ధన్ రావు,హన్మంతు రెడ్డి,వెంకట్ రెడ్డి, జంగయ్య, లింగమయ్య,శ్రీను, బాధ్య, రాజు,లక్ష్మన్,గోపాల్,వెంకటయ్య, వెంకటయ్య, లక్పతి నాయక్,రేఖీయ్య నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, గడ్డమీది సాయి, ఇరిగేషన్ ఈ ఈ శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా సమగ్ర కుటుంబ సర్వే



**విశ్వంభర, మహేశ్వరం:** ఈనెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా ఏడాది పాలన పూర్తి కావొస్తున్నందున విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 వేల ఉద్యోగాల భర్తీ, రూ.18వేల కోట్ల రైతు రుణాలు మాఫీ, ఆడపడుచులకు రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని కే ఎల్ ఆర్ తెలిపారు.డిసెంబర్ 9న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ 26 రోజుల పాటు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ శ్రేణులకు కి చ్చె న్న గా ర ి సూచించారు. ఆరు గ్యారెంటీలతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, పౌర సరఫరాలు, విద్య వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని లక్ష్మారెడ్డి అన్నారు.కులగణన సమగ్ర సర్వేతో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుందని కేఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని కే ఎల్ ఆర్ గుర్తు చేశారు.

## మండలాన్ని సాధించడమే మా ధ్యేయం



విశ్వంభర, తలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టిఇపలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలంటూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష 153వ రోజుకు చేరింది. ఉద్యమాన్ని ఉధృత చేస్తూ మండల సాధించుకుంటామని జేఏసీ ఛైర్మన్ మోకురాల అశోక్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు గట్టి ఇప్పలపల్లి ఉన్నాయని ఆయన మండలం ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టు ఇప్పలపల్లిలో గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్ చేయడం జరిగింది. చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 153 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మోకురాల అశోక్ గౌడ్ నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకే రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీక్షలో వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన పోలె ఎల్లయ్య, తోట నారాయ్య, శేష నాయక్, రాజు నాయక్, యాదగిరి, కాటికె సురేష్, కోల వెంకటయ్య, గోవింద్ రత్నయ్య, నక్క అంజయ్య, బీజేపీ నక్క మోహన్, రామచంద్రయ్య, రామస్వామి, మంగలి అంజయ్య, కుమ్మరి సురేష్ రాజశేఖర్, మోకురాల ఆంజనేయులు గౌడ్ వివిధ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



విశ్వంభర, తంగళ్ళపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నరసింగం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి నుండి బుధవారం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తోని గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల భూపతి,మోర లక్ష్మీ రాజం,సుద్దాల కరుణాకర్, మచ్చ శ్రీనివాస్, పయ్యావుల శ్రీకాంత్, ఫిషర్ కమిటీ నాయకులు ప్రశాంత్,యూత్ నాయకులు యోగి,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కమిషనర్‌ను కలిసిన కడ్తల్ యువజన నాయకులు



విశ్వంభర, ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.దేశంలో ఎక్కడ చేయని విధంగా మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కుల గణన తెలంగాణ ప్రభుత్వం చేయడం జరుగుతుంది. ఈ కుల గణనలో స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ లతో పాటు ఎదైతే విద్యలో అమలు చేస్తున్న బీసీ (ఏబీసీడీ) వర్గీకరణ స్థానిక సంస్థలలో అమలు చేసే విధంగా చూడాలని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసని వెంకటేశ్వరరావు ని కల్వకుర్తి డెడికెటెడ్ కమిషన్ ను కడ్తల్ యువజన నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ వర్గీకరణకై డెడికేటెడ్ కమిషన్ ను కలిసిన వారిలో యువజన నాయకులు బోసు రవి, కల్యాణ్ కార్ భానుకిరణ్, తదితరులు ఉన్నారు.

## మానవ సేవే మాధవ సేవ



విశ్వంభర, హనుమకొండ: నారాయణ సేవ అంటే ఆకలితో అలమటించేవారికి భక్తితో, వినయంతో అన్నం పెట్టడం, చలితో బాధపడేవారికి బట్టలు, చద్దర్లు ఇవ్వడం, ఎండవేడికి తట్టుకోలేనివారికి, చెప్పులు-గొడుగులు ఇవ్వడం, నీటితో దాహం తీర్చడం. అలాంటివారిని గుర్తించి వారిచెంతకు వెళ్లి సేవలు చేయడం భగవత్సేవగా భావించి బుధవారం కార్తీక మాసం ద్వాదశి శుభదినం హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితి నారాయణ సేవా కార్యక్రమం నిర్వహించింది. సేవా సమితి ధర్మకర్తలు చిదర అంజనీ దేవి, పడిదల అనిత ఆర్థిక సహకారంతో ఈరోజు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రదేశాల్లో నారాయణులను గుర్తించి ఆకలిని తీర్చడం, చలిని తట్టుకునే చద్దర్ల పంపిణీతో అత్యవసర సేవలందించడం జరిగింది. నేటి నారాయణ సేవలో సేవా సమితి సభ్యులు కేవీ రావు, గోరంటల స్వరూప, బోయినపల్లి పార్వతి, లక్ష్మీ రావు, చిర్ర సరోజన, ఆటో రమేష్ పాల్గొనడం అభినందనీయమని, ఇతరత్రా ప్రదేశాల్లో కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో "నారాయణ సేవ" అత్యుత్తమ సేవలను కొనసాగిస్తామని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

## వాసవీ శ్రీ నిలయంలో కాళోజీ వర్ధంతి

నివాళులు అర్పించిన మాభూమి సభ్యులు



విశ్వంభర, ఎల్ బీ నగర్: 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించిన కాళోజీ నారాయణరావు వర్ధంతిని ఎల్ బీ నగర్ లోని వాసవీ శ్రీ నిలయంలో మాభూమి సాహితీ సాస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో వారి ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదిగా జీవితాంతం ప్రజలకోసం జీవించి మరణానంతరం కూడా ప్రజల ఉపయోగార్థమే తన దేహాన్ని వైద్య కళాశాలకు అంకితం ఇవ్వడాన్ని మన మంతా ఆదర్శంగా తీసుకుని అవయవ దానం గాని, శరీర దానం కానీ చేయాలనీ వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాభూమి కార్యవర్గ సభ్యులు నరసింహ ప్రసాద్, ఉదయ్ శంకర్,యానాల నాగిరెడ్డి,రఘునందన్, శరణ్య,పద్మలత, విజయకుమార్,పవన్ కుమార్ రెడ్డి, శంకర్, అలివేలు మంగ,ఉమాదేవి,యాదగిరి, శంకర్, ఘంటా సుబ్రహ్మణ్యం, చంద్రకళ పాల్గొన్నారు.

# అలాంటివారికి అదోక అలవాటు: బ్యాగ్ వివాదంపై ఠాక్రేకు బీజేపీ కౌంటర్

ముంబయి: మహారాష్ట్రలో ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నాయి. ప్రతిపక్ష నేతలకు సంబంధించిన బ్యాగులు, ఇళ్లలోనే తనిఖీలు నిర్వహిస్తారని ఉద్ధవ్ ఠాక్రే ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా బీజేపీ కౌంటర్ ఇచ్చింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ బ్యాగ్‌లను భద్రతా సిబ్బంది తనిఖీ చేసిన దృశ్యాలను షేర్ చేసి, ఠాక్రే విమర్శలను తోసిపుచ్చింది.నవంబర్ 5న కొల్హాపూర్, నవంబర్ 7న యవత్మాల్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఫడణవీస్ బ్యాగ్‌లను భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. "ఆ తనిఖీ గురించి ఫడణవీస్ ఎలాంటి విమర్శలు చేయలేదు. రాజ్యాంగ ప్రతిని వెంట తీసుకెళ్లి ప్రదర్శించడం కాదు.. రాజ్యాంగపరమైన నిబంధనలనూ అనుసరించాలి. ప్రతి ఒక్కరు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని కోరుతున్నాం. కొందరికి ప్రతిదానిని సమస్యగా చిత్రీకరించడం, బహిరంగంగా చెప్పడం అలవాటు" అని బీజేపీ మండిపడింది.అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం యవత్మాల్‌కు వచ్చినప్పుడు ఎన్నికల అధికారులు తన బ్యాగ్‌ని తనిఖీ చేశారని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సోమవారం పేర్కొన్నారు. తమ పార్టీ నేతల ఇళ్లు, బ్యాగ్‌లు, హోటళ్లు, హెలికాప్టర్లను మాత్రమే ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేస్తున్నారని.. అధికార కూటమికి చెందిన ప్రముఖ నాయకుల విషయంలో ఈ నిబంధనలు పాటించట్లేదని ఆరోపించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా తదితర నేతల హెలికాప్టర్లు ఎప్పుడైనా తనిఖీ చేశారా? అని ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించారు. ఈ విమర్శలపై కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించిన సంగతి తెలిసిందే. దేశంలోని అగ్ర రాజకీయ నేతలకు సంబంధించిన హెలికాప్టర్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల మేరకే ఠాక్రే బ్యాగును పరిశీలించామన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ బిహార్‌లో కొందరు నేతలు ఇదే విధమైన ఆరోపణలు చేశారని.. ఆ సమయంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు సంబంధించిన విమానాలు, హెలికాప్టర్లనూ తనిఖీ చేశామని ఎన్నికల అధికారులు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో




ఎటువంటి పక్షపాతం లేకుండా అన్ని పార్టీల నేతల హెలికాప్టర్లను తనిఖీ చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

# దిల్లీలో క్షీణించిన గాలి నాణ్యత..
## 400 దాటిన ఏక్యూఐ



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీని కాలుష్యపు పొగ కమ్మేసింది. గాలి నాణ్యత సూచీ 400 దాటడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దిల్లీతో పాటు నోయిడా, గాజియాబాద్, గురుగ్రామ్, ఫరీదాబాద్‌లో తీవ్రమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. దిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 మార్క్‌ను అధిగమించి 'తీవ్రమైన కేటగిరి'లోకి చేరింది. నోయిడా, గురుగ్రామ్, గాజియాబాద్‌లలో గాలి నాణ్యత 188 గా ఉంది. దీంతో హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాల్లో నీటిని జల్లులుగా చిలకరించడంతో పాటు నిర్మాణ, కూల్చివేత ప్రదేశాలలో ధూళి నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బిహార్‌లోని మూడు నగరాలతో పాటు హరియాణాలోని రెండు నగరాలు, చండీగఢ్ ప్రాంతాలు దేశంలోని టాప్ 10 కాలుష్య ప్రదేశాలుగా గుర్తించారు.ఇదిలా ఉండగా.. పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఐక్యరాజ్యసమితి చిల్డ్రన్ ఫండ్ (యూఎన్‌ఐసీఈఎఫ్) పేర్కొంది. ఈ నేపథ్యంలో పలు హెచ్చరికలు సైతం జారీ చేసింది.దట్టమైన పొగమంచు కమ్మేయడంతో దిల్లీ, అమృత్‌సర్ నుంచి పలు ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచాయి. మంగళవారం అర్ధరాత్రి పంజాబ్ నుంచి దిల్లీకి వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని రద్దు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బుధవారం సైతం పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలిపారు.

# ఎర్రసముద్రంలో అమెరికా యుద్ధ నౌకలపై హౌతీల దాడులు



**వాషింగ్టన్:** ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ మరోసారి దాడులకు తెగబడ్డారు. అగ్రరాజ్యం అమెరికాకు చెందిన రెండు యుద్ధ నౌకల పై తాజాగా దాడి చేశారు. ఈ విషయాన్ని పెంటగాన్ తాజాగా వెల్లడించింది. బాబ్ అల్ మందాబ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న తమ యుద్ధ నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు దాడులు చేసినట్లు తెలిపింది. డ్రోన్లు, క్షిపణుల తో ఈ దాడులకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ దాడులను నౌకలోని తమ సిబ్బంది తిప్పి కొట్టినట్లు తెలిపింది. 'కనీసం ఎనిమిది వన్-వే అటాక్ అన్‌క్రూడ్ ఏరియల్ సిస్టమ్స్, ఐదు యాంటీ - షిప్ బాలిస్టిక్ క్షిపణులు, మూడు యాంటీ షిప్ క్రూయిజ్ క్షిపణులతో దాడి చేశారు. అప్రమత్తమైన యుద్ధ నౌకల్లోని సిబ్బంది హౌతీల దాడులను విజయవంతంగా తిప్పి కొట్టారు. ఈ దాడిల్లో నౌకలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అందులోని సిబ్బందికి కూడాఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు' అని పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ తెలిపారు. కాగా, 2023 నవంబర్‌లో ఎర్ర సముద్రం, ఏడెన్ గల్ఫ్‌లో వాణిజ్య నౌకలే లక్ష్యంగా హౌతీలు దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే.

# త్వరలో హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య : ప్రధాని మోదీ

**లఖ్‌నవూ:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్ కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు.బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం న్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని..



కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వయనాడ్ ప్రజలు ఓ ఛాన్స్ ఇస్తారని భావిస్తున్నా: ప్రియాంకా గాంధీ



**వయనాడ్:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలో ప్రజలు తనకు ఓ అవకాశం ఇస్తారని ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. వారు తనపై చూపించిన ప్రేమను తిరిగి ఇవ్వాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కేరళలోని వక్ఫ్ చట్టం, కొండ చరియలు విరిగిపడిన వయనాడ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సహాయం అందకపోవడం వంటి విషయాల గురించి విలేకరులు ప్రశ్నించగా.. ఇవాళ ఎలాంటి వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదల్చుకోలేదంటూ ఆమె సమాధానమిచ్చారు.వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీవిజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ నియోజకవర్గంతోపాటు యూపీలోని రాయ్‌బరేలీలోనూ రాహుల్ గెలుపొందడంతో వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానం నుంచి బరిలోకి దిగిన ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ప్రియాంక వయనాడ్‌లో పార్టీ తరఫున విస్తృత ప్రచారం నిర్వహించి.. కీలకపాత్ర పోషించారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నేడు జరుగుతుండగా.. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# తల్లికి సరిగా వైద్యం చేయలేదని.. వైద్యుడిని ఏడుసార్లు కత్తితో పొడిచిన యువకుడు

చెన్నై: తన తల్లికి సరిగా వైద్యం అందించలేదన్న కోపంతో ఓ యువకుడు వైద్యుడిపై దాడికి పాల్పడ్డాడు. పలుమార్లు పొడిచి, తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటన తమిళనాడు రాజధాని చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..ఆంకాలజీ విభాగంలో పనిచేస్తోన్న బాలాజీ జగన్నాథన్ అనే వైద్యుడిపై ఈ దాడి జరిగింది. బుధవారం ఉదయం నిందితుడు పేషంట్‌లా వచ్చి, డాక్టర్‌ను కత్తితో పొడిచి పారిపోయేందుకు యత్నించాడు. మిగతా వైద్య సిబ్బంది అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నిందితుడి తల్లి ఈ ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్స తీసుకుంది. పరిస్థితి మెరుగు పడకపోవడంతో చికిత్స అందించిన వైద్యుడు బాలాజీ జగన్నాథన్‌పై ఆమె కుమారుడు కక్ష పెంచుకుని ఈ ఘటనకు పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన వైద్యుడి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి డైరెక్టర్ వెల్లడించారు. ఈ దాడిని వైద్యులు తీవ్రంగా ఖండించారు. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ఆయన.. విచారణకు ఆదేశించారు. సమయంతో నిమిత్తం లేకుండా సేవలు అందిస్తోన్న వైద్యుల కృషి ఎనలేనిదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ దాడితో వైద్యుల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. కొద్దినెలల క్రితం ఆర్జీకర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

# పెళ్లి బస్సు నదిలో పడి 14 మంది మృతి.. ప్రాణాలతో బయటపడ్డ వధువు



పొరుగుదేశం పాకిస్థాన్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెళ్లి బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, వధువు మాత్రం ప్రాణాలతో బయటపడింది.గిల్గిట్-బాల్టిస్తాన్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 25 మందితో వెళ్తున్న బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి నదిలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 14 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 10 మంది కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో వధువు ఒక్కటే ప్రాణాలతో బయటపడినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె గిల్గిట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా అధికారులు భావిస్తున్నారు.

# చైనాలో కారు బీభత్సం.. 35 మంది మృతి, 45 మందికి గాయాలు



**బీజింగ్:** చైనాలో ఓ ఆగంతకుడు తన కారుతో బీభత్సం సృష్టించాడు. దక్షిణ చైనాలోని హుహయిలో స్టేడియం వద్ద కారుతో జనం మీదకు దూసుకెళ్లాడు. ఆ అటాక్‌లో 35 మంది ప్రాణాలు కోల్పోయారు. 45 మంది గాయపడ్డారు. స్టేడియం వద్ద స్పోర్ట్స్ ట్రాక్‌పై కసరత్తులు చేస్తున్న జనంపై కారును తీసుకెళ్లినట్లు పోలీసులు చెబుతున్నారు. గాయపడ్డవారిలో వృద్ధులు, చిన్నారులు ఉన్నారు. కారును డ్రైవ్ చేసిన 62 ఏళ్ల వ్యక్తిని మిస్టర్ ఫాన్‌గా గుర్తించారు. ఇటీవల విడాకులు తీసుకున్న అతను.. అసంతృప్తితో ఈ అఘయిత్యానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. జుహయి స్పోర్ట్స్ సెంటర్ నుంచి పారిపోతున్న ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. గాయాలు కావడంతో అతను కోమాలోకి వెళ్లినట్లు పోలీసులు చెప్పారు. నిందితుడు కఠినమైన శిక్షను వేస్తామని అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తెలిపారు. గాయపడ్డవారికి పూర్తి స్థాయిలో చికిత్స అందిస్తామన్నారు.

# ట్రంప్ రాకకు ముందే న్యాయమూర్తులను నియమిస్తున్న డెమోక్రట్లు..!

వాషింగ్టన్: అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ మరి కొన్ని రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌లోని సెనెట్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. డెమోక్రట్లు ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలను చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి.వచ్చే ఏడాది జనవరి 20న డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ అమెరికా డిస్ట్రిక్ కోర్టు జడ్జిగా పెర్రీని నియమించారు. దీంతో పాటు సెనెట్ ఆమోదం కోసం మరో 31 మంది ఎదురుచూస్తున్నారు. అధ్యక్షుడు నామినేట్ చేసిన న్యాయమూర్తులకు సెనెట్ నుంచి ఆమోదం లభిస్తే.. వారిని ఆ పదవి నుంచి తొలగించడం వీలుకాదు. ఇది అమెరికా రాజ్యాంగం సెనెట్‌కు కల్పించిన అధికారం. దీనిని ఉపయోగించుకునే డెమోక్రట్లు తమ పదవినివీడేలోగా ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలు చేపడుతున్నారు. ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో 234 నియామకాలు చేశారు. జో బైడెన్ అధ్యక్ష పదవి ప్రారంభమైనప్పటి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కేతంజీ బ్రౌన్ జాక్సన్‌తో సహా 213 మంది జ్యూడిషియల్ నామినీలను నియమించినట్లు సెనెట్ ధ్రువీకరించింది. ఇందులో మూడింట రెండో వంతు మహిళా న్యాయమూర్తులున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే మిగిలిన నామినీల నియామకాలను సైతం వేగంగా పూర్తి చేస్తున్నట్లు



తెలుస్తోంది.బైడెన్ నామినీలను నియమించడాన్ని డొనాల్డ్ ట్రంప్, ఆయన మద్దతుదారులు ఎలాన్ మస్క్ తప్పుబట్టారు. దాన్ని వెంటనే నిలిపివేయాలని సెనెట్‌కు పిలుపునిచ్చారు. తాము నియమించుకున్న న్యాయమూర్తులతో డెమోక్రట్లు ముందుకుసాగాలని చూస్తున్నారని ట్రంప్ విమర్శించారు.

# ఖమేనీ పాలన ఇరాన్ ప్రజలనే ఎక్కువ భయపెడుతోంది: నెతన్యాహు

**జయాసలెం:** ఇరాన్- ఇజ్రాయెల మధ్య ఉద్రిక్తతల నపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు టెహ్రాన్ ప్రజలను ఉద్దేశిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ పాలనపై విరుచుకుపడ్డారు. ఆయన పాలన ఇజ్రాయెల్ కంటే అక్కడి ప్రజలనే ఎక్కువ భయపెడుతోందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. 'కొన్ని వారాల క్రితమే ఇరాన్ ప్రజలనుద్దేశించి ప్రసంగించాను. అనంతరం అక్కడి నుంచి మా దేశానికి అనేక మంది తరలివచ్చారు. ఇటీవల మాపై జరిపిన బాలిస్టిక్ క్షిపణి దాడులకు దాదాపు 2.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. మరిన్ని డాలర్లు ప్రజల నుంచి దోచుకునేందుకు చూస్తున్నారు. ఆ దాడి మాకు స్వల్ప నష్టాన్ని మాత్రమే కలిగించింది. ఆ మొత్తాన్ని అక్కడి ప్రజల విద్య, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ వంటి వాటికి ఖర్చు చేసి ఉంటే వారి జీవితాలు రూపాంతరం చెందుతాయి. కానీ, ఖమేనీ తన క్రూరత్వాన్ని బయట పెట్టారు. ఇరాన్ భవిష్యత్తు గురించి కాకుండా ఇజ్రాయెల్ నాశనం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు.ఇరాన్ మరోసారి మాపై దాడి చేస్తే భారీ ఆర్థిక నష్టాన్ని చూడాల్సి వస్తుంది. మేము ఆ దిశగా ప్రయత్నాలు చేస్తాం. పిల్లల భవిష్యత్తు గురించి ప్రజలు ఆలోచించాలి. మీకు అధునాతన ఆస్పత్రులు, పిల్లలకు ఉత్తమమైన విద్య, స్వచ్ఛమైన నీరు అందిస్తాం. మీకు ఈ యుద్ధం వద్దని నాకు తెలుసు. నాకూ ఈ యుద్ధం వద్దు. మీ ఆశలు కోల్పోవద్దు. ఇజ్రాయెల్‌తో పాటు ప్రపంచంలోని అనేక మంది మీతో ఉన్నారు. ఏదోరోజు ఇరుదేశాల ప్రజలు కలిసి శాంతిని నిర్మిస్తారని మేము నమ్ముతున్నాం' అని నెతన్యాహు పేర్కొన్నారు.ఇటీవల ఇరాన్ ప్రజలనుద్దేశిస్తూ నెతన్యాహు మాట్లాడుతూ..



అక్కడి ప్రజలకు తమ దేశం తోడుగా నిలుస్తుందని హామి ఇచ్చారు. ఆ దేశ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు చేశారు

# ప్రధాని మోదీ పాదాలకు నమస్కరించేందుకు నీతీశ్ యత్నం

ప్రధాని మోదీ పాల్గొన్న ఓ సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ (73) ప్రధాని పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆయన్ను నిలువరించేందుకు ప్రధాని మోదీ (74) ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధిం చిన వీడియో వైరల్‌గా మారింది. బిహార్‌లోని దర్భంగాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఎలన్ మస్క్, వివేక్ రామస్వామికి కీలక బాధ్యతలు అప్పగించిన డోనాల్డ్ ట్రంప్




**దిల్లీ:** బిలియనీర్ ఎలన్ మస్క్, రిపబ్లికన్ నేత వివేక్ రామస్వామికి .. కీలక బాధ్యతలను అప్పగించారు డోనాల్డ్ ట్రంప్. దేశాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన .. కొత్తగా ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డీఏజీఈ)లో నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వ బ్యూరోక్రసీని నియంత్రించడం, వృద్ధా ఖర్చులు నివారించడం, ఫెడరల్ ఏజెన్సీలను మార్చేందుకు మస్క్, రామస్వామిలను నియమించినట్లు ట్రంప్ తన ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపడమే.. డీవోజీఈ ప్రాధాన కార్తవ్యం. క్రిప్టోకరెన్సీ డాగ్‌కాయిన్ తరహాలో ఆ శాఖకు డీవోజీఈ అని పేరు పెట్టారు. డాజ్‌కాయిన్‌ను ప్రజల క్రిప్టో అని మస్క్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఎన్నికల వేళ ట్రంప్‌కు సుమారు 200 మిలియన్ల డాలర్లు మస్క్ విరాళం ఇచ్చారు. అధ్యక్ష రేసు సమయంలో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ కోసం ట్రంప్‌తో రామస్వామి పోటీపడ్డారు. కానీ ఆ తర్వాత ట్రంప్‌కు ప్రియమైన మద్దతుదారుడిగా మారారు. అనేక మార్పులు చేపట్టాలని ఆయన సూచించారు.ఫాక్స్ న్యూస్ హోస్ట్, మాజీ ఆర్మీ సైనికుడు పీట్ హెగ్‌సెత్‌కు రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇక జాతీయ ఇంటెలిజెన్స్(సీఐఏ) డైరెక్టర్‌గా జాన్ రాట్‌క్లిఫ్‌ను నియమించారు. పీట్ హెగ్‌సెత్.. గతంలో మిలిటరీ మాజీ సైనికులకు గ్రూప్‌కు అధినేతగా చేశారు. గతంలో మిన్నెసొట నుంచి ఆయన సేనేట్ సీటుకు ప్రయత్నించారు. అమెరికా ఫస్ట్ అన్న నినాదాన్ని పీట్ గట్టిగా నమ్ముతారని ట్రంప్ పేర్కొన్నారు. రక్షణశాఖ మంత్రిగా పీట్ ఉన్నారంటే, మళ్లీ మన మిలిటరీ ఉన్నత స్థాయికి వెళ్తుందన్నారు.హోంలాండ్ సెక్యూర్టీ శాఖకు సౌత్ డకోటా గవర్నర్ క్రిస్టీ నోయిమ్‌ను ట్రంప్ నియమించారు. ఉపాధ్యక్ష అభ్యర్థిగా గతంలో ఈమె పేరు వినిపించింది. ట్రంప్ తరపున నోయిమ్ తీవ్రంగా ప్రచారం నిర్వహించింది.

# కేంద్రం నుంచి అనుమతులు రాగానే విశాఖ మెట్రో రైలు పనులు: మంత్రి నారాయణ

విశ్వంభర, అమరావతి: కేంద్రం నుంచి అనుమతులు రాగానే విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల్లో విశాఖ తెదేపా ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుపై డీపీఆర్‌ను సిద్ధం చేశామని.. ఇప్పటికే దీన్ని కేంద్రానికి పంపినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు. మెట్రో రైలు ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా పక్కన పెట్టేసిందని మంత్రి ఆరోపించారు. ఈ ప్రాజెక్టుపై స్వయంగా కేంద్ర మంత్రిని కలిసినట్లు వివరించారు. సీఎం చంద్రబాబుకూడా ప్రధాని మోదీకి లేఖ రాశారని చెప్పారు. విశాఖలో మొత్తం 76.90 కిలో మీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.రెండు ఫేజ్‌లలో 4 కారిడార్లలో నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు.

### మహిళా పోలీసు జాబ్ చార్ట్‌పై చర్చ

సచివాలయాల్లోని మహిళా పోలీస్ జాబ్ చార్ట్‌పై అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మహిళా పోలీసులకు పోలీసు శాఖతో సంబంధం ఉందా అని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రశ్నించారు. వారు పనిచేసేది ఎంపీడీవో పరిధిలో, కానీ సెలవు ఇవ్వాల్సింది లోకల్ సీఐ అని... ఆ గందరగోళాన్ని నివారించాలని కోరారు. సరైన శిక్షణ కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా పోలీసులను ఉమెన్ వెల్ఫేర్ శాఖలో కొనసాగించాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. సభ సూచనలను తీసుకుని, పోలీసు శాఖతో చర్చించి మహిళా పోలీసుల కొత్త జాబ్ చార్ట్ ఇస్తామని హోం మంత్రి అనిత వివరించారు.



# అమరావతిలోనే హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్: ఏపీ ప్రభుత్వం




**విశ్వంభర, అమరావతి:** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్‌ను అమరావతిలోనే ఉంచుతామని, అందుకు వీలుగా చట్టసవరణ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.తదుపరి విచారణను హైకోర్టు మూడునెలలకు వాయిదా వేసింది.హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై మద్దిపాటి శైలజ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాసరావు వాదనలు వినిపించారు.

## మంత్రి నారా లోకేష్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు మాజీ మంత్రి అంబటి



**విశ్వంభర, అమరావతి :** వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు.వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కుటుంబ సభ్యులపై , నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మీకో న్యాయం. మాకో న్యాయమా అంటూ నిలదీశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నాయని, ఎప్పటికైనా తప్పుడు కేసులు కోర్టులో రుజువు కావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పులు మీద తప్పుడు చేస్తున్నారని విమర్శించారు.నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన పోలీసులు నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై మీద కేసులు నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి ఒతిళ్లకు గురవుతున్నారని, మరోవైపు వైసీపీ రానున్న సమయంలో అధికారంలో వస్తే తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారని అంబటి వెల్లడించారు. వైసీపీ సోషల్ మీడియాను అణిచివేసి టీడీపీకి ఉన్న సోషల్ మీడియాను రైజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## మాజీ మంత్రి కాకాణికి 54 ప్రశ్నలు.. రెండున్నర గంటల పాటు విచారణ



**ముత్తుకూరు:** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణిగోవర్ధన్‌రెడ్డిని పోలీసులు నెల్లూరు జిల్లా ముత్తుకూరు పీఎస్‌లో విచారించారు. సామాజిక మాధ్యమాల్లో తెదేపా నేత సోమిరెడ్డిపై ఆరోపణలు, కార్టూన్ల ప్రచురణపై తెదేపా నేతల ఫిర్యాదుతో ముత్తుకూరు పీఎస్‌లో కాకాణిపై కేసు నమోదైంది. దీనికి సంబంధించి కృష్ణపట్నం సీఐ రవినాయక్ సమక్షంలో రెండున్నరగంటల పాటు విచారించారు. విచారణలో భాగంగా కాకాణిని పోలీసులు 54 ప్రశ్నలు అడిగారు. పోలీసులు అడిగిన ప్రశ్నల్లో చాలా వాటికి ఆయన సమాధానం ఇవ్వలేదు. అంతకు ముందు ఈ కేసు విచారణకు మందీమార్బలంతో ర్యాలీగా వచ్చిన కాకాణిని పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు అడ్డుపెట్టి ర్యాలీని అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాకాణి ఒక్కరినే స్టేషన్ వద్దకు అనుమతించారు.

# ఏపీ శాసన మండలి నుంచి వైసీపీ ఎమ్మెల్సీల వాకౌట్

## శాసన మండలిలో బొత్స, అచ్చెన్నాయుడి మధ్య వాగ్వాదం






**విశ్వంభర, అమరావతి :** ఏపీలోని విశాఖపట్నం జిల్లాలో డయేరియాతో మరణాలు జరిగితే అసలు మరణాలే లేవంటూ శాసన మండలి సమావేశంలో మంత్రి పేర్కొనడాన్ని నిరసిస్తూ శాసనమండలి నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు బుధవారం వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో మండలి ప్రతిపక్ష వైసీపీ నేత , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ డయేరియా కేసుల గురించి ప్రశ్నోత్తరాల సమయంలో సమస్యను లేవనెత్తారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ సమాదానమిస్తూ డయేరియాతో ఎవరూ చనిపోలేదని సమాదానం ఇచ్చారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియాతో 200 మంది బాధితులు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందగా పదుల సంఖ్యలో చనిపోయరాని ఆరోపించారు. అధికారులు కూడా వచ్చి పరిశీలించారని వివరించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వచ్చి 10మంది చనిపోయారని చెప్పారని గుర్తు చేశారు. సంబంధిత మంత్రి ఎవరూ చనిపోలేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. డయేరియా మరణాలను తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని బొత్స విమర్శించారు. బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ రూ.2 లక్షల సహాయం చేశారని వెల్లడించారు. ప్రభుత్వం ఎందుకు ఇప్పటివరకు పరిహారం ప్రకటించలేదని నిలదీశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

### శాసన మండలిలో బొత్స, అచ్చెన్నాయుడి మధ్య వాగ్వాదం

విశ్వంభర, అమరావతి: విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా కేసులపై శాసన మండలిలో స్వల్ప వాగ్వాదం జరిగింది. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందంటూ మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన విమర్శలను మంత్రి అచ్చెన్నాయుడు తిప్పికొట్టారు. ప్రభుత్వం తరఫున ఇంకా పర్యవేక్షణ లోపం ఉందని బొత్స ఆరోపించారు. మృతుల విషయంలో స్పష్టత లేదన్నారు. అనంతరం అచ్చెన్నాయుడు స్పందిస్తూ గత ఐదేళ్లలో వాటర్ ట్యాంక్‌లలో పిడికెడు బ్లీచింగ్ కూడా వేసిన సందర్భాలు లేవన్నారు.పంచాయతీలకు పైసానిధులు కేటాయించకపోగా.కేంద్రం ఇచ్చిన వాటినీ దారిమళ్లించారని ఆగ్రహంవ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.4వేలకోట్లతో పంచాయతీలను బలోపేతం చేసే చర్యలు చేపట్టిందన్నారు. గుర్ల ప్రాంతానికి ఇన్నాళ్లూ ప్రాతినిధ్యం వహిస్తున్నందున తన వల్ల కూడా ఇది జరిగిందని ఒప్పుకోవాలని బొత్సకు అచ్చెన్న హితవు పలికారు.

# బండారులంకలో ఉద్రిక్తత.. భారీగా మోహరించిన పోలీసులు



**విశ్వంభర, బండారులంక:** అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండారులంకలో ఉద్రిక్తత నెలకొంది. తమ ఇళ్ల మధ్య డంపింగ్ యార్డును తొలగించాలంటూ గ్రామస్థులు ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిలో భారీగా మోహరించారు. తమ ఇళ్ల మధ్య చెత్త వేయవద్దంటూ చెత్త ట్రాక్టర్లను గ్రామస్థులు, మహిళలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం జరిగింది. తమ పైనుంచి ట్రాక్టర్లను ఎక్కించండి అంటూ మహిళలు వాహనాలకు అడ్డుగా నిలిచారు. డంపింగ్ యార్డు కారణంగా అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై కేసులు పెడితే తప్పేంటి?: హైకోర్టు

**విశ్వంభర, అమరావతి:** అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముందని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. జడ్జిలను కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులను ఇవ్వలేమంది. కేసులపై అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలని చెప్పింది. పిల్ వేయడానికి వీలు లేదని పేర్కొంది. సామాజిక మాధ్యమ కార్యకర్తలపై మూకుమ్మడిగా కేసులు పెడుతున్నారని విజయబాబు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈమేరకు వ్యాఖ్యలు చేసింది.

# ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి కోసం కొనసాగుతున్న గాలింపు




**విశ్వంభర, కడప:** వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. అసభ్య పోస్టుల వ్యవహారంలో ఇప్పటికే అరెస్టయిన ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు రాఘవరెడ్డి కోసం పులివెందుల, లింగాల మండలాల్లో గాలిస్తున్నారు. అవినాష్ పీఏ స్వగ్రామం అంబకపల్లెలో పోలీసులు నిఘా పెట్టారు. మరోవైపు పులివెందులలో నమోదైన అట్రాసిటీ కేసులో అనుమానితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం



**విశ్వంభర, తిరుమల :** కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువఝామున 4.30 నుంచి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని వివరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### శ్రీవారికి హుండీకి రూ. 3.81 కోట్లు ఆదాయం

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 61,446 మంది దర్శించుకోగా 21,374 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.81 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

# రామ్‌గోపాల్ వర్మ ఇంటికి వెళ్లిన ఏపీ పోలీసులు




**విశ్వంభర, హైదరాబాద్:** వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ (ఆర్జీవీ)కు ఏపీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు.. జూబ్లీహిల్స్‌లోని ఆర్జీవీ ఇంటికి వచ్చి అందజేశారు. ఎస్సై శివరామయ్య ఆధ్వర్యంలోని బృందం నోటీసులు ఇచ్చింది.ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులతోపాటు.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వర్మ ఎక్స్‌లో పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు స్టేషన్‌లో కేసు నమోదైంది. మద్దిపాడు మండల టీడీపీ కార్యదర్శి ఎం.రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం అర్ధరాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారణకు హాజరు కావాలంటూ ఆయనకు నోటీసులు అందజేశారు. మరోవైపు తుళ్లూరులోనూ ఆర్జీవీపై కేసు నమోదైంది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ ఫొటోలను రామ్‌గోపాల్ వర్మ గతంలో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టారని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు తుళ్లూరు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విజయవాడలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు.. ఆర్టీసీ కంట్రోలర్‌పై దాడి

విజయవాడ: నగరంలోని పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మంగళవారం రాత్రి విధుల్లో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్ కొప్పుల గాంధీపై బ్లేడ్‌తో దుండగులు దాడి చేశారు. దీంతో ఆయనకు గాయాలు కావడంతో ఆర్టీసీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. మంగళవారం అర్ధరాత్రి బ్లేడ్ బ్యాచ్ బస్టాండ్‌లో తిరుగుతుండగా ప్రశ్నించినందుకు వారు సిబ్బందిపై దాడికి దిగారు. అనంతరం పారిపోతున్న పలువురు దుండగులను పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల బస్టాండ్‌లోని టికెట్ కౌంటర్‌లో సిబ్బందిపైనా బ్లేడ్ బ్యాచ్ దాడికి దిగింది. బస్టాండ్‌లో నిఘా పెంచి సిబ్బంది, ప్రయాణికులకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

కొయ్యలగూడెం ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణపై సమీక్షించారు. సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని ఎస్సై చంద్రశేఖర్‌కు సూచించారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను ఎస్సై, సీఐలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. ఎస్పీ వెంట పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు,పోలవరం సీఐ బాల సురేష్ బాబు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గవరవరంలో సీపీఎం ప్రజాపోరు

**కొయ్యలగూడెం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. సీపీఎం మండల కన్వీనరు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రజలపై రుద్దిన విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధి పథకం బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేశారు. కూరగాయలు, నిత్యావసర ధరలను తగ్గించాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నేపథ్యంలో ఉద్యోగుల తొలగింపును విరమించుకోవాలన్నారు. మహిళలు, మైనార్టీలు, దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం, ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శనివారం తహసీల్దారు కార్యాలయం వద్ద వినతి పత్రాలు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆకుల దుర్గారావు, కడియం సీతారాములు, మర్రి త్రిమూర్తులు, కే దుర్గమ్మ, జక్కు విజయ తదితరులు పాల్గొన్నారు.

# దేశం మరువలేని మహానేత నెహ్రూ

శాంతిదూత.. పిల్లలే దేశానికి బలం అని నమ్మిన నేత

భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహార్ లాల్ నెహ్రూ. ఈయనను చాచా నెహ్రూ అని కూడా పిలుస్తారు. ఈయనకు పిల్లలతో ఉన్న అనుబంధం కారణంగా ఈయన పుట్టినరోజు (నవంబర్ 14)ను బాలల దినోత్సవంగా జరుపుకొంటున్నాం. ఆయన జీవితంలో చాలా ఆసక్తికరమైన విషయాలు కూడా ఉన్నాయి. కొన్ని ముఖ్యమైన ఘట్టాల గురించి విశ్వంభర ప్రత్యేక కథనం..



జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించారు. గులాబీలను చాలా ఇష్టపడేవారు. అలాగే పిల్లలను చాలా ప్రేమించేవారు. పిల్లలే ఈ దేశ భవిష్యత్తు అని జవహర్‌లాల్ నెహ్రూ నమ్మారు. పిల్లలు బాగా చదువుకుంటే అద్భుతాలు సృష్టించగలరు. పిల్లలను మనం పెంచే విధానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని చెప్పేవారు.అయితే 1964లో జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం ఆయనను గౌరవించాలని పార్లమెంటులో తీర్మానం చేశారు. ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా పార్లమెంటులో అధికారికంగా ప్రకటించారు. అప్పటినుంచి ఇది ఆయనను గుర్తుచేసుకునే ఒక చిరస్మరణీయమైన రోజుగా మారింది.

## లౌకిక వాది నెహ్రూ..

దేశ స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో జవహర్‌లాల్ నెహ్రూ ఒకరు. యువకునిగా ఉన్నప్పుడు మహాత్మా గాంధీతో ఏర్పడిన పరిచయం ఆయనను దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా చేసింది. స్వాతంత్ర్యోద్యమకాలంలో ఆయన జైలు పాలు కావాల్సి వచ్చింది. నిర్బంధాలకు గురి చేసినా వెనుతిరగకుండా దేశ వ్యాప్తంగా ర్యాలీలు చేపట్టి, 1947లో తెల్లవారి పాలన అంతమయ్యేలా కృషి చేశారు. దేశానికి ప్రప్రథమ ప్రధానిగా పనిచేశారు. ఆయన లౌకిక మానవతావాది, సామాజిక ప్రజాస్వామ్యవాది.

## శాంతిదూతగా పేరు...

ఇరుగుపొరుగు దేశాలతో ఘర్షణల కన్నా శాంతియుతంగా చర్చలతో పరిష్కరించడానికి నెహ్రూ ప్రయత్నించేవారు. భారత పరిస్థితులకు అనుగుణంగా విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు. నెహ్రూ ఆధునిక ఆలోచనాపరుడు. దేశాన్ని మరింత ఆధునిక, నాగరిక దేశంగా మార్చేందుకు కృషి చేశారు. మత స్వేచ్ఛపై ఒత్తిడి ఉన్న సమయంలోనూ దేశాన్ని ఏకం చేసేందుకు ప్రయత్నించారు. కాశ్మీర్ విషయంలోనూ, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి దీర్ఘకాల సరిహద్దు వివాదంలోనూ ఇరు దేశాల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి చర్చల ద్వారా మొదట ప్రయత్నాలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ దేశంలో ఉన్న వలసదారులు బ్రిటిష్, ఫ్రెంచ్ ఇరుదేశస్తులతో శాంతియుతంగా చర్చలు జరిపారు. సమస్యను పరిష్కరించడానికి నెహ్రూ చేసిన కృషి గొప్పదని నాయకులు కొనియాడేవారు. అందుకే ఆయన్ని "శాంతిదూత"గా పిలుస్తారు. 1951లో ఆయన అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీసు కమిటీ ద్వారా నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించబడ్డారు.

## పిల్లలే దేశానికి బలం

పిల్లలే దేశానికి బలం అని గట్టిగా నమ్మిన వ్యక్తి జవహర్‌లాల్ నెహ్రూ. అలాగే పిల్లలను చాలా ప్రేమించేవారు. పిల్లలే ఈ దేశ భవిష్యత్తు అని జవహర్‌లాల్ నెహ్రూ నమ్మారు. పిల్లలు బాగా చదువుకుంటే అద్భుతాలు సృష్టించగలరు. పిల్లలను మనం పెంచే విధానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని చెప్పేవారు.నెహ్రూ తన బహిరంగ ప్రదర్శనలు, ప్రసంగాల సమయంలో తరచుగా పిల్లలతో సంభాషించేవారు. పెద్ద కలలు కనాలని, దేశ నిర్మాణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన వారిని ప్రోత్సహించారు. ఆయన ప్రసంగాలు యువతకు సందేశాత్మకంగా ఉండేవి. నెహ్రూ రాసిన వాటిలో 'ది డిస్కవరీ ఆఫ్ ఇండియా' పుస్తకం ప్రత్యేకంగా పిల్లల కోసం ఉద్దేశించింది. నిత్యం పిల్లల్లో నాయకత్వం పెంపొందించాలని చెప్తుండేవారు. పిల్లలు బాధ్యతాయుతమైన పౌరులుగా, ఆయా రంగాలలో నాయకులుగా ఎదగాలని ఆయన భవిష్యత్తును ఊహించారు. విద్య, సాధికారతపై ఆయన చూపిన ప్రాధాన్యత భవిష్యత్ నాయకుల అభివృద్ధికి పునాది వేసింది.ప్రధాని అయిన తర్వాత పిల్లల అభివృద్ధికి ఉచిత విద్య, సమానవిద్య హక్కును కల్పించారు. ప్రతి తల్లిదండ్రులకు గొప్ప బహుమతి పిల్లలు అనేవారు. రాజకీయంతో మాత్రమే కాకుండా, పిల్లలతో తన జీవితం ముడిపడి ఉందనేవారు. హిందీలో 'చాచా' అనే పదానికి మామయ్య అని అర్థం. పిల్లల సంక్షేమం, విద్య కోసం అంకితమైన సంస్థలను స్థాపించడంలో నెహ్రూ ముఖ్యమైన పాత్ర పోషించారు. అలాంటి ఒక సంస్థ ఢిల్లీలోని బాల్ భవన్ (చిల్డ్రన్స్ ప్యాలెస్) ఒకటి. ఇది పిల్లలలో సృజనాత్మకత, ప్రతిభను అన్వేషించడానికి అవకాశాలను అందించేది. బాల భవన్ ప్రారంభమైనప్పటి నుండి సృజనాత్మక కళలు, ప్రదర్శనలు, రచనలు, శాస్త్రీయ ఆవిష్కరణ రంగాలలో ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించి 'ది బాల్ శ్రీ పథకం' ద్వారా వారిని సత్కరిస్తున్నారు.



## నెహ్రూ ఆత్మకథను ప్రశంసించిన రవీంద్రుడు

జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యో ద్యమంలో పాల్గొని జైలు జీవితం గడుపుతున్న దశలో 1934-35 మధ్య కాలంలో తన ఆత్మకథ (టువార్డ్ ఫ్రీడమ్) రాసుకున్నారు. బానిస సంకెళ్లు తెంచుకుని, దేశం స్వేచ్ఛ కోసం తపిస్తున్న దశలో తన అనుభవాల్ని నమోదు చేసుకున్నారు. నెహ్రూ జైల్లో ఉన్నప్పుడు ఆయన భార్య కమలా నెహ్రూ అనారోగ్యంతో మంచానపడి ఉన్నారు. కూతురు ఇందిర చిన్నపిల్ల. ఆమె ఆలనాపాలనా చూసేవారు ఎవరూ లేకపోవడం వల్ల, తరచూ రవీంద్రుడి శాంతినికేతన్‌కు పంపుతుండేవారు. అందరినీ, అన్నింటినీ ప్రేమగా చూసే లక్షణం ఆ బాలికలో ఉందని గ్రహించి రవీంద్రనాథ్ టాగూర్ ఆమెను 'ప్రియదర్శిని' అన్నారు. అప్పటి నుండి ఆమె ఇందిరా ప్రియ దర్శిని అయ్యింది.పండిట్ నెహ్రూకు సాహిత్యం, కళల పట్ల ఉన్న అవ్యాజమైన ప్రేమ జగద్విదితం. ఆయన ఆత్మకథను చదివి 'విశ్వ కవి' ప్రశంసల వర్షం కురిపిస్తూ ఉత్తరం రాశారు. 1936 మే 31న శాంతినికేతన్ నుండి రవీంద్రుడు రాసిన ఉత్తరం ఇలా ఉంది: ''ప్రియమైన జవహర్‌లాల్!మీ పుస్తకం చదవడం ఇప్పుడే పూర్తి చేశాను. నిజంగా అది చాలా గొప్ప పుస్తకం. చదువుతూ ఎంతో చలించిపోయాను. మీరు సాధించిన విజయాలు తెలుసుకుని గర్వపడుతున్నాను. అన్నింటినీ మించి అట్టడుగున ప్రవహించే లోతైన మీ మానవత్వపు దృక్కోణం, సంక్లిష్టమైన చిక్కుముడులనన్నింటినీ విప్పుతూ ఉంది. వాస్తవాల్ని నిబ్బరంగా బహిర్గతం చేస్తూ ఉంది. ఇంతవరకూ సాధించిన విజయాలకు మించిన మహోన్నతమైన వ్యక్తిత్వం మీది - అనే విషయం తెలిసిపోతూ ఉంది. సమకాలీన స్థితిగతుల నుంచి నిజాయతీ అయిన ఒక నిఖార్సయిన మీ వ్యక్తిత్వం గోచరిస్తూ ఉంది.'' సాహిత్యకారుడు అయిన నెహ్రూకు, అమృతా షేర్‌గిల్, సరోజినీ నాయుడు, ఫ్రెంచ్ సాహిత్యకారుడు రోమా రోలా వంటి దిగ్గజాల నుండి ఉత్తరాలు వస్తుండేవి. ఆ రోజుల్లో లేఖలు రాయడం కూడా ఒక కళగా పరిగణింపబడుతూ ఉండేది. జైలు నుండి నెహ్రూజీ తన కూతురికి రాసిన ఉత్తరాలు ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. ఆ ఉత్తరాల్లో సాహిత్య, సామాజిక, చారి త్రక, స్వాతంత్ర్యోద్యమ అంశాలు; దేశ, కాల పరిస్థితుల గురించి చర్చించారు. తరువాత కాలంలో ఆ లేఖలన్నీ పుస్తక రూపంలో వెలువడ్డాయి. పిల్లల పట్ల ఆయనకు గల ప్రత్యేకమైన శ్రద్ధ, ప్రేమల వల్ల ఎన్నో సంస్థలకు, ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.

### జవహర్ లాల్ నెహ్రూ గురించి ఆసక్తికరమైన విషయాలు:

* జవహర్‌లాల్ నెహ్రూ కాశ్మీరీ పండిట్ వర్గానికి చెందినవారు. అందుకే ఆయనను పండిట్ నెహ్రూ అని పిలిచేవారు.
* మోతీలాల్ నెహ్రూ తన కుమారుడు జవహర్‌లాల్‌ను తన స్వంత స్వరాజ్ పార్టీలో చేరాలని, కాంగ్రెస్‌ను వీడాలని కోరుకున్నారు. కానీ జవహర్‌లాల్ తన తండ్రి కోరికకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు విధేయుడిగా ఉంటూ గాంధీజీతో కలిసి ఉండాలని నిర్ణయించుకున్నాడు.
* 1942 నుండి 1946 వరకు అహ్మద్‌నగర్‌లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమయంలో డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే పుస్తకాన్ని ఆయన రచించారు.
* జవహర్‌లాల్ నెహ్రూ 1927లో సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యం గురించి ఆలోచనను అందించారు. అతను 15 ఆగస్టు 1947న ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. "ట్రస్ట్ విత్ డెస్టినీ" అనే తన ప్రసిద్ధ ప్రసంగాన్ని అందించాడు.
* నెహ్రూ ఆధునిక భారతదేశ రూపశిల్పిగా ప్రసిద్ధి చెందారు.
* ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ నివాసం టిన్ మూర్తి భవన్‌ను నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీగా మార్చారు.
* ముంబై, ఢిల్లీ, బెంగళూరు, అలహాబాద్, పూణేలలో ఐదు నెహ్రూ ప్లానిటోరియంలను స్థాపించారు.
* ఈయన తన జీవితంలో భారతదేశ అభివృద్ధికి, ఇతర దేశాలతో పెంచుకున్న సత్సంబంధాలకు, శాంతి కోసం చేసిన కృషి కారణంగా నోబెల్ శాంతి బహుమతికి ఏకంగా 11సార్లు నామినేట్ అయ్యారు. ఇదంతా 19501955 సంవత్సరాల మధ్య జరిగింది. కానీ ఆయన నోబెల్ బహుమతిని అందుకోలేదు.
* ఈయన భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం తీసుకురావడానికి కృషి చేసినవారిలో ప్రముఖులు.

1929 లో మొట్టమొదటిసారిగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అంతేకాదు ఎక్కువసార్లు ఆ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తిగా నిలిచారు.
* నెహ్రూ తన జీవిత కాలంలో సుమారు 9 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. ఆయన తన జీవితంలో పలుమార్లు జైలుకు వెళ్లారు. 19301935 సంవత్సరాల కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంతో పాటు ఇతర ఉద్యమాలలో కూడా పాల్గొన్న కారణంగా అనేక సార్లు అరెస్ట్ అయ్యారు.ఇలా ఆయన తన జీవిత కాలంలో దాదాపు 3,259 రోజులు జైలులోనే గడిపారు. ఇవి 9ఏళ్లకు సమానం. నెహ్రు జైలు జీవితం గడుపుతున్నప్పుడే.. తన జీవిత చరిత్రకు పుస్తక రూపం ఇచ్చారు. ఈ పుస్తకం అమెరికాలో 1936 లో విడుదలైంది.
* కాశ్మీరీ పండిట్ కుటుంబానికి చెందిన ఈయన కుటుంబంలో.. నెహ్రూ ఒక్కరే పేరొందిన వ్యక్తి అనుకుంటే పొరబడినట్టే. ఈయనకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారిలో అక్క విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన మొట్టమొదటి మహిళ కాగా... నెహ్రూ చెల్లెలు కృష్ణహతీసింగ్ రచయిత్రిగా గుర్తింపు పొందారు. నెహ్రూ మరణించినప్పుడు ఆయన అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సరైన సౌకర్యాలు లేకున్నా.. దాదాపు 15 లక్షల మంది తరలి వెళ్లారు.

1964మే 27న ఆయన గుండెపోటుతో మరణించారు. నెహ్రూ మరణానంతరం ఆయనను గౌరవించాలని పార్లమెంటులో తీర్మానం చేశారు. ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవానికి అధికారిక తేదీగా పార్లమెంటులో ప్రకటించారు.

# బాల సాహిత్యం.. బాలలకు చేరాలె!




చాలా కాలం కిందటే తెలుగు నేల మీద బాల సాహిత్యం పరిఢవిల్లిందని చెప్పవచ్చును. అనేకమంది కవులు,రచయితలు ప్రాచీన కాలం నుండే కాక , ఆధునిక కాలంలో కూడా బాల సాహిత్యానికి సంబంధించిన వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తున్నారు . బాల సాహిత్యం ద్వారా పసి తనంలోనే పిల్లల హృదయాలలో విజ్ఞాన బీజాలు నాటవచ్చు. దానివల్ల మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు వారికి తెలుస్తాయి . భాషా పరిజ్ఞానం పెరుగుతుంది. తద్వారా అనేకమంది పిల్లలు తమ ఊహాశక్తికి పదును పెడుతూ రచనలు చేయడం జరుగుతుంది. ఇది బాల సాహిత్యంలో ఒక విప్లవాత్మకమైన మార్పు. దీన్ని సాహిత్య రంగంలో నూతన వరవడిగా భావించవచ్చు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినంక మన బడి పిల్లలు కవులుగా,రచయితలుగా పుస్తకాల రూపంలో అచ్చవుతున్నారు. బాల్యం నుండే బాల బాలికలలో బాల సాహిత్యం పట్ల అభిరుచిని కలిగించినట్లయితే భవిష్యత్తులో మంచి నడవడిక గల పౌరులుగా ఎదుగుతారనడంలో ఎలాంటి అనుమానం లేదు. అందుకుగాను పాఠశాలలే బాల సాహిత్యానికి కేంద్ర బిందువులవ్వాలి. బడి అనే గుడిని కేంద్రంగా చేసుకొని బాల సాహిత్యం విస్తృతంగా సృజన జరిగి తీరాలి. అందుకుగాను పాఠశాల గ్రంథాలయాలు,బాలసభలు, బాల కవి సమ్మేళనాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి . అప్పుడే విద్యార్థుల్లో భాషాభిమానం పెరుగుతుంది . బాల సాహిత్యం రాస్తే ఏమొస్తది? అనే భావన ఇప్పటికీ సమాజంలో, చాలామంది ఉపాధ్యాయులలో నాటుకుని ఉంది. ఇది సరైన భావన కాదు. మంచి సమాజం రాణించాలన్నా, విలువలు గల వ్యక్తులుగా ఎదగాలన్నా బాల సాహిత్యం అందుకు ఎంతగానో దోహదపడుతుంది. బడినే కేంద్రంగా చేసుకొని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కృషి జరిగినప్పుడే బాల సాహిత్యం వర్ధిల్ల గలదు. అందుచేత పాఠశాలలే వేదికలుగా , పాఠశాల విద్యా కమిటీ, సాహిత్యోపాధ్యాయులు, భాషోపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు ముఖ్య భూమిక పోషించాలె.

బాల సాహిత్య రంగంలో రోజురోజుకు పరిస్థితులు మారుతున్నాయి. మూస పద్ధతిలో వెనకటిలాగా రాజులు, దయ్యాలు, జంతువుల కథలను చెబితే వినే పరిస్థితుల్లో కొంతమేరకు విద్యార్థులు లేరు. నేటి కంప్యూటర్ యుగములో వెనుకటి లాగా వెనుకటి కథలు చెబితే ఇప్పటి తరం పిల్లలు వినే స్థాయిలో ఉండరు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఫలితంగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు వచ్చినంక "ఊ... " కొట్టె కథలకు ప్రాధాన్యత తగ్గిందని చెప్పవచ్చు . పిల్లల ఆలోచన విధానము శర వేగంగా మారుతోంది. మరి ఇలాంటి పరిస్థితులలో బాల సాహిత్యం కూడా మారాల్సిన అవసరం ఏర్పడింది. పిల్లల కోసం పెద్దలు రాసే ఆలోచనా సరళి కూడా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాల బాలికలలో మానసిక పరిణతిని పెంపొందించే స్థాయిలో నేటి తరానికి తగ్గట్టుగా బాల సాహిత్యం రావాల్సిన ఆవశ్యకత ఉంది. పిల్లల హృదయాలను తాకే సాహిత్యాన్ని అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నేటి బాలసాహితీ వేత్తలపై ఉందని గ్రహించాలి. పెద్దవాళ్లలో కూడా పిల్లవాడు దాగి ఉంటాడని మనం భావించాలి. గతంలో కంటే ఇప్పుడు విస్తృత స్థాయిలో బాల సాహిత్యం బయటకు వస్తున్న మాట వాస్తవమే. కానీ పిల్లల ప్రపంచం చాలా పెద్దది. పిల్లల కోసం బాల సాహిత్యం ఎలా ఉండాలి? అని ఆలోచించాలి. పిల్లల తరగతి, వారి మానసిక,శారీరక పరిస్థితులు, అవగాహన స్థాయిలను పరిగణలోకి తీసుకుని వారిలో జ్ఞానాన్ని పెంచే విధంగా రచనలు సాగాలి. పిల్లలు పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహించాలి. బాల సాహిత్యంలో వివిధ ప్రక్రియలకు బొమ్మలు కూడా ఉండాలి. భావ సౌందర్యం ఉట్టిపడేలా, పిల్లల హృదయాలు స్పందించేలా రచనలు జరగాలి. కథలు తక్కువ నిడివి కలిగి ఉండాలి. విరివిగా రాసినంత మాత్రాన బాల సాహితీవేత్తలు కాలేరు. కొత్త ఆలోచనలతో సృజనాత్మకంగా రాసిన వాళ్లే రచయితలుగా నిలబడతారని గ్రహించాలి. తెలుగు బాల సాహిత్యంలో చక్రపాణిని ఆద్యుడిగా చెప్పుకోవచ్చు. అతి తక్కువ ధర తో చిన్న పుస్తకాలను ముద్రించి పిల్లలకు అందుబాటులో ఉండేలా చేశాడు. నేటి జనరేషన్ కు తగ్గ కథలు రాసే రచయితలు తక్కువగా ఉండడం కొంత బాధగానే అనిపిస్తుంది. అవార్డుల కోసం , పేరు కోసం రాసే వాళ్ళు ఎక్కువగా ఉన్నారన్న అభిప్రాయం సమాజంలో ఉంది . పిల్లలను దృష్టిలో పెట్టుకుని రాయడం కాకుండా, పెద్దల అభిప్రాయాలను పిల్లల మీద రుద్దుతున్నారనే విమర్శ కూడా లేకపోలేదు. దళితులు, స్త్రీల గురించే ఎక్కువగా రాస్తున్నారని, కనీసం పిల్లల గురించి ఆలోచించడం లేదనే మరో అభిప్రాయం కూడా ఉంది. విద్య అనేది ధనార్జన కోసం, మార్కుల కోసం కాకుండా, విశాల భావన కోసం, సమున్నతమైన సమాజ వికాసం కోసం ఉండాలి. సమాజంలో నేడు బాల సాహిత్య విలువలు లేకపోవడం వల్లే పిల్లలు సంకుచిత భావాలకు లోనై అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. కుటుంబ అనుబంధాలు, మనుషుల మధ్య సంబంధాలు అడుగంటిపోయినవి. అమెరికా లాంటి దేశాలలో కూడా స్కూళ్లలో పిల్లలు పుస్తకాలు చదవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కానీ అదే మన పాఠశాలల్లో అయితే కథల పుస్తకాలు చింపుతారని కొన్నిచోట్ల గ్రంథాలయాల్లోని పుస్తకాలు పిల్లలకు ఇవ్వకుండా నిరాకరిస్తున్నారు. దయ, కరుణ, ప్రేమ, స్నేహం, కలివిడి స్వభావం, సమానత్వ భావన, ధైర్యం, నిజాయితీ లాంటి మౌలిక భావనలు కథల ద్వారా పిల్లలకు కలగాలి. చివరకు చెడు ఓడిపోతుందని, ధర్మమే గెలుస్తుందన్న భావన కలుగాలె . బాల సాహిత్యం వల్ల పిల్లలలో విలువలే కాకుండా, తార్కికశక్తి, ఊహాజనిత శక్తి, శ్రవణ శక్తి,పఠణ నైపుణ్యం కలుగుతాయి. నేటి తరం పిల్లల్లో ఉన్న అనేక మానసిక రుగ్మతలకు బాల సాహిత్యం సర్వరోగ నివారిణిగా పనిచేస్తూ ధైర్యాన్నిస్తుంది. ఇదంతా మాతృభాష ద్వారానే సాధ్యమని ప్రముఖ భాషావేత్త "నోమ్ చోమ్ స్కీ" చెప్పిన విషయం గుర్తుకు తెచ్చుకోవాలి.

ఇవ్వాల విద్యార్థులు నేర్చుకునే స్థాయి నుండి రాసే స్థాయికి ఎదిగారనడంలో అతిశయోక్తి లేదు . అనేక పాఠశాలల నుండి పిల్లలు రాసిన వందల కొద్ది పుస్తకాలు ఆవిష్కృతమయ్యాయి. ఇది గొప్ప పరిణామంగా మనం భావించాలి. ఇటీవల కాలంలోనే తెలంగాణ సాహిత్య అకాడమీ చేపట్టిన రచన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పిల్లల నుండి అనూహ్య స్పందన లభించింది .దీని వెనక ఎంతో మంది ఉపాధ్యాయుల కృషితో పాటు, బాల సాహితీవేత్తల కృషి దాగి ఉందని చెప్పొచ్చు. బాల సాహిత్య విషయానికి వస్తే దీన్ని రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదట మౌఖిక/రాత పరంగా విభజన ఉన్నప్పటికీ ,సాధారణంగా పిల్లల కోసం పెద్దలు రాసేది ఒకటైతే, రెండోది పిల్లలే తమ కోసం తామే రాసుకునేది. విద్య అనేది ఒక జ్ఞాన స్రవంతి. విద్య ద్వారానే విజ్ఞానం సాధ్యమవుతుంది. అందుచేత ప్రతి ప్రక్రియకు, ప్రతి సందర్భానికి, ప్రతి పరిణామానికి గురు శిష్యులే మూలస్తంభాలు. ఈ దిశగా మనం ఆలోచించినప్పుడు అసలు బాలలంటే ఎవరు? పాఠశాలలు బాల సాహిత్యానికి ఏ విధంగా వేదికలుగా దోహద పడుతున్నాయి? అందులో ఉపాధ్యాయుల పాత్ర ఏ విధంగా ఉంటుందన్న విషయం పరిశీలించినట్లయితే, ధారణ శక్తి, గ్రహణ శక్తి ఉండి 18 ఏళ్లలోపు పిల్లలందరూ బాలలుగా పరిగణించవచ్చు. అట్టి బాలలు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో, సాన్నిత్యంలో అధ్యయనం చేయ పడతారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయబడే వారు ఉపాధ్యాయులు. ప్రతి విద్యార్థిలో ప్రతిభా ప్రక్రియ దాగి ఉంటుంది . కాకపోతే వాళ్లలో దాగి ఉన్న అంతర్గత శక్తులను ఉపాధ్యాయులు వెలికి తీయగలగాలి. తగిన అవకాశం కల్పించి విద్యార్థుల్లో ఉండే సృజన నైపుణ్యాన్ని తట్టి లేపాలి. తరగతి గదిలో ఉన్న విద్యార్థులందరూ బాల సాహిత్యం రాస్తారని కాదు. వారికి నచ్చిన ప్రక్రియలో రాణించేలా ఉపాధ్యాయులు అవకాశాలు కల్పించాలి. అందరూ రాస్తారు అనేది దురాశ. ఎవరూ రాయరు అనేది కూడా నిరాశే. కాబట్టి పిల్లల యొక్క అభిరుచిని బట్టి ఉపాధ్యాయులు మార్గదర్శనం నిరంతరం చేస్తుండాలె.

బాలలపరంగా బాల సాహిత్యం ఎప్పుడు వచ్చిందని పరిశీలిస్తే కాలాన్ని ఇతమిద్ధంగా లెక్కించడం కష్టమే. రామాయణం, మహాభారత కాలంలో కూడా బాల సాహిత్య ప్రక్రియలు ఉన్నట్లు మనకు చరిత్ర ఆధారాల వల్ల తెలుస్తుంది. పంచతంత్రం లోని మొదటి కథలో ఒక గురువు దక్షిణ భారతదేశంలోని గోదావరి తీరాన శిష్యులకు బోధించాడని ఉంది. ఆ గోదావరి నది తీరం మన దగ్గరే ఉంది కాబట్టి బాల సాహిత్యం తెలంగాణ లోనే మొదటగా పుట్టిందని చెప్పవచ్చు. చరిత్రలో రుద్రమదేవి తన మనుమడైనా ప్రతాపరుద్రునికి బాల సాహిత్యం నేర్పించినందువల్లనే గొప్ప రాజు అయ్యాడని ఆధారాలు తెలుపుతున్నాయి. బాల సాహిత్యాన్ని మొదట సృశించింది అమ్మ. తల్లే బాల సాహిత్యానికి తొలి రూపకర్త. ఆమేనే బాల సాహిత్యాన్ని పలకరించింది. లాలి పాటలు,జోల పాటల ద్వారా తొట్టెలలో తమ పిల్లలకు చిలకరించింది. ఆ తర్వాత భాషావేత్తలు అనేకమంది బాల సాహిత్య రంగంలో కర్తలుగా, సేకర్తలుగా పని చేశారు. చందమామ, జాబిల్లి, బాలమిత్ర, బాల భారతం లాంటి పుస్తకాలు బాల సాహిత్యాన్ని పండించాయి. బాల సాహిత్య వికాసం కొరకు విశేషంగా కృషి చేశాయి. ఆకాశవాణి కూడా "బాలానందం " పేరిట బాల సాహిత్యాన్ని పరిచయం చేసింది. అంతే కాకుండా బాలల అకాడమీ కూడా అద్భుతమైన కృషి కొనసాగించింది. అదేవిధంగా చాలా సంస్థలు, సాహితీవేత్తలు,భాషాభిమానులు, ఉపాధ్యాయ లోకం పిల్లల అభ్యసన అభివృద్ధి కొరకు దోహదపడే బాల సాహిత్యాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు. తదనంతరం నూతన పాఠ్యపుస్తకాలలోనూ, హైదరాబాద్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలోనూ బాల సాహిత్యానికి మన రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. అయినప్పటికీ బాల సాహిత్యం అనుకున్నంత స్థాయిలో పిల్లలకు చేరువవుతలేదనే విమర్శ కూడా ఉంది. అందుకు పాఠశాలలు, ఉపాధ్యాయులు ఇంకా బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనం భావించాలి.

తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠం బోధిస్తున్నప్పుడు పాఠ్యాంశాన్ని అన్వయం చేస్తూ సోదాహరణంగా బాల సాహిత్య ప్రక్రియ పై అవగాహన కల్పించాలి. అందుకుగాను మొదట ఉపాధ్యాయులకు ఓర్పు, నేర్పు ఉండాలి.

విద్యార్థులు రాసిన అంశాలను పాఠశాల ప్రార్థన సమయంలో ఆయా విద్యార్థులచే చదివించడం వల్ల మరి కొంతమంది విద్యార్థులకు ప్రేరణ కలిగి ఆసక్తి పెరుగుతుంది. సృజనాత్మక విషయాలను గోడపత్రికలో ప్రదర్శింప చేయాలి. పాఠశాలలో నిర్వహించే గ్రంథాలయ పుస్తకాలు పిల్లలకు అందుబాటులో ఉంచాలి. చాలా పాఠశాలల్లో గ్రంథాలయ పుస్తకాలు నిర్వహణ సరిగా లేదనేది యదార్థం. చాలా మంది ఉపాధ్యాయులు తమ సబ్జెక్టు అంశాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. బాల సాహిత్యంతో మాకేమి సంబంధం అన్న భావనలో ఉన్నారు. అయితే ఆసక్తి గల ఉపాధ్యాయులున్నచోట గ్రంథాలయాల నిర్వహణ చక్కగా సాగుతోంది. నెలకొకసారి బాలసభ, బాల కవి సమ్మేళనం వంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థులలో బాల సాహిత్య ప్రక్రియలపై అవగాహన పెరుగుతుంది. పాఠశాల వార్షిక సంచికలలో కూడా బాల సాహిత్య అంశాలను జోడించాలి. ప్రతి పాఠశాలలో కూడా వార్షికోత్సవాలు నిర్వహింపజేయాలి.

బాల సాహిత్యం వికాసం చెందాలంటే సాహిత్యాభిమానులైన ఉపాధ్యాయులుంటే సరిపోదు. దానికి తోడు పాఠశాలల్లో ఇతర ఉపాధ్యాయుల సహకారం, ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహం తప్పకుండా ఉండాలి. పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలు వినియోగించే పద్ధతిలో పాఠశాల ఉండి తీరాలి . కాల నిర్ణయ పట్టికలో లైబ్రరీ పీరియడ్ కచ్చితంగా ఉండడమే కాకుండా ప్రతిరోజు అమలు జరిగే విధంగా చూడాలి. పుస్తకాలచే పిల్లలను ఆస్వాదింప చేయాలి.ఆనందింప చేయాలి. సృజన దిశగా పాఠశాల నేపథ్యంగా కృషి జరగాలి. బాల సాహిత్య వికాసానికి పాఠశాలలే ముఖ్యమైన కేంద్రాలుగా మారాలి. అప్పుడే బాల సాహిత్యంపట్ల బాలలకు అభిరుచి కలుగుతుంది. తద్వారా మంచి విలువలతో కూడిన సమాజం రేపటి భవిష్యత్తులో ఆవిష్కృతమవుతుందని ఆశిద్దాం.



- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
బాలల కథా రచయిత
9441561655



# బ్రేకప్ వల్ల ఎంతో బాధపడ్డా..

గుజరాత్ అల్లర్లు, గోద్రా రైలు దహన కాండ ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'ది సబర్మతీ రిపోర్ట్'. విక్రాంత్ మాస్సే, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా రాశీ ఖన్నా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "వ్యక్తిగతంగా నేను చాలా ఎమోషనల్ పర్సన్. గతంలో నాకో లవ్ స్టోరీ ఉండేది. కొన్ని కారణాల వల్ల బ్రేకప్ అయ్యింది. ఆ సమయంలో ఎంతో బాధపడ్డా. మానసికంగా కుంగుబాటుకు గురయ్యా. ఆ తర్వాత నన్ను నేను మార్చుకున్నా. స్ట్రాంగ్‌గా నిలబడ్డా. కెరీర్‌పై దృష్టి పెట్టా. ఇండస్ట్రీలో కంటే బయటే నాకు ఎంతోమంది స్నేహితులు ఉన్నారు. కుటుంబసభ్యులు, స్నేహితులే నాకు అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తుంటారు. వారే నా బలం" అని తెలిపారు. "దక్షిణాదిలో నేను ఎన్నో చిత్రాల్లో నటించా. అక్కడి ప్రేక్షకులు ఎంతో ఆదరించారు. హీరోయిన్‌గా తెలుగులో నా తొలి చిత్రం 'ఊహలు గుసగుసలాడే' విడుదలయ్యాక మేము తిరుపతి వెళ్లాం. పెద్ద ఎత్తున జనాలు మమ్మల్ని చుట్టుముట్టారు. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. మేనేజర్‌ని అడిగితే.. వాళ్లందరూ నాకోసమే వచ్చారని చెప్పారు. నేను షాకయ్యా. ఆ సంఘటన ఎప్పటికీ మర్చిపోను. అభిమానుల తోపులాటలో మేనేజర్, బౌన్సర్లు ఇబ్బందిపడ్డారు. ఫేమ్ గురించి అప్పటికి నాకు తెలియదు. రాను రాను దానిని అలవాటు చేసుకున్నా" అని చెప్పారు. 'ది సబర్మతీ రిపోర్ట్' చిత్రాన్ని రంజన్ చందేల్ తెరకెక్కించారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషించారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మించారు. నవంబర్ 15న విడుదల కానుంది.

## 15న "డ్రింకర్ సాయి" టీజర్ విడుదల

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్లపై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. బుధవారం "డ్రింకర్ సాయి" సినిమా టీజర్‌ను ఈ నెల 15న సాయంత్రం 4.05 విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. రీసెంట్ గా స్టార్ డైరెక్టర్ మారుతి లాంచ్ చేసిన "డ్రింకర్ సాయి" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. నటీనటులు ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు.



బాలకార్మిక వ్యవస్థ, గంజాయి మాఫియాపై

# లఘుచిత్రం "అభినవ్ "

"ఆదిత్య", "విక్కీస్ డ్రీమ్", "డాక్టర్ గౌతమ్" వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచిని నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతోపాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్న మరో బాలల లఘు చిత్రం "అభినవ్ ". ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. గ్రామీణ ప్రాంతాల్లో హరిజన, గిరిజన విద్యార్థులు గంజాయి మాఫియా చేతుల్లో కీలుబొమ్మలుగా మారి ఎలా తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు, ఆ మత్తు నుంచి పిల్లలు ఎలా బయటపడాలి, విద్యార్థి దశ నుంచే దేశ రక్షణ కోసం బాల బాలికలు ఎలా సన్నద్ధం కావాలనే అంశాలతో "అభినవ్ "చిత్రాన్ని దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ రూపొందించారు. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. నేను రూపొందించిన ఆదిత్య సినిమాకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు, నంది పురస్కారం, కొన్ని ప్రైవేట్ సంస్థల పురస్కారాలు దక్కాయి. ఆ తర్వాత పిల్లల్ని తల్లిదండ్రులు ఎలా పెంచాలనే కాన్సెప్ట్ తో రూపొందించిన విక్కీస్ డ్రీమ్ లఘు చిత్రం బొంబాయి ఫిలిం ఫెస్టివల్ పురస్కారంతోపాటు మరికొన్ని అవార్డ్ లు దక్కించుకుంది. డాక్టర్ గౌతమ్ చిత్రంతో డ్రగ్స్ కు బానిసైన విద్యార్థులను ఆ మత్తు నుంచి బయటపడేసేందుకు యోగ, ధ్యానం ఎలా ఉపయోగపడతాయో చూపించాం. ఇప్పుడు "అభినవ్ " లఘు చిత్రాన్ని రూపొందించాం. బాల కార్మిక వ్యవస్థ, గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు గంజాయి మాఫియా చేతుల్లో కీలు బొమ్మలుగా మారి తమ బంగారు భవిషత్ ను ఎలా పాడుచేసుకుంటున్నారు అనేది ఈ సినిమాలో చూపిస్తున్నాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మి మేము ఈ ప్రయత్నాలు చేస్తున్నాం అన్నారు. నటీనటులు సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర, తదితరులు. టెక్నికల్ టీమ్ కెమెరా సామల భాస్కర్, సంగీతం వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్ నందమూరి హరి, పీఆర్ఓ చందూ రమేష్, సమర్పణ శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్, బ్యానర్ సంతోష్ ఫిలిమ్స్, నిర్మాత, దర్శకత్వం భీమగాని సుధాకర్ గౌడ్.




18 ఏండ్ల తర్వాత

## వెంకటేశ్ కోసం రమణ గోగుల పాట



టాలీవుడ్ సింగర్, సీనియర్ సంగీత దర్శకుడు రమణ గోగుల గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తన మ్యూజిక్‌తో బద్రి, తమ్ముడు, లక్ష్మీ, ప్రేమంటే ఇదేరా, యోగి, జానీ సినిమాలకు సూపర్ హిట్‌లను అందించడమే కాకుండా తన గాత్రంతో ఎన్నో సూపర్ హిట్ పాటలను పాడాడు. అయితే రమణ గోగుల, వెంకటేశ్‌ల సూపర్ కాంబో గురించి పరిచయం అవసరం లేదు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన ప్రేమంటే ఇదేరా, లక్ష్మీ చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. అయితే 18 ఏండ్ల తర్వాత ఈ కాంబో రిపీట్ అవ్వబోతుంది. అవును వెంకటేశ్ కోసం పాట పాడాడు రమణ గోగుల. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఒక సినిమా వస్తున్న విషయం తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. అయితే ఈ మూవీని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రబృందం. ఇందులో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను ప్రకటించింది. మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ పాటను పాడింది రమణ గోగుల. అవును దీనికి సంబంధించిన ఒక వీడియోను పంచుకుంది చిత్రబృందం. ఫుల్ మాస్ బీట్‌తో ఉన్న ఈ సాంగ్ విడుదల అయిన తర్వాత సూపర్ హిట్ అవుతుందని మేకర్స్ తెలుపుతున్నారు. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు.

## మీడియాకు క్షమాపణలు చెప్పిన హీరో సూర్య..


హీరో సూర్య, ప్రముఖ దర్శకుడు శివ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కంగువా'. ఈ నెల 14న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే చిత్రబృందం ముంబయిలో ప్రెస్‌మీట్ నిర్వహించింది. అయితే ఈ సమావేశంలో సూర్య మీడియాకు క్షమాపణ చెప్పి, అందరినీ ఆశ్చర్యపరిచారు. దానికి కారణం.. ఆయన ఈ ప్రెస్‌మీట్‌కు ఆలస్యంగా వెళ్లడమే. ముంబయి ప్రెస్‌మీట్‌కు బయలుదేరిన సూర్య సమయానికి అక్కడకు చేరుకోలేదు. పలు కారణాల వల్ల ఆయన ఈ సమావేశానికి గంట ఆలస్యంగా వెళ్లారు. దాంతో సూర్య మీడియాకు సారీ చెప్పారు. ఈ ప్రెస్‌మీట్‌లో సూర్య మాట్లాడుతూ... "ఆలస్యంగా వచ్చినందుకు క్షమించండి. ట్రాఫిక్ వల్ల లేట్ అయ్యిందని సాకులు చెప్పను. మీ అందరి సమయానికి నేను విలువనిస్తాను. అయితే దీన్ని నేను నియంత్రించలేకపోయా" అని సూర్య అన్నారు. ఇక ఈ మీడియా సమావేశంలో 'కంగువా' సినిమాపై పలు ప్రశ్నలకు సూర్య సమాధానమిచ్చారు.

# జీపీఎల్ చిత్రం నిర్మాణ పనులు ప్రారంభం

అల్లు ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్స్ నెంబర్ 1గా తెరకెక్కుతున్న చిత్రం జీపీఎల్ అల్లు లత ప్రెసెన్స్ తో అల్లు సాయి లక్ష్మణ్ నిర్మాతగా రావు జీఎం నాయుడు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరిగాయి. పవన్ శంకర్, యాని, తనికెళ్ళ భరణి, హెబ్బ పటేల్, బ్రహ్మాజీ, నాగ మహేష్, నవీన్ తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. లవ్ ఇన్వెస్టిగేషన్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా హైదరాబాద్, వైజాగ్, కొడై కెనాల్‌లో చిత్రనిర్మాణ పనులు జరుగనున్నాయి. నవంబర్ 14 నుండి మొదటి షెడ్యూల్ ప్రారంభం కానుంది. డైరెక్టర్ రావు జి.ఎం.నాయుడు మాట్లాడుతూ.. వన్ కళ్యాణ్ అభిమానిగా నేను ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాను. జి.పి.ఎల్ (గాడ్స్ ప్రీమియర్ లీగ్) టైటిల్ ఈ కథకు సరిగ్గా సరిపోతుంది.. మనం ఏదైనా పైన ఉన్న భగవంతుడి ఆదేశాల మేరకు నడుస్తాము అనే పాయింట్‌తో ఈ సినిమా కథాంశం ఉండబోతోందని తెలిపారు. నిర్మాత అల్లు సాయి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుంది. లవ్, సస్పెన్స్ తో కూడిన ఈ సినిమా షూటింగ్ సింగల్ షెడ్యూల్ లో పూర్తి చేయబోతున్నామని అన్నారు.




# డబ్బింగ్ స్టూడియోలో రష్మిక మందన్నా



కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ బ్యూటీ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న స్టిల్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌స్‌ను షేర్ చేసుకుంది. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించడం పక్కా అనే టాక్. వెయిట్ చేయలేక పోతున్నానంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్నా. ఇప్పుడీ స్టిల్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు పుష్ప మూవీ లవర్స్. ఫస్ట్ పార్టుకు సూపర్ హిట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే విడుదలైన పాటలు చెబుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కిరణ్ అబ్బవరం క మలయాళ వెర్షన్

ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాతో మంచి హిట్టందుకున్న కిరణ్ అబ్బవరం ఇటీవలే క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా కథాంశంతో 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీ తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో ఘనంగా విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం థియేటర్ల కొరత కారణంగా పలు ప్రాంతాల్లో విడుదల కాలేదు. తాజాగా మలయాళ వెర్షన్ రిలీజ్ టైం వచ్చేసింది. మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ టీం నవంబర్ 22న కేరళలో విడుదల చేస్తోంది. మరి మాలీవుడ్ ప్రేక్షకులు క సినిమాను ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తిగా మారింది. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేసిన ఈ మూవీలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా సినిమాకు కేరళలో ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి మరి.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com